Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 140 Issue No : 140 | ఆదివారం Sunday | ఏప్రిల్ 26, 2026 26 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## మఠంలో ఏం జరుగుతోంది..?

- పీఠాల పోరులో పవిత్ర దెబ్బతిం టోందా..
- దాడులు ప్రతిదాడులు సమంజసమేనా..
- వీరుగురుని మార్గమేమిటీ..
- గురువులు గురు స్థానం అంటే ఏమిటీ..
- బ్రహ్మంగారి చూపిన మార్గమేమిటీ..
- కుటుంబ కలహాలతో కాలజ్ఞాని కి కళంకితం రాదా..
- సనాతన ధర్మ పరిరక్షణ ఇదేనా..
- ఉపనిషత్తుల సారాంశం ఉగాది పచ్చడి ప్రసంగం కాదుగా..
- వేదాలు ఏమి చెబుతున్నాయి...బ్రహ్మంగారు ఏమి చెప్పారు..
- గృహస్థాశ్రమ ధర్మమేమిటీ..
- మారము అనగా ఏమిటీ..
- భక్తుల సొమ్ము కోసమే నా ఈ బాధలు..
- భగవన్నారణ స్మరణతో ఉండటమంటే ఇదేనా..
- ఎవరిది భక్తి..ఎవరిది భుక్తి..
- స్వామి క్షమించవయ్యా..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో







# ఆహో వీరబ్రహ్మా... ఏమిటీ మాకీకర్మ..!

(రామమోహన్ రెడ్డి)

శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి సమస్త మానవాళి కి మార్గదర్శనం చేసిన మహనీయులు. వేద వేదాంగ,వేదాంత విజ్ఞానాన్ని అందించిన పుణ్యపురుషులు.అలాంటి మహనీయులు సజీవ సమాధి నిష్ఠా గరిష్టులై ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రాంగణం లో నేడు జరిగే మహా అద్భుతమైన ఘట్టాన్ని తిలకించే సమయంలో పొందే అనుభూతి అసాధారణమని చెప్పాలి.కారణం ఈ ప్రాపంచికానికి భూత భవిష్యత్ వర్తమాన కలగతులను తెలియజేసి సజీవంగా సమాధి స్థితిలోకి వెళ్లిన అతి పవిత్రమైన దినం.ఈ దినాన్నే ఆరాధన గురుపూజ మహోత్సవాలని పిలుస్తారు. ఇది నాలుగు దాదాపు నాలుగు వందల సంవత్సరాల ఆనవాయితీ గా వస్తూ ఉంది. కానీ ఇప్పటి వరకు అలాంటి పరమ పవిత్రమైన స్థలంలో నేడు జరుగుతున్న పరిణామాలు స్వామి భక్తులను కలచి వేస్తున్నాయి. శ్రీ స్వామి మఠం ఏర్పాటు అయ్యాక స్వామి మఠాన్ని ,పీఠాన్ని అధిరోహించిన మఠాధిపతులలో ఏడవ తరం మఠాధిపతులది ఒక ప్రత్యేకత ఉంది.స్వామివారి మఠం పరంపర లో ప్రస్తుతం ఎనిమిదో తరం మఠాధిపతులుగా శాశ్విత నియామకాల జరగలేదు.

- వీరభోగవసంతునిని నీ వశం చేసుకున్నావ్..
- ఒకరికి కేమో సంతోషం నింపావ్..
- ఇంకొకరికేమో తీరని దుఃఖాన్ని నింపావ్..
- ఆయన మరణం ఒకరికి వరం లా చేశావ్..
- ఆయన్నే నమ్ముకున్న వారికి నరకం చేశావ్..
- ఏమిటయ్యా నీ వింత లీలలు..
- ఓ మహాత్మా మానవత్వం కూడా లేకుండా పోతోందే..
- క్రూరత్వం తాండవిస్తుంటే..
- నీ కలిమాయ తెలియక కళ్ళు నెత్తికెక్కి ప్రవర్తిస్తుంటే..
- కుటుంబాన్నే కాటేసి పనులు చేస్తుంటే.. జేజినాయన..ఏమిటీ ఈ మాయ..
- నీ అంతర్లీనం అంతా మాయేగా..
- ఓ కాలజ్ఞాని ఈ కలికాలపు పనులను కట్టడి చేయవా..
- నీ మఠం లో ఈ ఆటలేల..
- స్వామి ఈ పాపులను క్షమించు..
- మఠంలో మటుమాయ మవతున్న దేమిటీ..

అయితే గత ఏడు తరాలలో ఆరు తరాల వారి జీవిత ప్రయాణం ఎంతో అద్భుతమైనది అయిన ఆరు తరాల తాతల చరిత్ర ను తిరగరాసిన మహనీయులు ఏడవతరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరభోగవసంత వేంకటేశ్వ రస్వామివారు.ఆయన మఠాధిపతులుగా ఐదు దశాబ్దాలుగా ఉన్నారు. అప్పుడే శ్రీ స్వామి మఠం అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమై ఒక్కోటిగా ఆచరణలోకి వచ్చి ఆయన

2 లో..





## మే 9న తెలంగాణలో ప్రధాని మోడి పర్యటన ఖరారు

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణలో మే 9 న ప్రధాని నరేంద్ర మోడి పర్యటన ఖరారయ్యింది. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధానమంత్రి పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు బిజెపి ఏర్పాట్లు చేస్తోంది. మూడోసారి ప్రధాని అయిన తర్వాత మోడి తెలంగాణకు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ విద్యా, వైద్య, రవాణా రంగాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను మోడి జాతికి అంకితం చేయనున్నారు. సుమారు రూ.1,399 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎయిమ్స్ హాస్పిటల్ విస్తరణ పనులకు ప్రారంభోత్సవం చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ ప్రయాణికులకు ఎంఎంటీఎస్ రెండో దశలోని కీలక సెక్షన్లను ప్రధాని ప్రారంభించనున్నారు.

- మిగతా 2లో..

## రైతు సంక్షోభానికి వైసీపీ కారణం..

## అభివృద్ధికి కూటమి మార్గం

- అబద్ధాల ప్రచారంతో రైతులను మోసం చేసిన వైసీపీ
- కూటమి పాలనలో రికార్డు స్థాయికి దూసుకెళ్తున్న వ్యవసాయం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాల పునాది మీద నిలిచినవని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలిచి గిట్టుబాటు ధరలు, సమయానికి విత్తనాలు, ఎరువులు, నీటి పారుదల సదుపాయాలు అందిస్తూ వ్యవసాయాన్ని బలోపేతం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం వాస్తవాలను వక్రీకరించి అబద్ధాల ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.

వైసీపీ పాలనలో రైతులు అప్పుల భారం తో నలిగిపోవడం, పంటలకు సరైన ధర లు దక్కక రోడ్డెక్కిన ఘటనలు ప్రజలు మర్చిపోలేదని, ఆ కాలంలో వ్యవసాయం క్షీణించి రైతులు తీవ్ర నష్టాలు చవిచూ శారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మీగా అమలులో కట్టుబడి ధరల స్థిరీకరణ నిధి (గూఖీ) ద్వారా రైతులను ఆదుకుంటూ 2025--26లో రూ.300 కోట్ల



కేటాయిస్తే సుమారు రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

- మిగతా 2లో..



## యోగి పాలనలో పరాకాష్టకు మహిళలపై అత్యాచారాలు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ ఎంపి ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ లో యోగి ప్రభుత్వ పాలనలో మహిళలపై అత్యాచారాలు పరాకాష్టకు చేరాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ ఎంపి ప్రియాంక గాంధీ శనివారం పేర్కొన్నారు. ఒక మహిళపై అత్యాచారం జరిగిన ప్రతిసారి బాధితురాలి కుటుంబాన్ని మరింత వేధించడం లిఖించని చట్టంగా మారిందని మండిపడ్డారు.

2 లో..



## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా : ప్రస్తుతం బెంగాళీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లుపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు.

2 పేజీలో..

## కవిత కొత్త పార్టీ..

'తెలంగాణ రాష్ట్ర సేన' ఆవిర్భావం.. కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు

- తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన కవిత
- బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్న ఆరోపణ
- కేసీఆర్ మారిపోయారని, ఆయన మన మనిషి కాదంటూ తీవ్ర విమర్శలు
- సామాజిక తెలంగాణే లక్ష్యమని, రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా
- తప్పకుండా తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేసిన కవిత

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిం చారు.




'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో తన పార్టీని ప్రకటించి, రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె పార్టీ పేరును, జెండాను ఆవిష్కరించారు. పసుపు, ఆకు పచ్చ, నీలం రంగులతో కూడిన జెండా మధ్యలో తెలంగాణ మ్యాప్, దానిపై టీఆర్ఎస్ అనే అక్షరాలు ఉన్నాయి.

2 పేజీలో..



# అహో వీరబ్రహ్మా... ఏమిటీ మాకీకర్మ..!

మొదటి పేజీ తరువాయి

కూడా ఆమఠాన్ని ఆజేజినాయన గురుపీఠాన్ని నుంచి శాశ్వితంగా దూరమై ఆ వీరబ్రహ్మేంద్రుని అత్మలో లీనమై నేటికి ఐదు సంవత్సరాలుకావస్తోంది. అయితే ఇదంతా సర్వ సాధారణమే గా అని అనుకోవచ్చు. కానీ స్వామి వారి మీద అచంచలమైన భక్తి గురుపీఠం ద్వారా ఉపదేశం పొంది గురు పరంపరలో పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి వారి సాన్నిహిత్యం పొందిన అతి కొద్దిమంది కి మాత్రమే ఆయన గురించి అర్ధవంతమైన విధముగా అభివర్ణించగలరనేది సత్యం.అలాంటి మహనీయులు కుటుంబం నేడు ఆభాసుపాలు అయ్యేలా అక్కడ జరుగుతున్న సంఘటనలు అత్యంత అవమానకర, బాధాకరమని చెప్పక తప్పడం లేదు.

మహకవి శ్రీశ్రీ చెప్పిన విదంగా "ఏది చీకటి ఏది వెలుతురు. ఏది జీవితమేది మృత్యువు ఏది పుణ్యం ఏది పాపం ఏది నరకం ఏది నాకం ఏది సత్యం ఏదసత్యం ఏదనిత్యం ఏది నిత్యం ఏది ఏకం ఏదనేకం ఏది కారణమేది కార్యం ఏది తెలుపు ఏది నలుపు ఏది గానం ఏది మౌనం ఏది నాది ఏది నీది ఏది నీతి ఏది నేతి నిన్న స్వప్నం నేటి సత్యం నేటి ఖేదం రేపు రాగం ఒకే కాంతి ఒకే శాంతి ఓ మహర్షి ఓ మహాత్మా"అన్న రీతిన గురుపత్నీ మాతా మారుతీ మహాలక్షుమ్మ తీవ్రమైన వేదనకు గురికావల్సి రావడం ఆమె చేసుకున్న పాపమా లేక వీరప్పయ్య లీలలో ఒక భాగమే నా అన్నది అంతుచిక్కని ప్రశ్న గబ్ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి మిగిల్చారని అనుకోవాలా అన్న ఆలోచనలో అనేక మంది పూర్వపు మఠాధిపతులు శిష్య గణం నుంచి ఈ ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇంతకీ ఏమిటా గొప్పదనం ఎందుకిలా అని కొంతమందిలో ఆలోచనలు రావచ్చు..అయితే ఏడవతరం మఠాధిపతులు జీవిత విషయాలు కొంత మేర పరిశీలన చేసినట్లయితే...శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి ఒక విజ్ఞాన ఘని.ప్రకృతి వరప్రసాదం లో భాగంగా



జన్మించిన పరిపూర్ణ యోగి.అన్ని ఉన్నా కూడా అవన్నీ అశాశ్వితమని శాశ్విత మైనది ఆత్మజ్ఞానం, పరమాత్ముని సేవ తన జేజినాయన చూపిన మార్గం,జేజినాయన నిర్దేశించిన లక్షసాధనలో ముందుకు సాగుతూ అనునిత్యం అనుష్ఠానపరుడై అద్యంతం ఆ జేజినాయన తలంపుతో శిష్య ప్రసిస్యులచే ఆరాధింప బడుతూ మరో బ్రహ్మంగారిలాగా అవతార పురుషుడుగా ఆనాడు శ్రీ బ్రహ్మంగారు ఏవిధంగా సాధారణం రాజాయోగి గా ఉన్నాడో అలాగే ఉండేవారు.

కారుణ్యపురుష కరేణ ...లక్ష్యం సంపాదయత్ అని చాణుక్యుడు చెప్పిన విదంగా నిరంతరం జేజినాయన లక్ష్య సాధనలో ఉండేవారు.మఠాలు పీఠాలంటే తిని కూర్చోవడం కాదు మఠాలు పీఠాలు ఏ సదుద్దేశంతో స్ధాపించారు..వాటి ఉపయోగాలు ఏమిటని సర్వ మానవాళికి తెలియ పరుస్తూ ముందుకు సాగేవారు.

ఇక తన వద్దకు వచ్చిన వారికి ఆశీర్వచనం ఇవ్వడమే కాకుండా తాను తిన్నదే అందరికి పెడుతూ శ్రీ స్వామి వారి మహా ప్రసాద మండపంలోనే ఆయన ఉంటూ బ్రహ్మంగారి భక్తులకు గురోప దేశం చేస్తూ ఎంతో గౌరవం పొందేవారు అలాంటి మహనీయులు లేని ఆ మఠం ను ఇప్పటికి ఎంతో మంది బ్రహ్మంగారి భక్తులు, గురుదేవులు శిష్య ప్రసిస్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

అలాంటి మహానీయుని జీవితంలో ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి తీవ్రమైన దుఃఖాన్ని నింపారని చెప్పాలి.బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపమే శ్రీ బ్రహ్మంగారని భావిస్తున్నది నిజం.అలాంటిది శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదే అన్నట్లుగా ఆయాన జీవితంలో కి మరొక స్త్రీ మూర్తిని రప్పించడం వారికి ఇద్దరు మగసంతానాన్ని ఇవ్వడం వారు అల్లారు ముద్దుగా పెరిగి పెద్ద వారు కాకమునుపే ఈ లోకానికి ఆ కుటుంబానికి దూరం చేయడం ఆ స్త్రీ మూర్తిని అనాథను చేసి అదే రక్తము పంచుకుని పుట్టిన మొదటి భార్య బిడ్డల చేత బధనాం చేయడం చూస్తుంటే అహో వీరబ్రహ్మ ఏమిటీ మాకీకర్మకర్మ అంటూ మూగ వేదనతో మనస్సు నిండా బాదాతప్త హృదయంతో భరించలేని ఆవేదనతో ఉన్నారు బ్రహ్మంగారి భక్తుల్లో కొందరు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నా శ్రీ గోవిందస్వాముల వారు తన తండ్రి చూపిన మార్గం, తండ్రి ఇచ్చిన ఉపదేశం, తండ్రి ఆశయ సాధన,జేజినాయన నిర్దేశించిన లక్ష్యంతో నాడు గురుదేవులు శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి వారు చిన్నతనంలోనే ఎలాంటి పరిపక్వత పనులు అవలంభించారో అదే నడవడిక అదే చిత్తశుద్ధితో వేదాలలో పట్టు,ధర్మశాస్త్రము తెలుసుకుంటూ ఆధ్యాత్మిక రంగంలో మహత్తరమైన భోదనలు చేస్తూ పువ్వుపుట్టగానే పరిమలించదనే దానికి నిదర్శనమై నిత్యము అణునిత్యము అచంచలమైన భక్తి భావంతో బాలబ్రహ్మం లాగా గోవిందుడు వెలుగొందుతున్నాడు. మరి మాతా మారుతీ మహాలక్షుమ్మ పడుతున్న కష్టాలు, ఆమె కుమారుడు శ్రీ గోవిందస్వామి జీవితాన్ని ఏవిధంగా ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి గట్టెక్కిస్తాడో గురుబిడ్డలంతా ఎదురు చూస్తూ ఉన్నారు.

# రైతు సంక్షోభానికి వైసీపీ కారణం..

మొదటి పేజీ తరువాయి



అందు లో పోగాకు (రూ.240 కోట్లు), మామిడి (రూ.190 కోట్లు), ఉల్లి కొనుగోలు (రూ.17. 20 కోట్లు), ఉల్లి నష్టపరిహారం (రూ.128.33 కోట్లు), కోకో (రూ.12 కోట్లు) వంటి పంటలకు ప్రత్యక్ష మద్దతు అందించామని పేర్కొన్నారు.

వైసీపీ హయాంలో కేటాయింపులు ఉన్నా ఖర్చు చేయకుండా తప్పుడు లెక్కలు చూపించి రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. 25 వేలు ఉన్న ఉల్లి నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేల వరకు పెంచి రైతులకు ఉపశమనం కల్పించామని, ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో నిరంతరం చర్చలు జరుపుతూ రైతులకు అనుకూల నిర్ణయం తీసుకురాబోతున్నామని వెల్లడించారు.

2019--2024 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి 143--175 లక్షల మెట్రిక్ టన్నుల మధ్యే నిలిచిపోయి 2023-24లో 143 లక్షల టన్నులకు పడిపోవడం వైసీపీ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తుండగా, 2024 తర్వాత కూటమి పాలనలో 163 లక్షల టన్నుల నుంచి 2025-26లో 237 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగి సుమారు 51% వృద్ధి నమోదు కావడం వ్యవసాయ రంగంలో సంభవించిన మార్పుకు నిదర్శనమని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యాన రంగంలో కూడా చరిత్రాత్మక పురోగతి సాధిస్తున్నామని పేర్కొంటూ, మైక్రో ఇరిగేషన్‌లో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 2014-19లో 6.58 లక్షల హెక్టార్లతో పోలిస్తే, వైసీపీ కాలంలో అమలు తగ్గిపోగా, కూటమి ప్రభుత్వం వచ్చాక వేగవంతం చేసి 2024-26 మధ్య లక్షల హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాలు కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వం వదిలిన బకాయిల్లో రూ.881 కోట్లు చెల్లించడంతో పాటు, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచుతూ, +వాాను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఆయిల్ పామ్ సాగులో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని, కొత్త విస్తరణకు భారీ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, ఆదాయం పెంపు, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని, వాస్తవాలు తెలుసుకోకుండా అబద్ధాలు ప్రచారం చేసే వైసీపీ నేతల మాటలను ప్రజలు తిప్పికొడతారని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా హెచ్చరించారు.

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్టాల్లోన్రూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాళీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## జగనన్న లే ఔట్ పేరుతో
# భారీ అవినీతి

- నివాస యోగ్యం కాని భూములు కొని నొక్కేశారు
- కర్రగ్రహారం లే ఔట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

**వైసీపీ హయాంలో జగనన్న లే అవుట్ పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. నివాస యోగ్యం లేని, సముద్ర తీర భూములను కొనుగోలు చేసి పెద్దఎత్తున కమీషన్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో నివాస యోగ్యం లేని స్థలాలను పేదలకు కేటాయించారని.. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆగ్రహించారు.**



వైసీపీ హయాంలో మచిలీపట్నంలోని కరగ్రహారం గ్రామంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసింది. 300 ఎకరాల్లో జగనన్న లే అవుట్‌ను ఏర్పాటు చేసి 16వేల ఇళ్ల స్థలాలు కేటాయించింది. కనీస సౌకర్యాలు లేకపోవటంతో ఇళ్ల నిర్మాణాలకు లబ్దిదారులు ముందుకు రావడం లేదన్నారు. శనివారం ఆ కాలనీలో పర్యటించి వసతులు, సౌకర్యాలను మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు.

సెంటు స్థలంలో నిర్మించిన ఇళ్లకు వెళ్లి లబ్దిదారులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. కనీస వసతులు లేవని మంత్రి వద్ద లబ్దిదారులు వాపోయారు. చౌడు భూములు కావడంతో పెద్ద మొత్తంలో నిర్మాణ వ్యయమైందని లబ్దిదారులు తెలిపారు. ఈ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిర్మాణాల కోసం ముందుకు రాకపోతే ఆ స్థలాలను వెంటనే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జగన్ హయాంలో ఈ కాలనీని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇళ్ల నిర్మాణాల కోసం లబ్దిదారులు ముందుకు రాలేదని మంత్రి చెప్పుకొచ్చారు. రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో సౌకర్యాల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కాలనీలో కనీస వసతుల కల్పనకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ కాలనీలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదర గొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..

వారి సమస్యలను వింటూ.. సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి ఫ్లూక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# కవిత కొత్త పార్టీ..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ, దాని నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను పూర్తిగా కోల్పోవడం వల్లే తాను కొత్త పార్టీ పెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ అభివృద్ధి రథం గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో జరిగిన కొన్ని తప్పుల్లో భాగస్వామినేనని అంగీకరిస్తూ, ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు."ప్రస్తుతం ఉన్న కేసీఆర్ ఒకప్పటి కేసీఆర్ కాదు. ఆయన 'మర మనిషి'గా మారిపోయారు, మన మనిషి కాదు. ఆయన గుంట నక్కల చేతిలో ఖైదీగా మారారు" అంటూ కవిత తన తండ్రిపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు కష్టాల్లో ఉంటే కేసీఆర్ పట్టించుకోవడం లేదని, అధికారం ముందు మమకారం తగ్గిపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తాను హెచ్చరించినా, తనను పక్కనపెట్టి 'పందికొక్కులను' అందలం ఎక్కించారని మండిపడ్డారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి మంచి పని చేశారని, ఇప్పుడు తన రాష్ట్రం కోసం స్వేచ్ఛగా పోరాడతానని అన్నారు. సామాజిక తెలంగాణ సాధనే తమ పార్టీ లక్ష్యమని కవిత ప్రకటించారు. రాష్ట్రంలోని మూడున్నర కోట్ల మందికి 'అమ్మ'గా మారి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాము ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, రెండేళ్లలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేశారు. పార్టీ ప్రకటనకు ముందు కవిత తన బంజారాహిల్స్ నివాసంలో సర్వమత ప్రార్థనలు చేసి, గన్ పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.



## మే 9న తెలంగాణలో ప్రధాని మోడి పర్యటన ఖరారు

కాజీపేటలో ఏర్పాటు చేసిన రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను జాతికి అంకితం చేయనున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల కనెక్టివిటీని పెంచేలా కొత్త నేషనల్ హైవే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోడి ప్రసంగించనున్నారు.

## యోగి పాలనలో పరాకాష్టకు మహిళలపై అత్యాచారాలు

ఘాజీపూర్ లో ఒక బాలిక హత్య, ఆందోళనలకు, నిరసనలకు దారితీసిన ఘటనపై ప్రియాంక గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘాజీపూర్ లో బాలిక హత్య కేసులో , మొదట కేసు నమోదు చేసేందుకు విముఖత చూపడం, ఆ తర్వాత బాధితురాలి కుటుంబానికి బెదిరింపులు, అధికార హోదాలో ఉన్న వ్యక్తులు గందరగోళం సృష్టించడం వంటి రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో మహిళపై అత్యాచారం జరిగినప్పుడల్లా, బాధితురాలిని మరింత వేధించడం అనేది లిఖించని చట్టంగా మారిందని అన్నారు. మహిళల గురించి ప్రధాని మోడీ ఇచ్చే వాగ్దానాలు కేవలం బూటకమని అన్నారు. ఉన్నావో, హత్రాస్, ప్రయాగ్ రాజ్, ఘాజీపూర్ ఎక్కడైతే మహిళలపై అన్యాయం జరిగిందో, అక్కడ బిజెపి తనకున్న పూర్తి అధికారంతో బాధితురాలికి వ్యతిరేకంగా, అణచివేసే వారి పక్షాన నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఈ అన్యాయాన్ని చూస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో అణగారిన, వెనుకబడిన వర్గాలపై అక్రమాలు అనేక రెట్లు పెరిగాయని యుపి కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ పేర్కొన్నారు. అధికారుల మద్దతుతోనే ఘాజీపూర్ లో రాజకీయ కార్యకర్తల బృందంపై దాడి జరిగిందని, తమ హక్కులను డిమాండ్ చేసే గొంతుకలను అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం గూండాలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. గతవారం ఘాజీపూర్ లోని కటారియాలో విశ్వకర్మ సామాజిక వర్గానికి చెందిన 16ఏళ్ల బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే.



# మంగినపూడి బీచ్ కు మహర్దశ.. అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి





## రూ. 96.78 లక్షలతో అత్యాధునిక వసతులకు మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలోని తీరప్రాంత పర్యాటక రంగంలో మంగినపూడి బీచ్‌ను ఒక కలికితు రాయిలా తీర్చి దిద్దడమే లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పునరుద్ఘాటించారు. శనివారం ఉదయం మంగినపూడి బీచ్ వద్ద రూ. 96.78 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న అత్యాధునిక మరుగుదొడ్లు, ఇతర యాత్రికుల సౌకర్యాలకు ఆయన శంకుస్థాపన చేశారు.అభివృద్ధి పథంలో మంగినపూడి బీచ్ పర్యాటకుల సౌకర్యార్థం రూ. 96.78 లక్షలతో మోడ్రన్ టాయిలెట్స్, కాఫీ షాపుల నిర్మాణం.మెరుగైన రహదారులు పంచాయతీరాజ్ నిధులు రూ. 90 లక్షలతో బీచ్‌కు అనుసంధాన రహదారుల అభివృద్ధి పూర్తి.మాస్టర్ ప్లాన్ సిద్ధం 200 ఎకరాల విస్తీర్ణంలో రిసార్టులు, గోల్ఫ్ కోర్ట్, సినిమా స్టూడియోల ఏర్పాటుకు కసరత్తు.ప్రైవేట్ పెట్టుబడులు మచిలీపట్నం బే పార్క్ సంస్థ ద్వారా మెరీనా, యాట్స్ పార్కింగ్ మరియు రిసార్ట్స్ అభివృద్ధి.చారిత్రక నేపథ్యాన్ని చాటిచెప్పేలా ప్రముఖ దర్శకుల ఆధ్వర్యంలో హెరిటేజ్ విలేజ్ ఏర్పాటు.గత ఐదేళ్ల నిర్లక్ష్యం వల్ల మంగినపూడి అభివృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ బీచ్ ఫెస్టివల్ నిర్వహించి పూర్వవైభవం తెచ్చాం. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నాం అని కొల్లు రవీంద్ర, తెలిపారు విదేశీ పర్యాటకులపై దృష్టిడచ్, బ్రిటిష్, పోర్చుగీస్ కాలం నాటి చారిత్రక ఆనవాళ్లు మచిలీపట్నంలో ఉన్నందున, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగిల్ విండో పద్ధతిలో పెట్టుబడిదారులకు అనుమతులు మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గొర్రెపాటి గోపీచంద్, గుమ్మడి విద్యాసాగర్, కొనకళ్ళ నాగరాజు,రెవెన్యూ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ



జర్నలిస్ట్ అజయ్. కోలా ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్ లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. శనివారం ఏడో రోజుకి చేరుకుంది.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పాదచారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత పెరుగుతూ ఉండటంతో మధ్యాహ్నం సమయంలో బయటకు రావడం ప్రజలకు కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దారిన పోయే వారికి ఉపశమనం కలిగించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.బి టి పి ఎస్ ఏఈ చంద్ర శేఖర్ కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించిన మజ్జిగ కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించారు. స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఎండ కాలంలో తమ వంతుగా సహాయం అందించడం జరుగుతుందని, కొన్ని కారణాలవల్ల ఈ సంవత్సరం ఈ సంవత్సరం చేయలేక పోతావేమోనన్న భయంతో ఉండగా మాకు ఆ దేవుడు మంచి ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. ఇలా సహాయం చేయడం చాలా సంతోషకరంగా ఉందని ఏఈ చంద్రశేఖర్ అన్నారు.

## గోపు సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**కానూరులో వెల్లువెత్తిన శుభాకాంక్షలు**
**కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా వేడుకలు**
**తరలివచ్చిన రాజకీయ నాయకులు, ప్రభుత్వ సిబ్బంది**
**సేవా పథంలో సాగాలని ఆకాంక్షించిన అభిమానులు**

మచిలీపట్నం (ప్రజాభూమి రూరల్)

కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం కానూరు పంచాయతీలోని వన్నారు కానూరులో గల ఆయన నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో గోపు సత్యనారాయణ కేక్ కట్ చేయగా, పండుగ వాతావరణం నెలకొంది.శుభాకాంక్షల వెల్లువ గోపు సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ రంగ ప్రముఖులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేవలం రాజకీయ నాయకులే కాకుండా, ప్రజా సేవలో నిమగ్నమైన వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.స్వర్ణ గ్రామ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు.విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది.పంచాయతీ కార్యాలయ సిబ్బంది.వీరందరూ కలిసి గోపు సత్యనారాయణ సేవా దృక్పథాన్ని కొనియాడుతూ ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, వి.ఆర్.ఓ సుబ్బయ్య దాస్, గోపు వెంకటరమణ, బోట్ల నాగార్జున, పీతల నాగేశ్వరరావు, గంటా ముత్యాలరావు, బొలిశెట్టి నాని, పీత రాము, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, ఈవన సత్యనారాయణ, ఈవన చంద్రరావు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరగ్రహారం లేఅవుట్‌కు మంచి రోజులు.. ఏడాదిలోగా సొంతింటి కల సాకారం

**గత పాలకుల నిర్లక్ష్యం వీడి.. అభివృద్ధి పథంలో అడుగులు**
**నిర్మాణ సహాయం పెంపు ఎస్సీ, బీసీలకు రూ.2.30 లక్షలు, ఎస్టీలకు రూ.2.55 లక్షలు**

ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో



మచిలీపట్నం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శనివారం కరగ్రహారం హౌసింగ్ లేఅవుట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ నెలకొన్న దారుణ పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే, లబ్ధిదారులకు కొండంత భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వం మట్టి కొట్టింది మంత్రి ధ్వజంలేఅవుట్ పరిశీలన అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ అవినీతిని ఎండగట్టారుమట్టి పనుల్లో మాయాజాలం తక్కువ మట్టి పోసి, ఎక్కువ బిల్లులు దండుకున్నారని, దీనిపై విచారణ వేగవంతం చేశా మని వెల్లడించారు.కనీస వసతులు సున్నా సుమారు 16 వేల ప్లాట్లు ఉన్న చోట తాగునీరు, విద్యుత్, రోడ్లు లేకపోవడం దారుణమన్నారు.అసంపూర్తి పనులు 15,998 గృహాలకు గాను కేవలం 804 మాత్రమే పూర్తయ్యాయని, అది కూడా 5 శాతమేనని గణాం కాలతో వివరించారు.కూటమి సర్కార్ బహుమతి.. భారీగా పెరిగిన ఆర్థిక సాయం పేదలకు భారం తగ్గిం చేలా రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయాన్ని ప్రక టించిందిలబ్ధిదారుల వర్గం పాత సాయం ప్రభు త్వం ఇస్తున్న అదనపు సాయం మొత్తం సాయం ఎస్సీ, బీసీలు రూ.1.80 లక్షలు + రూ.50,000/- రూ.2.30 లక్షలుఎస్టీలు రూ.1.80 లక్షలు + రూ. 75,000/-సెప్టెంబర్‌లోపు గృహాలను పూర్తి చేసే 2,443 మంది లబ్ధిదారులకు ఈ పెరిగిన ఆర్థిక సా యం వెంటనే అందుతుంది. మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారురీ-యాక్టివేషన్ గత ప్రభుత్వ హయాంలో డిసేబుల్ అయిన 9,848 గృహాలను మళ్లీ అర్హత జాబితాలోకి తెచ్చి కొత్త స్కీమ్ కింద ప్రయోజనం కల్పిస్తాం.వసతుల కల్పన దశలవారీగా రహదారులు, తాగునీరు, వీధి దీపాల ఏర్పాటుకు నిధులు సమీకరిస్తున్నాం.సచివాలయ ఎమెనిటీ సెక్రటరీల ద్వారా లబ్ధిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఏడా దిలోగా నిర్మాణాలన్నీ పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాం.ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. కనీస సౌకర్యాలు కల్పిస్తాం.. మీరు ధైర్యంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశం చేయండిఅని లబ్ధిదారులకు మంత్రి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకట్రావు, డిఇ బుజ్జిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుమ్మడి విద్యాసాగర్, మచిలీపట్నం నార్త్ మండలం తహసిల్దార్ నాగభూషణం, ఎంపీడీవో బాలకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెండు సుగుణ కుమారి, పంచాయతీరాజ్ ఏఈ హరిబాబు, కూటమి నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, రామగాని రత్నాకర్, వెంకటేశ్వర రావు, సోమశేఖర్, మధు తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టి వి సీరియల్ నటులు సాయి కిరణ్ కి యేమినేని రచనలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

ప్రముఖ బుల్లితెర నటులు సాయి కిరణ్ కి సీనియర్ జర్నలిస్టు,రచయిత యేమినేని వెంకట రమణ రచించిన ""జర్నలిస్టుగా నా జ్ఞాపకాల సవ్వడి"" ""రమణీయం"" పుస్తకాలు అందించారు. ప్రముఖ టి వి లో ""నువ్వు లేక నేను లేను"" ప్రధాన భూమిక పోషిస్తున్న సీరియల్ టి వి నటుడు సాయి కిరణ్ బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చారు. అనంతరం విజయవాడలో పోతిన చిన్నా నగర్ లో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్టు,రచయిత యేమినేని వెంకట రమణ ఇంటికి సాయి కిరణ్ తన కుటుంబ సభ్యులతో వచ్చారు. మాట మంతి అనంతరం యేమినేని సతీ సమేతంగా సాయి కిరణ్ కి తన రచనలు పుస్తకాలు అందించారు.

## అమ్మవారిని దర్శించుకున్న అడవి శేషు





ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

శ్రీ అడవి శేషు, ప్రముఖ యువ సినీ హీరో ఇటీవల వారి చిత్రం పేరు డేకాయిట్ ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా ప్రదర్శన జరుగుచున్న సందర్భముగా శ్రీ అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకుని ఉన్నారు.

## కృష్ణజిల్లాలో పెట్రోల్, గ్యాస్ కష్టాలు లేవు.. వదంతులు నమ్మొద్దు

**- స్టాక్ నిల్వలు పుష్కలం.. కలెక్టర్ కార్యాలయ అధికారిక ప్రకటన**
**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ కొరత ఉందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, జిల్లా యం త్రాంగం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) కార్యాలయం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రజలు అనవసర ఆందోళన చెందవద్దని, వదంతులను నమ్మవద్దని కోరింది.పెట్రోల్ బంకులు జిల్లాలో ఉన్న 170 పెట్రోల్ బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉంది. ఎక్కడా డ్రై అవుట్ (స్టాక్ లేకపోవడం) పరిస్థితి లేదని స్పష్టం చేశారు.గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం లేకుండా ఆయిల్ కంపెనీలతో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ నిరంతరం సమీక్షిస్తున్నారు. కమర్షియల్ సిలిండర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.కేన్లలో పోయడం నిషిద్ధం పెట్రోల్, డీజిల్ మండే స్వభావం కలవి కాబట్టి, అనుమతి లేకుండా కేన్లు, డ్రమ్ములలో పోయడంపై నిషేధం విధించారు. కేవలం వాహనాల ట్యాంకుల్లో మాత్రమే నింపాలని బంకు నిర్వాహకులను ఆదేశించారు.అక్రమ నిల్వలపై ఉక్కుపాదంఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా బయట పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచితే వాటిని సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటుపెట్రోల్, డీజిల్ లేదా గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చు అని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు జిల్లా కంట్రోల్ రూమ్ 08672-252493రాష్ట్ర టోల్ ఫ్రీ నంబర్: 1967

## కృష్ణా యూనివర్సిటీలో ప్లాస్టిక్ రహిత విప్లవం

**పర్యావరణ పరిరక్షణలో వర్సిటీ ఆదర్శం కావాలి: వీసీ ఆచార్య కె. రాంజీ**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా విశ్వవిద్యాలయాన్ని సంపూర్ణ ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని ఉపకులపతి ఆచార్య కె. రాంజీ స్పష్టం చేశారు. శనివారం విశ్వవిద్యాలయంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ (NSS) విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పచ్చదనం - పరి శు భ్రత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వీసీ స్వయంగా పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థా లను తొలగించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.నిరంతర ప్రక్రియగా స్వచ్ఛ భారత్ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలోని 7 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు, ఎన్.సి.సి విభాగం సమన్వ యంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో మానవత సంస్థ అందిస్తున్న సామాజిక సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.స్వచ్ఛ మచిలీపట్నమే సంకల్పంమానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛ మచిలీపట్నం అనే దృఢ సంకల్పంతో స్వచ్ఛ సారథుల సహకారంతో ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడుకోవాలని కోరారు.ఈ సేవా కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముదిగొండ శాస్త్రి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు దుర్గా ప్రసాద్, కవిత, రంగమణి, గోపి, పరీక్షల విభాగం సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొని క్యాంపస్ పరిసరాలను శుభ్రం చేశారు.

## రైతుగా మారిన మంత్రి.. ముంజులు కొట్టి అబ్బురపరిచిన కొల్లు రవీంద్ర

**-నిరాడంబరతకు నిదర్శనం.. శ్రమజీవికి అండగా నిలిచిన వైనం**
**-మంగినపూడి పర్యటనలో ప్రజలతో మమేకమైన మంత్రి**



మచిలీపట్నం (ప్రజాభూమి రూరల్):

రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తనలోని సామా న్యుడిని మరోసారి చాటుకున్నారు. శనివారం మంగినపూడి బీచ్ అభివృద్ధి పనుల శంకు స్థాపన అనంతరం బందరు రూరల్ ప్రాంతాల్లో పర్యటిస్తుండగా ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.అనూహ్య నిర్ణయం.. అందరినీ ఆశ్చర్యపరిచిన వైనంపర్యటన ముగించుకుని తిరిగి వస్తుండగా, రోడ్డు పక్కన తాటి ముంజులు అమ్ముతున్న ఒక రైతును మంత్రి గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపాలని అధికారులను ఆదేశించారు. కారు దిగి నేరుగా ఆ రైతు వద్దకు వెళ్లిన మంత్రి, కేవలం ముంజులు కొనడమే కాకుండా.. స్వయంగా కత్తి పట్టి ముంజులను కోయడం ప్రారం భించారు. ఒక నిష్ణాతుడైన రైతు మాదిరిగా మంత్రి కత్తితో ముంజులు తీస్తున్న తీరును చూసి అక్కడు న్న వారందరూ ఆశ్చర్యపోయారు.నిరాడంబరతకు నిదర్శనంమంత్రి హోదాలో ఉండి కూడా ఎలాంటి గర్వం లేకుండా, సామాన్య రైతుకు సహాయంగా నిలిచి ముంజులు కోయడం ఆ యన నిరాడంబరతకు నిదర్శనమని స్థానికులు కొనియాడారు. మంత్రి స్వయంగా ముంజులు కోస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ప్రజల గుండె ల్లో కొల్లుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం నా బాధ్యత. ఇలా శ్రమజీవులైన రైతులతో కలిసి సమయాన్ని గడపడం, వారి కష్టంలో పాలుపంచుకోవడం నాకు ఎంతో సంతోషాన్నిస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం స్థానిక ప్రజలతో ముచ్చటించి, వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది నిర్లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం



ప్రజాభూమి నందిగామ :

నందిగామ పట్టణ పరిధిలో ఏదైనా త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ అయితే అంతే సంగతులు.... గుంతలు తవ్వేస్తారు వాటిని అంతే వదిలేస్తారు.... నిత్యం రద్దీగా ఉండి జనసాంద్రతతో కితకితలు ఆడే రామన్నపేట ఆటో స్టాండ్ వద్ద గుంత తవ్వి 20 రోజులకి పైగా అవుతున్న పట్టించుకోని అధికా రులు...ఆ గుంత లు అలాగే ఉంచి ఎటు వంటి సేఫ్టీ భార్గెట్స్ పెట్టకుండా రోజులు తరబడి నెలలు తరబడి అలాగే వదిలేస్తున్న వైనం.... ఒకవేళ తవ్విన గుంతలు పని అయిపోయిన తర్వాత ఆ గుంతలను అస్తవ్యస్తంగా అలాగే ఉంచుతు న్నారు. సరిగ్గా పోర్చకుండా.చీకటి పడిందంటే వాహనదా రులు ప్రయాణం చేయా లంటే భయం భయం... వాహనదారులు ఆదమ రిచి ఆ గుం తల లో పడితే వికలాంగులు అవటం ఖాయం.. ప్రమాదం జరిగితే గాని స్పందిం చేటట్లు లేరు ఈ మున్సిపల్ శాఖ అధికారులు అంటున్న వాహనదారులు నందిగామ పట్టణ ప్రజలు. ఇంత నిర్లక్ష్య మా అంటు పోతే మా ప్రాణాలు కాదు కదా అన్న రీతిలో వ్యవహరిస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు అంటున్న వాహనదారులు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి గుంతలు తీసి ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకా పైప్ లైన్ లీకేజీలు నందిగామ పట్టణ పరిధిలో ఎక్కడ జరిగినా త్వరితగతిన పూర్తి చేసి ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే స్పందించి పూర్తి చేయాలని నందిగామ పట్టణ ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు.





ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 26, ఏప్రిల్ 2026

## పెదపాడు గ్రంథాలయం నందు
## 28 నుంచి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు

**ప్రజా భూమి పెదపాడు-ఏలూరు జిల్లా**



పిల్లలు వేసవికాలంలో ఆటపాటలతో పాటుగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పెదపాడు గ్రంథాలయ శాఖ అధికారి దుగ్గ పోగు జాన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహణ జరుగుతుందని,ఈ శిబిరంలో విద్యార్థిని, విద్యార్థులకు బాల సాహిత్యం,కథలు వినడం,కథలు చెప్పడం,కథలు చదివించడం,పుస్తక సమీక్ష,చిత్రలేఖనం, చదరంగం,క్యారం, క్విజ్, జీకే,యోగ, వ్యాసరచన,వక్తృత్వ పోటీలు, కమ్యూనికేషన్ స్కిల్స్,కంప్యూటర్ పరిజ్ఞానం మొదలగు అంశాలను విద్యార్థిని, విద్యార్థులు నేర్చుకోవచ్చు అన్నారు.తల్లిదండ్రులు మీ పిల్లలను తప్పనిసరిగా గ్రంథాలయమునకు పంపించి మంచి విజ్ఞానవంతులుగా, ప్రతిభావంతులు తయారు చేయవలసినదిగా విజ్ఞప్తి చేసినారు.

## కొల్లేరు ప్రాంతంలో తీతువు పిట్ట గుడ్లు
### -నేలతో కలిసిపోయే సహజ అద్భుతం...



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కొల్లేరు ప్రాంతంలో తీతువు (వెట్‌ల్యాండ్ లాప్‌వింగ్) పిట్ట వేసవికాలంలో నేలమీదే గుడ్లు పెట్టడం స్థానికులను ఆకట్టుకుంటోంది. సాధారణంగా చెట్లపై లేదా గూళ్లలో గుడ్లు పెట్టే పక్షులతో పోలిస్తే, తీతువు పిట్ట మాత్రం ఎలాంటి గూడు లేకుండానే నేలపై గుడ్లు పెడుతుంది.ఈ గుడ్లు నేల రంగుతో సమానంగా ఉండటం వల్ల అవి సులభంగా కనిపించవు. ఈ సహజ కమ్ము ఫ్లాజ్ వల్లే వాటికి రక్షణ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొల్లేరు ప్రాంతంలో ఇటీవలి రోజుల్లో కనిపించిన ఈ గుడ్లు ప్రకృతి వైవిధ్యాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయి.స్థానికులు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా వీక్షిస్తూ, పక్షులను మరియు వాటి గుడ్లను రక్షించాలని కోరుతున్నారు. ప్రకృతి ప్రేమికులకు ఇది ఒక అరుదైన, అందమైన అనుభవంగా నిలుస్తోంది.

### ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న
## పాలకొల్లు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు కు ఉత్తమ ఎంపీడవో వార్డు లభించింది. అవార్డును జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి చేతుల మీదుగా అందుకున్నారు.,పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలను అన్ని విభాగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకుగాను ఈ అవార్డు లభించింది. ఆర్డబ్ల్యూఎస్ ఏఈవి వి రమణ, గ్రామ కార్యదర్శి సుంకర గాయత్రి కూడా ఉత్తమ అవార్డును అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమాల్లో జె సి రాహుల్ కుమార్ రెడ్డి, డిపిఓ రామనాథరెడ్డి, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం పర్యవేక్షణ అధికారిని వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ అవార్డులు పొందిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏఈ రమణ, గ్రామ కార్యదర్శి గాయత్రి లను డిప్యూటీ ఎంపీడీవో పద్మజరావు, మూర్తి బాబు, ఏవో రాందాస్ నాయుడు, గ్రామ కార్యదర్శి లు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

### పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## విద్యార్ధి నిలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్య రక్షణను లక్ష్యంగా పెట్టుకుని హెచ్పీవీ) వ్యాక్సినేషన్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 100 మంది విద్యార్ధి ని లకు రాయితీ పై మొదటి డోస్ వ్యాక్సిన్ అందజేశారు.క్లబ్ అధ్యక్షురాలు మీనా మణి దీప్తి రేపాక మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణకు సహాయపడే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం తన డ్రీం ప్రాజెక్ట్ అని తెలిపారు. యువతలో ఆరోగ్య అవగాహన పెంచడం చాలా ముఖ్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి సరళా దేవి ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని ప్రేరేపించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పాపారావు రావు నాయుడు , డిస్ట్రిక్ట్ ఫస్ట్ లేడీ అరుణ కార్యక్రమానికి హాజరై ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమానికి డా. మౌని, డా. ఉమా దేవి తమ మద్దతు అందించారు.ఈ సందర్భంగా "ఒక డోస్ వ్యాక్సిన్ మీ ప్రాణాలను కాపాడగలదు" అనే సందేశంతో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా సమాజంలో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంలో క్లబ్ ముఖ్య పాత్ర పోషించింది.

# బ్లాక్మెయిలింగ్ ఆయుధంగా మారిన ఆర్టిఐ చట్టం

- ఆర్టిఐ యాక్టితో ఉద్యోగుల గగ్గోలు
- ఉద్యోగాలు చేయలేకపోతున్నామని ఆవేదన
- స్థానికులకే పరిమితం చేయాలని డిమాండ్

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

సమాచార హక్కు చట్టం 2005 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాపం గా మారిందని గగ్గోలు ఎత్తిపోతున్నారు. ఈ యాక్టు సద్వినియోగం కంటే దుర్వినియోగం ఎక్కువ అవుతుందని పలువురు అంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో 37 రకాల డిపార్ట్మెంట్లు ఉన్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ అధీనంలో 93 రకాల డిపార్ట్మెంట్లు ఉన్నాయి. ఏపీలో 8 లక్షల మంది మంది ఉద్యోగులు ఉన్నారు. 30 లక్షల పైబడి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలా ప్రభుత్వ శాఖలు సమాచార హక్కు చట్టం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది.

**చట్టాన్ని బ్లాక్ మెయిలింగ్‌కి వినియోగించుకునేది ఇలా :**

కొందరు వ్యక్తులు సమాచార హక్కు చట్టాన్ని బ్లాక్మెయిలింగ్ చేసి అధిక దనార్జనకు వ్యాపార మార్గంకు ఆయుధంగా చేసుకుంటున్నాట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ చట్టం పెట్టి అక్రమ మార్గంలో ధనార్జనకోసం కొందరు వ్యక్తులు బృందాలుగా ఏర్పడి పట్టణాల్లో లాడ్జ రూములు తీసుకుని కొన్ని రోజుల పాటు ఉండి పట్టణాల్లో ని ప్రభుత్వ కార్యాలయాలు, సమీప పల్లెటూర్లకు వెళ్లి అక్కడ ప్రభుత్వం కార్యాలయాలు తిరిగి అవసరం లేకపోయినా ఇతర జిల్లాలు కూడా తిరిగి ఆర్టీఐ యాక్ట్ పెట్టి అక్రమ దానర్జనకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**ఉద్యోగాలు చేయలేకపోతున్నామని ఆవేదన:**

స్థానిక గ్రామాలు, మండలాలు వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్య లో వచ్చి సమాచార హక్కు చట్టం పెట్టి,డబ్బులు డిమాండ్ చేయడం వల్ల ఉద్యోగాలు చేసుకునేయకుండా ఇబ్బంది పెడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాలో ఈ ఆర్ టి ఐ యాక్ట్ పెట్టేవారికి సమాచారం ఇవ్వాలో తెలియని దుస్థితి నెలకొందని మరికొందరు వ్యాఖ్యానిస్తు న్నారు. దీన్ని బట్టే పరిస్థితి అర్థం చేసుకోవచం టున్నారు.ప్రజా ప్రతినిధులు చేసిన తప్పులుకు కూడా ఉద్యోగులు సమాధానం చెప్పుకోవాల్సిన




దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. కొంద రైతే రూ.లక్షల్లో డిమాండ్ చేయడంతో దిక్కుతోచని స్థితిలో కొందరు ఉద్యోగులు సెల వు పెట్టి వెళ్ళిపోతున్నట్లు కూడా సమాచారం. పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కమిష నర్లు, ఎండోమెంట్, విద్యుత్తు, జీఎస్టీ, ఆర్ అం డ్ బి, తాసిల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వా సుపత్రి కార్యాలయాల్లో ఈ ఇబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇక గ్రామాల్లో అయితే పంచా యతీ కార్యదర్శులు, సొసైటీ సీఈఓ లు, ఎక్కువగా ఈ చట్టం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు సమాచారం.

**సమాచార హక్కు చట్టాన్ని స్థానికులకే పరిమితం చేయాలని డిమాండ్:**

సమాచార హక్కు చట్టం స్థానిక వ్యక్తులకే పరిమితం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఏదైనా సమాచారం స్థానిక వ్యక్తులకే అవసరం కానీ, జిల్లాల నుంచి వచ్చిన వ్యక్తులు అవసరం ఏముంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్న సందర్భంలో కేవలం స్థానిక వ్యక్తులకే ఈ సమాచార హక్కు చట్టాన్ని పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సవరణ చేసి చర్యలు తీసుకోవాలి అని ఉద్యోగులు కోరుతున్నారు. గ్రామం, మండలం, నియోజకవర్గం వరకు పరవాలేదు కానీ అంతకుమించి ఇతర జిల్లాల వారికి కూ డా హక్కు కల్పించడం వల్ల ఈ చట్టం పూర్తిగా దుర్వినియోగం అవుతుందని పలువురు ఉద్యో గులు చెబుతున్నారు. అది కూడా ప్రతి దారి పోయే దానయ్యకు,ప్రతి వ్యక్తికి కాకుండా స్థానికంగా ఉండే సమాజంలో గుర్తింపు కార్డు కలిగిన జర్నలిస్టులు, అడ్వకేట్లు, ఉద్యోగులు, పోలీస్,ప్రజా ప్రజాప్రతినిధులు కు మాత్రమే ఈ హక్కు కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులు పలువురు కోరుతున్నారు.

# పిల్లలు ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది పోషణ పక్వాడ సద్వినియోగం చేసుకోవాలి

## ముగింపు వేడుకలు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

కైకలూరు యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం ముగింపు వేడుకలు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరుతో పాటు ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిల్లలు ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 0 -2 సంవత్సరాలు చిన్నారులకు అనునిత్యం తోడుగా ఉంటూ వారి తోలి అడుగు, గోరుముద్ద, చిరునవ్వు, మొదటి మాటలు,



కంటిచూపు,వినికిడి, అవయవాలు పనితీరు ఎప్పటి కప్పుడు బేరీజు వేసుకోవాలని అన్నారు. జీవితపు మొదటి ఆరు సంవత్సరాలు లోపు పిల్లల మెదడును పూర్తి స్థాయిలో అభివృద్ధి చెయ్యడం మన బాధ్యత అన్నారు. 8వ పోషణ పక్వాడ ఏప్రియల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు 15 రోజులు జిల్లా విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించుకున్నామని అన్నారు.ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తుకు మనం మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. తల్లి,బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం అంతా బాగున్నట్టేనని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమాలు బాగా జరిగాయని అన్నారు. మహిళలు, గర్భిణీలు, బాలల ఆరోగ్య పరిరక్షణకు మనమంతా ప్రత్యేక దృష్టిపెట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఇన్చార్జి ఆర్డీవో ఐ.కిశోరు, జిల్లా ఐసిడిఎస్ అధికారి పి.శారద, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీడీపీవో లు, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, తల్లి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పాత్రల్లో, వంట ఆరోగ్యానికి, చాలమంచిది.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

పూర్వం అంటే లోహపాత్రల వాడకం వాడుకలోకి రాకముందు ప్రపంచమంతా మట్టిపాత్రలనే వంట పాత్రలుగా వాడేవారు.ఇప్పుడైతే మట్టిపాత్రలంటే చులకనభావం ఉండొచ్చు ఏమో కానీ, వాస్తవానికి మట్టిపాత్రలలో వంటకాలు తయారుచేయడం మంచి ఆరోగ్యానికి మహాద్వారం లాంటిదని ఆరోగ్య పర్యవేక్షకుల సలహా.ఇపుడిప్పుడే కొన్ని నగరాలలో కొందరు మట్టిపాత్రల వాడకం పట్ల ఆసక్తి చూపుతుండటం విశేషం. మంచి ఎక్కడున్నా గ్రహించే తత్త్వం ఉన్నవారికి మట్టిపాత్రలలో ఆరోగ్యం గురించి తెలిసే ఉంటుంది.అసలు కొన్ని రకాల కూరలను మట్టి కుండలలో ఉడికిస్తే సహజ రుచి పెరిగిపోయి ఆ వంటకం కమ్మగా ఉంటుందన్నది వీరి నమ్మకం. మట్టిపాత్రలు విరివిగా వాడుకలో ఉన్న కాలంలో సుమారు వంద సంవత్సరాల క్రితం అన్నమాట, చేపల పులుసు స్పెషల్ వంటకంగా తయారుచేసే వారట. మట్టి కుండలలో స్టీమ్ చేయడంవలన పోషకాలలో కూడిన రుచి అదనంగా చేరుతుందని, ఆ రుచి అమృతంలా వుంటుందని చెప్పుకునేవారు.మట్టి పాత్రలలో పదార్థాలను ఉడికించటం వలన అదనపు ఫ్యాట్ వుండదు. కాబట్టి కొలెస్టరాల్ స్థాయిల్ని మెయిన్‌టెయిన్ చేసే వీలుంటుంది.ఆహారాన్ని మట్టి పాత్రల్లో స్టోర్ చెయ్యడం వలన ఫ్రిజ్‌లో ఉంచాల్సిన అవసరం ఉండదు. వేడి, చల్లని వాతావరణంలో సైతం ఇన్సులేటర్లుగా ఈ మట్టి పాత్రలు పనిచేస్తాయి.మట్టి పాత్రల్లో పదార్థాలు నెమ్మదిగా రోస్ట్ అవుతాయి కాబట్టి పోషకాలని, ఫ్లేవర్‌ని ఏ సమయంలోనైనా సమృద్ధిగా పొందవచ్చు.అదనపు నీరు ఉడికించే సమయంలో డ్రెయిన్ అవుతుంది. దీనివల్ల అసలు ఆహారాన్ని మెయిన్‌టెయిన్ చెయ్యడానికి కుదురుతుంది. మట్టికుండలో తోడుపెట్టిన పెరుగు కేకులాగా చాలా గట్టిగా ఉంటుంది. మట్టిపాత్రల్లో పలు వంటలు చేయడంవల్ల కావాల్సిన పోషకాలు దక్కుతాయి. పరిశుభ్రత పాటించే వీలుంటుంది.



మట్టితో గ్లేర్డ్, అన్‌గ్లేర్డ్ పాత్రలు రెండూ తయారవుతాయి. పాతకాలానివి అడుగు భాగంలో మాత్రమే గ్లేజ్ అవుతూ క్లీనింగ్‌కు సులువుగా ఉండేవి. అయితే అన్‌గ్లేర్డ్ పాత్రల్ని ఎక్కువ లిక్విడ్‌లో నానబెడితే రంధ్రాల నుంచి ఎక్కువ స్టీమ్ ఉత్పత్తి చేసేవి, మాంసం వంటివి త్వరగా ఉడుకుతాయి.మొదటిగా మట్టిపాత్రల్ని కొన్న తర్వాత నీళ్ళల్లో నానబెట్టాలి. నీటిని ప్రతిరోజూ మార్చాలి. ఇలా మూడు లేదా నాలుగు రోజులపాటు చెయ్యాలి.మట్టిపాత్రలో వండే తొలి ఆహారం అన్నం అయితే మంచిది. బియ్యం కడిగిన నీటిని ఉంచుకుంటే తదుపరి అన్నం ఉడికించిన తర్వాత పాత్రను ఆ నీటితో కడగటానికి ఉపయోగించవచ్చు.మట్టిపాత్రలో ఆహారాన్ని తక్కువ సెగపై ఉడికించాలి. దీని వలన మాడిపోవటం, పాత్రలు గీతలు పడటం, పగిలిపోవటం లాంటివి జరగవు. మట్టిపాత్రలలో పదార్థాలను కలియబెట్టడానికి ఉడెన్ స్పూన్లు లేదా స్పాటు లాలను మాత్రమే వాడాలి. లోహపు గరిటెను వాడకూడదు. వీటివలన మట్టిపాత్రలు పగులబారే అవకాశాలు ఉంటాయి.పాత్రల వాడకం చాలా జాగ్రత్తగా హాండిల్ చేయగలగాలి. ఇది అనుభవం మీద అలవడుతుంది. ఒకసారి ఆ వంటకాలను రుచి చూస్తే కానీ మట్టిపాత్రల మర్మమేమిటో వంటబట్టదు.

# గొప్ప మానవతావాది స్వర్గీయ వీరభద్రరావు.

- ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తా.
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

టిడిపి సీనియర్ నేత,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, గొప్ప మానవతావాది అని చింతపల్లి వీరభద్రరావు సంతాప సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని భావోద్వేగంగా నివాళులర్పించారు. రామచంద్రపురం రూరల్ హసన్ బాద్ లో జరిగిన సంతాప సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ చింతపల్లి వీరభద్రరావు విలువలతో కూడిన గొప్ప వ్యక్తి, కల్మషం లేని మనిషి అని కొనియాడారు. పదవి కంటే మానవ సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడని గుర్తు చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయని తెలిపారు. ఆయన గౌరవార్థం విగ్రహం ఏర్పాటుకు తాను కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ చింతపల్లి వీరభద్రరావు రాజకీయాల్లో ప్రత్యర్థులను కేవలం పోటీదారులుగానే చూసేవారని, ఎప్పుడూ వ్యక్తిగత ద్వేషాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. విలువలతో కూడిన రాజకీయానికి



ఆయన ప్రతీకగా నిలిచారని అన్నారు.మంత్రి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా వీరభద్రరావు అందరితో కలిసిమెలిసి జీవించారని చెప్పారు. మొహంలో ఎప్పుడూ చెరగని చిరునవ్వు ఆయన సొంతం అన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి కుమారునికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు శరీరంగా దూరమైనా, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయని అన్నారు. చింతపల్లి వీరభద్రరావు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్‌గా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ వీరభద్రరావు సేవలు ఆదర్శనీయమని, ఆయన గౌరవార్థం ఒక మంచి కార్యక్రమానికి ఆయన పేరును పెట్టాలని సూచించారు. అందరి పట్ల అజాత శత్రువుగా మెలిగిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ అందరి ఆదరాభిమానాలు సంపాదించుకున్న వ్యక్తి వీరభద్ర రావు అని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో రాజోలు టిడిపి ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య, రామచంద్రపురం రూరల్ టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె.గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, పప్పుల మసీను వెంకన్న (రేవు శ్రీను), కొమరిన వీర్రాజు, పెంకే సాంబశివరావు, ఆదిమూలం చిన్న వీరయ్య, ముప్పనపల్లి గణేష్, కడియాల రాఘవన్, మరివాడ సూరిబాబు, నారపురెడ్డి బలరాం, కవల నానాజీ, మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, బళ్ల లక్ష్మి, ఆకేటి కృష్ణ, కోట తాతబ్బాయి, వెంకటేశ్వరరావు, మహిళ సమైక్య అధ్యక్షురాలు దుర్గ, తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## దాసరి లెజెండరీ ఫిలిం అవార్డు 2026 కు ఎంపికైన అప్పలరాజు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

దాసరి లెజెండరీ ఫిలిం అవార్డు 2026 కు సీనియర్ జర్నలిస్ట్, కళాకారుడు మండెల అప్పల రాజు ఎంపికయ్యా రు.మే ఒకటవ తేది న ప్రముఖ సినీ దర్శకులు, దర్శకరత్న స్వర్గీయ దాసరి నారాయణరావు పేరుమీద నిర్వహిస్తున్న దాసరి లెజెండరీ ఫిలిం అవార్డు 2026 సంవత్సరానికి గాను హైదరాబాదు ప్రసాద్ ల్యాబ్స్ నందు అవార్డు అందజేయనున్నారు. ఈ అవార్డుకు జర్న లిస్టు, సాంస్కృతిక, నాటక సినీ రంగాల్లో అనుభవం ఉన్న వారికి అవకాశం ఇస్తున్నారు, మం డెల అప్పలరాజు ను ఘనంగా సత్కరిస్తున్నారు, ఫిలిం కమిటీ ప్రముఖ దర్శకులు నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, తమ్మారెడ్డి భరద్వాజ్ ఇంకా నీకు మంది సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మంత్రి కందుల దుర్గేష్



- రాజమహేంద్రవరంలో కేశభట్ల చారిటబుల్ ట్రస్ట్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని ప్రజల్లో స్ఫూర్తి నింపిన మంత్రి దుర్గేష్

**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**
ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి, ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం, ధవలేశ్వరం గ్రామంలోని జక్కంపూడి సీతారత్నం కళ్యాణ మండపంలో కేశభట్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ట్రస్ట్ అధినేత కేశభట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగిస్తూ కీలక అంశాలను ప్రస్తావించారు. నిరుపేదలకు వైద్య సేవలను చేరువ చేస్తున్న కేశభట్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు సామాన్యులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ సందర్భంగా శిబిరంలోని వివిధ విభాగాలను సందర్శించిన మంత్రి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మందుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం వైద్యులతో, సిబ్బందితో మాట్లాడి చికిత్స విధానాలపై ఆరా తీశారు. ఆదర్శంగా నిలిచిన మంత్రి దుర్గేష్: మంత్రి దుర్గేష్ స్వయంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని ఆరోగ్య స్పృహపై అందరికీ అవగాహన కల్పించారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశభట్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, వైద్య నిపుణులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

వైద్యాధికారులు సాయికిశోర్, సుదీప్తి, లక్ష్మీస్నేహ వెల్లడి



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**
మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల లో నున్న ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల్లో శనివారం ప్రపంచ మలే రియా దినోత్సవం ఘనంగా జరి గింది. జిల్లా వైద్యారోగ్యశాఖ పిలు పు మేరకు కొత్తపేట ఎడిషనల్ డిఎంహెచ్ఓ ఎం.సుమలత ఆదేశాలతో ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎన్.లక్ష్మీస్నేహ, డి,సాయి కిషోర్, ఎం.సుదీప్తి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు బారీ ర్యాలీలు నిర్వహించి మలేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపించిన 'ఇప్పుడే మనం సాధించగలం–ఇప్పుడు మనం తప్పక సాధించాలి' అనే థీమ్‌తో నినాదాలు చేశారు. అలాగే ఆయా గ్రామాల గ్రామ సచివాలయ పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఏర్పాటు చేసిన సమావేశాల్లో మలేరియా వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వివరించారు. జ్వరాలు బారిన పడితే సత్వరమే సమీప వైద్యాధికారులు సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా త్వరితగతిన వ్యాధిని నిర్ధారించవచ్చునని వైద్యాధికారులు పేర్కొన్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి,శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్,బాలామణి, ఫార్మాసిస్టు డి.సుగుణలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం మండలానికి జాతీయ గుర్తింపు - అవార్డు అందుకొన్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**
జాతీయ పంచాయతీ రాజ్ దినం సందర్భంగా రావులపాలెం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలానికి ఈ గుర్తింపు రావడం విశేషంగా భావిస్తున్నారు. అవార్డు స్వీకరణ అనంతరం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ విజయానికి తన వ్యక్తిగత కృషి మాత్రమే కారణం కాదని, మండలంలోని అన్ని శాఖల సమిష్టి సహకారమే ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా డిప్యూటీ ఎంపీడీఓలు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ శాఖ, నరేగా, వెలుగు, హౌసింగ్, పీఆర్ ఇంజనీరింగ్, విద్యా శాఖ, అంగన్వాడీ తదితర విభాగాల సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ అవార్డు సాధ్యమైందన్నా రు. అలాగే డీఎల్డీఓ సహకారం, కూటమి నాయకులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మద్దతు కూడా కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అందరూ టీమ్ వర్క్‌తో ముందుకు సాగి, మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని, తద్వారా గౌరవ శాసన సభ్యులకు గౌరవాన్ని పెంచాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపేటలో తెలుగు యువత సమావేశం

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చిన యువనేత సంజీవ్



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.
కొత్తపేట మండలంలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ సిద్ధాంతాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని యువనేత బండారు సంజీవ్ పేర్కొన్నారు. ఈ సమావేశం మండల తెలుగు యువత అధ్యక్షుడు ఇళ్ళ రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో అర్హత కలిగిన విద్యావంతులను వైస్ చాన్స్‌లర్లుగా నియమించడం ద్వారా ఉన్నత విద్యా రంగంలో నాణ్యత పెరుగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నియామకాలు రాజకీయ ప్రేరణతో జరిగాయని విమర్శించిన ఆయన, ప్రస్తుతం ఆ వ్యవస్థను శుద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వడం పార్టీ సిద్ధాంతమని, తెలుగుదేశం పార్టీ ఒక వ్యవస్థగా పనిచేస్తుందని సంజీవ్ వివరించారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భావన శ్రీనివాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమా పాల్గొన్నారు.

# కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల ద్వారా జిడిపి పెంపునకు కృషి

కలెక్టర్: ఆర్. మహేష్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల ద్వారా తలసరి ఆదాయం పెంపుకు పలు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసే దిశగా పలు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ జిఎంసి బాలయోగి స్టేడియం అభివృద్ధికి 30 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని అదేవిధంగా స్థానిక రైతు బజారు అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. త్రాగునీరు సమృద్ధిగా సరఫరా చేసేందుకు వాటర్ గ్రిడ్ పథకం రూ 1650 కోట్లతో మంజూరయిందని తద్వారా ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన 32 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా సమృద్ధిగా త్రాగునీరు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. రోడ్లు కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్లు విస్తరణ ట్రాఫిక్ నియంత్రణ చర్యల కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలో డంపింగ్ యార్డులు,స్మశాన వాటికలు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. తడి పొడి చెత్త నిర్వహణకు స్థానికంగా ప్లాస్మా టెక్నాలజీతో లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానం త్వరలో అమలులోనికి రానున్నదన్నారు. జిల్లాకు స్పోర్ట్స్ కాంప్లెక్షను చాలా ముఖ్యమని యువత సరైన ఆట స్థలాలు స్థానికంగా అందుబాటులో లేక కాలువలు గోదావరి ఏటిగట్లపై సంచరిస్తూ ప్రమాదాల బారిన పడుతున్న నేప థ్యంలో ప్రతి నియోజకవర్గంలో సు మారు 5 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాలకు ప్రతిపాదించామన్నారు. స్థానికంగా ఉన్న ఎలక్ట్రికల్ సమస్యలను పరిష్కరించేందుకు సింగిల్ ఫేస్ కనెక్షన్లను త్రీఫేస్గా కన్వర్షన్ పనులు దశల వారీగా సీ ఎం డి పర్యవేక్ష ణలో ముమ్మరంగా కొన సాగుతుయన్నారు. జిల్లాలో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు వీలుగా అయిన విల్లి నందు 400 ఎజ విద్యుత్ కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తిగా వచ్చిందని తెలిపారు దీనికి సంబంధించి 64 స్తంభాలు నెలకొల్పాల్సి ఉండగా 40 స్తంభాలను నిర్మించడం జరిగిందన్నారు. తద్వారా భవిష్యత్తులో విద్యుత్ సమ స్యలు తొలగి జిల్లాలో త్వరలో 95% విద్యుత్ సమస్యలు తీరతాయని ఆయన వెల్లడించారు. కొబ్బరి ఆకులు పడి విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పడు తున్న దృష్ట్యా జిల్లాలో 500 కిలోమీటర్ల మేర ఇన్సులేటెడ్ విద్యుత్ వైర్‌లైన్‌లో ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని తద్వారా కొబ్బరి ఆకులు పడిన విద్యుత్ సరఫరాకు ఏమాత్రం అంతరాయం కలగదని స్పష్టం చేశారు. జిల్లాలో మేజర్ విద్యుత్ లైన్ లకు ఇన్సులేటెడ్ వైర్ల లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హైదరాబాదులోని పెద్ద తరహా అపార్ట్మెంట్ల తరహాలో ఆక్వాట్రాన్ సెప్టిక్ క్లీన్ విధానం స్థానిక పెద్ద సంఖ్యలో ఉన్న వసతి గృహాలకు అవసరమని గుర్తించి తానేలంక సాంఘిక సంక్షేమ సంక్షేమ పాఠశాల నందు పైలెట్ ప్రాజెక్టుగా ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా అనారోగ్య సమస్యలు 90% తొ లుగుతాయన్నారు. స్థానికంగా ఆక్వా ట్రాన్ విధానం అమలుకు స్వచ్ఛ భారత్ నుండి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రివర్యులు కోరడం జరిగిందన్నారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి సాగు ఎక్కువగా ఉన్నప్పటికీ కేవలం కొబ్బరికాయలు మాత్రమే అమ్ము కునే విధానాలకు స్వస్తి పలుకుతూ కొబ్బరి విలువ ఆధారిత కోకో పార్క్ ఏర్పాటుపై సుమారు 100 ఎకరాలు సేకరణకు చర్యలు చేపట్టామన్నారు. తద్వారా స్థానిక కొబ్బరి రైతాంగానికి అదనపు ఆదాయం కచ్చితంగా చేకూరుతుందన్నారు. కోనసీమ ప్రాంతంలోని ప్రాముఖ్యత కలిగిన వంటకాలు ఆహార పదార్థాలు ప్రామాణికరించి నాణ్యమైన రీతిలో విక్రయాలు నిర్వహించేలా కోనసీమ ఫ్లాటేడ్ పేరిట నాణ్యమైన తినుబండారాలను విక్రయించేందుకు చర్యలు గైకొంటున్నట్లు తెలిపారు. ఈ ఆహార పదార్థాలపై స్థానికంగా పర్యటించే పర్యాటకులు ఎంతో మక్కువ చూపు తారన్నారు. చేనేత రంగా న్ని విస్తరించి ఫ్యాషన్ టెక్నాలజీ వివిధ రకాల టెక్నాలజీపై అనుసంధానం చేసి జీవనోపాదులు మెరుగుపరిచి అదనపు ఆదాయం లభించేలా మార్కెటింగ్ సౌలభ్యం కల్పిస్తామన్నారు. కోకో పార్కులు వివిధ రంగాల అభివృద్ధి ద్వారా ప్రస్తుతం ఉన్న తలసరి ఆదాయం 2 లక్షలను నుండి పెరిగేందుకు అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆదాయం ఉపాధి అవకాశాలను జనరేట్ చేయాలని తపనతో ఒక కొబ్బరి కోకో పార్కు ఫ్లాటెడ్ ప్లాట్ఫారం తయారుచేసి అందిం చేందుకు ముఖ్యమంత్రి వర్యులు సుముఖత వ్యక్తం చేశారన్నారు. కేవలం కొబ్బరి తాళ్లు మాత్రమే జిల్లాలో తయారవుతున్నాయని వాటిని పశ్చిమ బెంగాల్ చెన్నై వారు తమ జ్యూట్ బ్యాగులకు తాళ్లు గా వినియోగిస్తున్నార న్నారు. జియో టెక్స్టైల్స్ ను నిర్మాణ రంగంలో రోడ్లు కాలుగట్లు స్లాబులలో వినియోగిస్తున్నారని ఆ దిశగా ప్రభుత్వం నిర్మాణ రంగంలో వీటి వాడకానికి నాణ్యత దృష్ట్యా అవకాశం ఇచ్చిందన్నారు. అదేవిధంగా క్వాయర్ పార్కులు ఏర్పాటుకు జిల్లాలో మెరు గైన అవకాశాలు ఉన్నాయ నీ ఆ దిశగా ఇప్పటికే అధ్యయన ప్రక్రియ జిల్లా అధికారులతో నిర్వహించి పార్కు ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రోజుల్లో ఓఎన్జిసి మరో 125 గ్యాస్ వెలికి తీసే బోరు బావులను నిర్మించనున్నదని కోనసీమ ప్రాంతవాసుల రక్షణ దృష్ట్యా కేజీ బేసిన్ జాతీయ స్థాయి బోర్డు సభ్యుడుగా రాష్ట్రాన్ని నుంచి ఒకరికి ప్రాతినిధ్యం కల్పిస్తే వారి కార్యకలాపాలకు సంబంధించి ఈ ప్రాంత వాసులకు ఒక భద్రత రక్షణ సంక్షేమానికై వెసులుబాటు కలిగి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో సమ న్వయ లోపాలు ఉత్పన్నమవుతాయన్నారు. జనాభా ప్రాతిపదికన స్మశాన వాటికలు డంపింగ్ యార్డలకు ప్రస్తుతం ఉన్న స్థలాలు కాకుండా ఇంకా 150 ఎకరాలు అవసరం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో గోదావరి గట్టు వెం బడి పది దహన పడకలతో అంత్యక్రియల నిర్వహణకు ప్రతిపాదించామన్నారు క్యాటరింగ్ కోన మండలం కుండలేశ్వరంలో కాశీ మా దిరిగా ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదించామన్నారు. డీజిల్ కొరత నేపథ్యంలో ఆయిల్ కంపెనీలు వారు తమ తమ డీలర్లకు 10 శాతం అదనంగా డీజిల్ సరఫరా చేస్తూ రాబోయే మూడు రోజులలో సాధారణంగా డీజిల్ సరఫరా అవుతుందని పరిస్థితులను నెలకొల్పాలని సూచించామన్నారు. ప్రస్తుత వరి కోత హార్వెస్టింగ్ మిషన్లకు అవసరాల మేరకు డీజిల్ సరఫరా చేయాలని లేని పక్షంలో దాన్యం సేకరణ వాతావరణ మార్పులు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఏ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు భారతరత్న ఇవ్వాలి

: డా. విప్పర్తి సత్యనారాయణ



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రదానం చేయాలని హ్యూమన్ రైట్స్ అండ్ అఫెన్స్ కంట్రోల్ కమిటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. విప్పర్తి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రావులపాలెం హెచ్.ఆర్.ఏ.సి.సి కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన అహర్నిశలు పోరాడి, "ఆజాద్ హింద్ ఫౌజ్" స్థాపించి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. "నీకు రక్తం ఇస్తే నేను నీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే ఆయన నినాదం కోట్లాది భారతీయుల్లో దేశభక్తిని రగిలించిందన్నారు. స్వదేశం కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, ఎన్నో కష్టాలు ఎదుర్కొని, విదేశాల్లోనూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు అపారమని, ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించడం సముచితమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నేతాజీకి భారతరత్న ప్రదానం చేసి, దేశ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డా. విప్పర్తి సత్యనారాయణ కోరారు.

## చింతూరు ఏకలవ్య పాఠశాల విద్యార్థి ప్రతిభకు గుర్తింపు

కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి – ఏటపాక**
మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మోదుగు పెరమయ్య ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. పెరమయ్య కుమారుడు అయిన మోదుగు జయరామకృష్ణ ఇటీవల వెలువడిన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థాయిలో నిలిచి గిరిజన ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ కే.దినేష్ కుమార్ జయరామకృష్ణను ప్రత్యేకంగా అభినందించినారు. విద్యార్థి సాధించిన అకడమిక్ విజయాలను గుర్తించిన జిల్లా యంత్రాంగం తరపున ప్రోత్సాహకంగా ల్యాప్‌టాప్‌ను బహుకరించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు సరైన సౌకర్యాలను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టిస్తారని, జయరామకృష్ణ అందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా జయరామకృష్ణ తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో అతను ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

- భయాందోళనలు అవసరం లేదు పెట్రోల్ బంక్‌ల వద్ద సరఫరా యథావిధిగా కొనసాగుతుంది..
- అపోహలకులోనై అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయకండి..
- బ్లాక్ మార్కెట్ లో ఇంధనం అమ్మకాలు నిర్వహించే వారిపై 6ఏ కింద కేసులు నమోదు..
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**
జిల్లాలో ఇంధన కొరతపై వస్తున్న ప్రచారం అవాస్తవమని..అపోహలు నమ్మి వినియోగదారులు ఎవరు ఆందోళనకు గురి కావలసిన పనిలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో పెట్రోల్, డిజిల్ నిల్వలపై శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని పెట్రోల్ బంక్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, సరఫరా యథావిధిగా కొనసాగుతోందన్నారు. అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారాన్ని వినియోగదారులు ఎవరు భయాందోళన చందాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలోని రిటైల్ అవుట్‌లెట్లలో పెట్రోల్, డీజిల్ తగినంత నిల్వలు ఉండేలా చూసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి, జిల్లా స్థాయిలో పర్యవేక్షణను స్పష్టంగా ఉంచడానికి కచ్చితమైన సమాచారాన్ని అందించడానికి జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 160 పెట్రోల్ బంకుల వద్ద మండల స్థాయి అధికారులను నియమించి, నిల్వల లభ్యత, అమ్మకాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వీరి ద్వారా భయాందోళనలతో ఇంధన కొనుగోళ్లను నియంత్రణ చెప్పడం జరుగుతుందన్నారు. దినిపై ప్రతిరోజూ నివేదిక ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. శుక్రవారం తాను వ్యక్తిగతంగా కాకినాడ పట్టణంలోని వెంకట రమణ ఏజెన్సీస్ (హెచ్పీసీఎల్), శ్రీనివాస ఆటోకేర్ (ఐఓసీఎల్) మరియు బీపీ కాకినాడ (బీపీసీఎల్) అవుట్‌లెట్లలోని పెట్రోల్ బంకులను సందర్శించి, స్టాక్, అమ్మకాలు, సగటు అమ్మకాలు మొదలైనవాటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. గత 4 సంవత్సరాలుగా పెట్రోల్ డీజిల్ ధరల స్థిరంగానే ఉన్నాయని ఇప్పటివరకు ప్రభుత్వం డీజిల్ / పెట్రోల్ ధరల పెంపుపై ఎటువంటి ప్రకటన చేయలేదన జేసీ తెలిపారు. హెచ్పీసీఎల్, బిపిసిఎల్, ఐఓసీఎల్, నయారా, రిలయన్స్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు సగటు అమ్మకాల ప్రకారం అవసరమైన మేరకు స్టాక్‌లను నిరంతరాయంగా సరఫరా చేయాలన్నారు. ప్రైమరీ సెక్టర్, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా పెట్రోల్ సరఫరా చేయాలని డీలర్లందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు భయాందోళనలకు గురై అవసరమైన దానికంటే ఎక్కువ ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని జేసీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాల నివారించేందుకు బాటిళ్లు, క్యాన్లు వంటి లూజ్ కంటెయినర్లలో ఇంధన విక్రయాలను పూర్తిగా నిషేధించామన్నారు. కాకినాడ, పెద్దాపురం డివిజన్లలోని పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ ట్యాక్స్ ఒ ట్రాన్స్‌పోర్ట్ శాఖల అధికారులతో కూడిన జాయింట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు జిల్లాలోని ఇంధన రిటైల్ అవుట్‌లెట్లను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరి వద్ద అయినా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ అమ్మకాలు జరిగినట్లు గుర్తిస్తే అటువంటి వారిపై వెంటనే 6ఏ కింద కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు.

# సభ్యులు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి -జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా.. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, ఇంచార్జి జడ్పి సిఈఓ నాగరాజునాయుడు, డిప్యూటీ సిఈఓ వెంకటసుబ్బయ్య, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, అవి మళ్లీ పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులు తెలిపిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. 108 అంబులెన్స్ లను నడపడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రుల్లో మందులు కొరత ఉండరాదని, ప్రజల ప్రాణాలకు భద్రత ఇచ్చేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పనిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఉమ్మడి జిల్లాలో 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు అవుతోందని, ప్రతి పంచాయతీలో పరిధిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, వేసవి కార్యచరణ ప్రణాళిక గురించి తెలియజేయాలన్నారు. ఉరవకొండ, సింగనమల, బుక్కరాయసముద్రం, వజ్రకరూరు, తదితర మండలాల్లో ఎక్కువగా తాగునీటి సమస్య ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. సత్యసాయి వాటర్ స్కీం, శ్రీరామరెడ్డి తాగునీటి పథకాలకు నిధులు కేటాయిస్తున్నామని, పెండింగ్ వాటర్ యూజర్ చార్జెస్ జెడ్పీకి అందించాలన్నారు. రైతులకు మేలు చేసేలా విత్తనాలను పంపిణీ చేయాలని, సీజన్ కు ముందుగానే విత్తనాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. సభలో సభ్యులు తెలిపిన సమస్యలపై పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంతో అధికారులు అంతా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండలంలో నీటి సమస్య లేకుండా చూడాలని, చేతిపంపులు మరమ్మత్తులు చేయాలన్నారు. గోరంట్ల జడ్పిటిసి మాట్లాడుతూ అధికారుల వద్దకు వెళితే గౌరవం ఇవ్వడం లేదన్నారు. హనీ ట్రాప్ వ్యవహారంలో బలవుతున్న అమాయకులను కాపాడాలని, ఇందులో ఎంత పెద్ద వారున్నా చర్యలు తీసుకోవాలన్నారు. బుక్కరాయసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో 23 గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందని, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బోర్లు వేయించాలని, అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, నీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ముదిగుబ్బ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, ఏబిపల్లి తండా, గట్టుపల్లితండా, కొండగట్టు పల్లి పంచాయతీలో తాగునీటిని అందించాలన్నారు. కనగానపల్లి జడ్పిటిసి మాట్లాడుతూ రామగిరి, కనగానపల్లి మండలాల్లో సత్యసాయి వాటర్ స్కీమ్ కింద వారం పది రోజులకు ఇస్తున్నారని, ప్రతిరోజు అవసరమైన నీటిని సరఫరా చేయాలన్నారు. హంద్రీనీవా కాలవ లైనింగ్ చేయడం వల్ల బోర్లు ఎండిపోయాయని, చిన్న కాలువలను పూర్తి చేయాలని, పేరూరు డ్యామ్ కి నీరు ఇవ్వాలన్నారు. బ్రహ్మసముద్రం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఆరు నెలలుగా శ్రీరామరెడ్డి పథకం కింద తాగునీరు సరిగా రావడం లేదని, సమస్యను పరిష్కరించాలన్నారు. రొద్దం జెడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని కొత్తచెరువుకట్ట తెగిపోయి మూడేళ్లు అయిందని, ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, అవసరమైన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని కొనకొండ్ల, ఛాయాపురం, వెంకటంపల్లి చిన్నతండా, పెద్ద తండా, గొల్లపాలెం, పిసిప్యాపిలిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, తాగడానికి మంచినీరు ఇవ్వాలని, మండలానికి రెగ్యులర్ ఎంపీడీవో నియమించాలని కోరారు. గుమ్మగట్ట ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో గౌనికుంట, పూలకుంట, తదితర గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలని, ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలన్నారు. నల్లమాడ జడ్పిటిసి మాట్లాడుతూ నియోజకవర్గంలో 193 చెరువులకు నీటిని సరఫరా చేయాలని, ఈ ఏడాది ఎల్ నినో వచ్చే అవకాశం ఉండడంతో తగిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ పశు రైతులకు అవసరమైన పశుగ్రాసం, దానా పూర్తి సబ్సిడీతో అందించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఆయా శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో కేసులు పరిష్కరిద్దాం

## -9న జాతీయ మెగా లోక్ అదాలత్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోలీసులు, న్యాయవాదులతో పాటు కక్షిదారులు సమన్వయంతో వ్యవహరించి కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. మే 9వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా శనివారం సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వీలైనంత ఎక్కువ సంఖ్యలో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించేందుకు పోలీసఓసారి కృషి చేయాలన్నారు. గతంలో ఇచ్చిన కేసుల కంటే ఈసారి మరింత ఎక్కువగా కేసుల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. పోలీసుల పరిధిలో కక్షిదారులు రాజీ అయ్యేందుకు సుముఖత వ్యక్తం చేయని పక్షంలో అలాంటి వ్యక్తులను న్యాయమూర్తుల వద్దకు తీసుకురావాలన్నారు. ఇతర ప్రాంతాల కంటే హిందూపురం పోలీసులు కేసుల పరిష్కారంలో ఒకింత వెనుకంజులో ఉన్నట్లు తెలిపారు. దాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. మే 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కు ఇప్పటినుండి కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో రెండవ తరగతి మెజిస్ట్రేట్ రమాదేవి, వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, ఏపీపీలు గోపాలకృష్ణ, నగేష్, రామచంద్రప్ప లతోపాటు వివిధ స్టేషన్ల ఎస్సైలు, న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై ఐక్యంగా ఉద్యమించాలి -ఎస్.యూ.సి.ఐ నేతల పిలుపు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఎస్.యూ.సి.ఐ. నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ 78 వ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఎస్.ఎస్.వి. ఫంక్షన్ హాలులో బహిరంగ సభ జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం గిరీష్ అధ్యక్షత వహించారు. తొలుత స్థానిక డి.ఎల్. రోడ్డు లోని పార్టీ కార్యాలయం నుండి బాలాజీ సర్కిల్ మీదుగా ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే.ఉమ మాట్లాడుతూ, 1948 లో శిబ్దాస్ ఘోష్ ఈ పార్టీని స్థాపించారని, ప్రధానంగా నేటి సమస్యలకు మూలమైన పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించి సోషలిస్టు విధానాన్ని తీసుకురావడం ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలకు సంపద కేంద్రీకరణ మూలమని, తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాద స్థాయికి చేరుకుని ఇతర దేశాలపై యుద్ధాల్ని చేసేలా ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే అమెరికా సహకారంతో పాలస్తీనా, లెబనాన్, ఇరాన్ తదితర దేశాలపై యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపారు. భారతదేశం కూడా దానికి భిన్నం ఏమీ కాదని, ఈ విషయాలు ప్రజలు అర్థం చేసుకోకుండా ఉండటానికి కులోన్మాదాన్ని, మతోన్మాదాన్ని, జాతీయ ఉన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. మణిపుర్ లో కుకీస్, మైథిస్ మధ్య కుంపటి రాజేసి ప్రజలలో గొడవలు సృష్టిస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రజల సమస్యలను తీర్చలేని స్థితిలో ఉన్నాయని, దీనికి కుల,మత బేధాలకతీతంగా ప్రజలందరూ ఐక్యమై తమ సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తూ, సోషలిజాన్ని సాధించడమే దీనికి పరిష్కారమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బి. ఎస్ అమర్నాథ్ మాట్లాడుతూ, నేటికీ 16 సార్లు లోక్ సభ ఎన్నికలు జరిగాయని, అయినప్పటికీ ప్రజల మౌలిక సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కాలేదని, దీనిని గుర్తించి 1948లో నిజమైన కమ్యూనిస్టు పార్టీ అయినా సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బలవంత భూసేకరణ చేపట్టి పెట్టుబడిదారులకు సేవ చేస్తున్నాయని, సంక్షేమ పథకాలతో పబ్బం గడుపు కుంటున్నాయని తెలిపారు. కేంద్ర బిజెపి విధానాలనే రాష్ట్రంలో అమలు చేస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని భ్రష్టు పట్టిస్తున్నాయని, ప్రజలు దీనిని అంతా గమనించాలని, ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలు తీరవని, అందుకోసం ప్రజలు తమ సమస్యలపై ఉద్యమించడానికి ఎస్.యూ.సి. ఐ నిర్మించే ఉద్యమాలలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాఘవేంద్ర, బసవరాజు, మల్లిక్ దత్ కుమార్, గోవిందరాజులు, ప్రమీల, సుబ్బారెడ్డి, సభ్యులు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమం

## మహిళా సంరక్షణ చట్టాలపై మహిళల్లో స్పష్టమైన అవగాహన... చైతన్యం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై మార్గనిర్దేశం. క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో ఆ సబ్ డివిజన్



సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీస్ అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం, కనేకల్లులోని చిక్కణ్ణేశ్వర ఫంక్షన్ హాలులో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి మహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సూచనలను ఆసక్తిగా స్వీకరించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసం రూపొందించి అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ సేవలు, శక్తి యాప్, టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి తెలియజేశారు. స్త్రీరక్ష పోర్టల్ ద్వారా నెమ్మదిగా ఇంటి నుండే సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసానిచ్చారు. కుటుంబ, సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100/112 కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు.

# సమకాలీన సాహిత్యంపై వర్క్ షాప్

## -విద్యార్థులకు బహుమతుల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎన్.యస్.పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భాషా విభాగాలు ఆధ్వర్యంలో బ్లాక్ బక్ ఫౌండేషన్ వారి సహకారంతో శనివారం "సమకాలీన సాహిత్యం"పై వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుంకర గోపాల్, వరంగల్ యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీరామ్, విజయవాడకు చెందిన రచయిత విమర్శకులు అనిల్ ధ్యాని, డాక్టర్ పి. సునీల్ హాజరయ్యారు. కవిత్వంలో వస్తువు, కవిత్వం ఎందుకు చదవాలి, కవిత్వాన్ని ఎలా రాయాలి " అనే అంశాలపై విద్యార్థులు తయారు చేసి, వినిపించిన కవిత్వాలపై, ప్రసంగాలపై సమీక్ష చేశారు. దాదాపు 30 మంది విద్యార్థులు వేదిక నుండి తమ అభిప్రాయాలను కవితల రూపంలో వెలువరించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ పుస్తకాలని బహుకరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ శ్రీధర్, ఐక్యూఎస్ఈ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, భాషా విభాగపు అధ్యాపకులు డా. హేమా మారుతి, రంగనాయకులు , నసీమా బాను, ఎం.ఆర్. ఉపేంద్ర, నుశరత్ బాను, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, స్థానిక రచయిత సడ్లపల్లి చిదంబరెడ్డి, సురేష్ వర్మ, వీనా భాయ్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# "మట్టి పరిమళం" పుస్తకావిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రముఖ కవి, రచయిత, తపన సాహిత్య వేదిక నిర్వాహకుల సడ్లపల్లె చిదంబ రరెడ్డి రచించిన "మట్టిపరిమళం" పుస్తకావిష్కరణ శనివారం జరిగింది. స్థానిక టీచర్స్ కాలనీ లోని తపన సాహిత్య వేదికలో పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రగతి అధ్యక్షత వహించారు. తాడేపల్లె నుంచి వచ్చిన తెలుగు ఉపన్యాసకులు డా. సుంకర గోపాలయ్య కథల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. ఇందులోని కథకాన్ని నేటి విద్యావంతులయిన యువతను వ్యవసాయ రంగం వైపు మొగ్గు చూపడానికి, వారిలో మట్టిపట్ల, ఆకుపచ్చని పంటల పట్ల ప్రేమను పెంచడానికి, ప్రేరణ రగిలించడానికి ఆ యా సందర్భలలో రాసినవే అని రచయిత చిదంబరరెడ్డి అన్నారు. ఈ సాహిత్యం కార్యక్రమంలో ఇంకా ప్రముఖ కవి అనిల్ డానీ (విజయవాడ), పెళ్ళుకూరు సునీల్ (నెల్లూరు), పుప్పాల శ్రీరామ్ (కరీంనగర్), విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, చరిత్రపరిశోదకుడు సిద్దగిరి శ్రీనివాస్, కవి గంగాధర్, యువకవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపి జోనల్ జోనల్ అధికార ప్రతినిధిగా కే వీ రమణ

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం బెస్త కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కెవి రమణ శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైఎస్సార్సీపి జోనల్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ (జోనల్ అధికార ప్రతినిధి)గా నియమించి నందులకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డికి, జోనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు పంచాయతీరాజ్ వింగ్ వెన్నపూస రవీంద్రారెడ్డి, అనంతపురం జిల్లా అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలకు, పార్టీ పెద్దలకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. రాయలసీమ బెస్తలకు మొట్ట మొదటగా ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చినందులకు పార్టీ నియమ నిబంధనలకు, క్రమ శిక్షణకు కట్టుబడి ఆహర్నిశలు పార్టీ అభివృద్ధికి పని చేస్తానని, జోనల్ పరిధి యందు అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేయడమైనది.

# సామాజిక రథ సారథులు, మన సోషల్ మీడియా ప్రతినిధులు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



రాయల సీమ జిల్లాల సోషల్ మీడియా ప్రతినిధులకు "బహుజన బంధు "పురస్కారాలు అందచేయడం జరిగింది. రాయలసీమ జిల్లాల సోషల్ మీడియా ప్రతినిధులకు అనంతపురం జిల్లా కేంద్రంలో శనివారం ఎన్ కె ఆర్ యాదవ్ భవన్ నందు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో బహుజన బంధు పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశం సమాజం లో మీడియా పాత్ర చాలా కీలకం కానీ ప్రధాన మీడియా రాజకీయ పార్టీ లకు, తమ సొంత కులాలకు భజన చేస్తు సామజిక బాధ్యత ను మరిచి పోవడం జరిగింది. దీని వలన అన్ని వ్యవస్థ లు అవినీతి ఊబిలో కూరక పోవడం వలన ప్రజలకు తీరని నష్టము జరుగుతుంది, అందుకే ఇప్పుడు సోషల్ మీడియా బాధ్యత ఎక్కువగా ఉంది వారు తమ వంతు బాధ్యతగా సమాజం పట్ల పని చేయాలని సమాజం లో జరుగుతున్న అవినీతి అక్రమాల నుంచి ప్రజల కాపాడే బాధ్యత కొంచెం అయినా సోషల్ మీడియా తీసుకోవాలని అలాంటి పాత్ర తీసుకొని ముందుకు వెళ్లే కొద్ది మంది ని గుర్తించి వారికీ చిన్న సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ వెబ్ చెనెల్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) జాతీయ అధ్యక్షులు జి నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విటల్ గౌడ్, ఆర్ పి ఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పెరుగు శ్రీకృష్ణ యాదవ్, ఆర్ ఇ ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్, కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతా చంద్రమోహన్, విశ్వవిద్యాలయాల రాష్ట్ర అధ్యక్షుడు సి చింతన్న, బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మన్న, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం, ఐ ఎం ఎం భాష, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఆర్ ఈ ఎఫ్ కో కన్వీనర్లు జి శ్రీనివాసులు, బి ఉమాశంకర్, బి రాజశేఖర్, మావీటి శ్రీరాములు, దేరంగుల ఆంజనేయులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, ఉమ్మడి కర్నూలు జిల్లా కన్వీనర్ పరుశురాం, కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రాముడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు, ఆర్ పి ఎస్ నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ మనోహర్ యాదవ్, డోన్ మండల కన్వీనర్ బజారి, నల్లప్ప, జైపాల్, హేమంత్, శంకర్ యాదవ్, హరినాథ్, సాయినాథ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష

## -92.5% మంది విద్యార్థుల హాజరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పాలిటెక్నిక్ లో ప్రవేశం కోసం శనివారం నిర్వహించిన పాలీసెట్ 20 ప్రవేశ పరీక్ష హిందూపురంలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని సప్తగిరి కళాశాల, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, బాల యేసు, బాలాజీ డిగ్రీ కళాశాలలో సెంటర్లలో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. పాలీసెట్ కోఆర్డినేటర్, స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణమూర్తి నాయుడు ఆయా సెంటర్లను పర్యవేక్షించారు.శ హిందూపురంలో ఆరు సెంటర్లకు 1794 మంది అభ్యర్థులకు గాను 1094 మంది (92.5%) హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలను సెంట్రల్, జిల్లా పరిశీలకులు లక్ష్మీపతి, శ్రీనివాసులు తనిఖీ చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. అభ్యర్థులందరికీ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తీసుకున్న జాగ్రత్తలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష సజావుగా జరిగేటట్లు సహకరించాయన్నారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన జిల్లా పోలీసు, వైద్య సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జనగణ నమోదు కార్యక్రమంలో: ఎంపీ అంబిక

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తన కార్యాలయంలో జనగణ నమోదు కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రతి ఇంటి వద్దకు వచ్చి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. శనివారం ఎంపీ అంబిక స్వీయ జనగణన కార్యక్రమంలో పాల్గొని నా వివరాలను నమోదు చేసుకున్నాను అని అన్నారు. అందరూ కూడా తప్పకుండా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సులభం... వేగం... ఖచ్చితమైన సమాచారం జనగణనలో మీ భాగస్వామ్యం దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం- యువతను కాపాడుదాం

## మాదక దవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెం.1972 కు ఫోన్ చేయాలి-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## పాఠశాలలు, కళాశాలల సమీపంలో డ్రగ్స్ విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి




జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టి.. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల కమిటీతో 'డ్రగ్స్ వద్దు బ్రో' సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెం. 1972 కు ఫోన్ చేసి తెలిపేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచార పోస్టర్లలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్, టోల్ ఫ్రీ నెంబర్లతో జిల్లా వ్యాప్తంగా అందరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో వారం వారం జరిగే మహిళా సంఘాల కమిటీలలో ఈ విషయంపై తప్పనిసరిగా అజెండా పెట్టుకుని విస్తృతంగా చర్చ జరపాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎవరైనా గంజాయి సేవించే వారి వివరాలు తెలిసినప్పుడు టోల్ ఫ్రీ మరియు వాట్సప్ నెంబర్లకు సమాచారం పంపించేలా విస్తృతంగా మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని, సమాచారం అందజేసిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈగల్ క్లబ్ లను మరింత మెరుగ్గా పనిచేసేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, విద్యాసంస్థల సమీపంలో మాదకద్రవ్యాల ఉత్పత్తుల వినియోగం, అమ్మకాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గుట్కాను కూడా కంట్రోల్ చేయాలని, మైనర్లకు తుపాకోను విక్రయిస్తే సదర్ షాపులను సీజ్ చేస్తామని మున్సిపాలిటీలలో, పంచాయతీలలో అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో ఉన్న అతిపెద్ద మాద కద్రవ్యాల సమస్యను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం జనవరి 01 నుండి ఇప్పటివరకు జిల్లా మొత్తంలో 03 గంజాయి కేసులు పెట్టడం జరిగిందని 192కేజీలు సీజ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం"ఆపరేషన్ వజ్ర ప్రహార్" పేరుతో 30 రోజుల పాటు నిరంతర మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమాన్ని ప్రారంభమైన తర్వాత జిల్లాలో సింథటిక్ డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడం, చిల్లర విక్రయ నెట్ వర్కులను నిర్మూలించడం, వాణిజ్య మరియు సరఫరాల గొలుసులను అంతరాయం కలిగించడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక దాడులు మరియు గస్తీ చర్యలను మరింత వేగవంతం చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయంతో 55 ఈగల్ క్లబ్స్ ద్వారా జిల్లాలో ప్రతినెల స్కూల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి, డీఈవో, డిఎంహెచ్ఓ, మదనపల్లె ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడిషనల్ డి సి హెచ్ ఎస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లాఅధికారులు, డిఎస్పి, ఎస్హెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత- ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యం

## ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు -- 232 కీలక ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు

## రోడ్డు భద్రతపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి




జిల్లాలో గ్రామీణ రోడ్లు – జాతీయ, రాష్ట్ర రహదారుల కలయిక ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఇందుకు యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 'రహదారుల భద్రత'పై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే రహదారుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, లైటింగ్ వంటి భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. గత సమావేశంలో నిర్ణయించిన మేరకు ఈ పనుల కోసం ఇప్పటికే పోలీస్ శాఖ, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేసి 232 అవసరమైన పాయింట్లను గుర్తించారని, ఇందులో 50 ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన 182 ప్రదేశాలలో కూడా యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు నివారించకపోతే ప్రజల ప్రాణాలు, కుటుంబాలు నష్టపోతాయన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 19 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, 14 చోట్ల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిని పూర్తిచేయాలని సూచించారు. ప్రతి బ్లాక్ స్పాట్, మలుపుల వద్ద ప్రమాదాలను తగ్గించే దిశగా వేగనిరోధకం, లైటింగ్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ మరియు ఇతర అవసరమైన ప్రదేశాలలో స్పీడ్ డిటెక్టెడ్ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. అనధికారికంగా సైలెన్సర్లను మోడిఫై చేసి ఎక్కువ శబ్దంతో వెళ్లే వారిపై పోలీసు మరియు రవాణా శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు చెల్లించాల్సిన పరిహారం పెండింగ్లో ఉంటే వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జాతీయ రహదారి మార్గంలో మదనపల్లెకు సమీపంలో ఉన్న సిహెచ్సి లేదా పిహెచ్సి వద్ద ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకొని ప్రతిపాదన సమర్పించాలని డీఎంహెచ్వోకు సూచించారు. అదేవిధంగా టమోటా యార్డ్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు మార్కెట్ నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలు గా ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను పరిశీలించాలని మునిసిపల్, రెవెన్యూ , ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా పనులు చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత చర్యలను పటిష్టం చేసి.. ప్రజల భద్రత, ప్రాణ నష్ట నివారణకకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి రహదారుల భద్రత ప్రమాణాలలో పోలీస్ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సంవత్సరం రహదారుల ప్రమాదాల వివరాలు, హిట్ అండ్ రన్ కేసులు, రహదారులపై భద్రత అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్లపై (ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) తీసుకున్న చర్యలు, తదితర అంశాలను వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు జిల్లాలో 20 శాతం ప్రమాదాలు, 27 శాతం మరణాలు, 25 ప్రాణాంతకం, 15శాతం ప్రాణాంతకం కానివి, 25 శాతం గాయాల ప్రమాదాలు తక్కువగా జరిగాయని పేర్కొన్నారు. రాత్రులు తొమ్మిది నుంచి ఉదయం ఆరు వరకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్ పై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ వేసవి సెలవులలో 10 ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ పై, మైనర్ల డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు 15 ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. ఆటో స్టాండ్ ఏర్పాటు, ఎన్టీఆర్ కూడలి నుంచి చిత్తూరు బైపాస్, చౌడేశ్వరి కూడలి నుంచి టౌన్ బ్యాంక్, గొల్లపల్లి నుంచి వెంగమాంబ కూడలి, ఎస్టేట్ కూడలి నుంచి వెన్నెల రెస్టారెంట్, కొత్త పోలీస్ కార్యాలయం నుంచి బెంగళూరు మార్గంలోని చిప్పిలి వరకు మీడియన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణం నందలి ఇరుకు మార్గాలుగా ఉన్న చంబకూరు రోడ్డు, ఎన్టీఆర్, మల్లికార్జున, టౌన్ బ్యాంకు కూడళ్ళు, సిటిఎం రోడ్డు శివాలయం ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణకు, బెంగళూరు బస్టాండ్, చిత్తూరు బస్టాండ్ ఇతర ప్రదేశాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అనంతరం పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి, ఆర్అండ్బి అధికారి, హైవే అధికారులు, డిఎంహెచ్వో, పోలీస్ శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, డిఎంహెచ్ఓ, జిల్లాఅధికారులు, డిఎస్పి, ఎస్హెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# విచారణకు డిఎస్పి ముందు హాజరైన సజ్జల భార్గవ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ లపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్ట్ లు పెట్టించారని ఆరోపణలతో 2024 వ సంవత్సరంలో సజ్జల భార్గవరెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి, అర్జున్ రెడ్డి లపై కేసు నమోదైన విషయం విధితమే. అప్పట్లో సజ్జల భార్గవ్ రెడ్డికి 41 నోటీసులు అందజేశారు. సోషల్ మీడియాలో పెట్టిన కేసుకు సంబంధించి శనివారం సజ్జల భార్గవ రెడ్డి పులివెందుల డి. ఎస్. పి ముందు విచారణకు హాజరయ్యారు. గత వైకాపా ప్రభుత్వంలో టిడిపి నాయకులు లక్ష్యంగా తాడేపల్లి ఐకాన్ బిల్డింగే కేంద్రంగా 130 మంది కన్వీనర్లతో పోస్టులు పెట్టించి నట్లు పోలీసులకు విద్యార్థులు అందాయి. చంద్రబాబు కుటుంబ సభ్యులతో పాటు వైఎస్ షర్మిల,వైఎస్ సునీత,వైఎస్ విజయమ్మలపై కూడా అసభ్యకరమైన పోస్టులు పెట్టించినట్లు పోలీసుల పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ మేరకు డీఎస్పీ కార్యాలయంలో సజ్జల భార్గవరెడ్డిని డీఎస్పీ మురళి నాయక్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉదయం నుంచి సాయంకాలం వరకు విచారణ చేపట్టారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమము



ప్రజాభూమి ప్రతినిధి,కడప : శనివారంఆఫీస్ నందు మూడవ విడత చివరి రోజున పోరుమామిళ్ల, కలసపాడు, ఖాజీపేట, దీ.కోడూరు, దీ.మట్టం, బద్వేల్, ముద్దనూరు మండలాలు సంబంధించిన సిబ్బందికి చివరి రోజు శిక్షణా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం రావు మాట్లాడుతూ.. రాబోవు కరువు నివారణ కోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐసిఆర్పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలినినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువును ఎదుర్కొందుకు పంటలు ప్లాన్ చేసుకొని సోయింగ్ చేయాలి అని సూచనలు ఇచ్చారు అలాగే జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వాం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విభాగంలో ఐసీఆర్పీలకు ఈ శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. అలాగే క్యాడర్ సొంత పొలాల స్టేటస్ అడిగి తీసుకోవడం జరిగినది. 365రోజులు భూమిని ఏవిధంగా పచ్చదనం తో కప్పి ఉంచాలి అని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో్గా భరత్ కుమార్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అవుతోందని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో గ్రామ స్థాయి పరిపాలనకు ప్రాధాన్యం పెరిగి, ప్రతి గ్రామ పంచాయతీకి స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహకారంతో స్థానిక స్వపరిపాలన వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామసభలు, పల్లె పండుగలు, స్వచ్ఛ రథాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికలపై అఘాయిత్యాలను అరికట్టండి- డీఎస్పీ పావని కి ఐద్వా వినతి



మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి :- మహిళలు, బాలికలపై వరుసగా జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని మదనపల్లె నూతన డీఎస్పీ పావని ని శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సభ్యులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు షాహినా, రెడ్డి ప్రసన్న, సభ్యులు రజియా డిఎస్పీని కలిసి పూల బొకే ఇచ్చి శాలువా తో ఘనంగా సత్కరించారు. బృందా కారత్ పుస్తకాన్ని (రీట నేర్చిన పాఠం) పరిచయం చేస్తూ, మహిళా సంఘం ఎలా, ఎప్పుడు ఏర్పడిందనే విషయాలను, ప్రతి నెల వచ్చే చైతన్య మాన్వి పుస్తక విశేషాలను వివరించి, డిఎస్పీ కి పుస్తకాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. మహి ళలు ఎదుర్కొంటున్న సమస్యలు,మద్యం, డ్రగ్స్, మాదకద్రవ్యాల అరికట్టాలని, మదనపల్లెలో మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చర్యలు తీసుకుని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు కే.పార్వతి, కే. సంధ్య, జి. భాను, జయ ప్రశాంతి పాల్గొన్నారు.

# రామట్లపల్లిలో వైభవంగా రూపుదిద్దుకుంటున్న శ్రీకృష్ణ ఆలయం

**-2018లో శంకుస్థావన రూ 1.80 కోట్ల వ్యయంతో 80% పనులు పూర్తి**

**-యువకుడు మేకల రామ్మోహన్ త్యాగం, భక్తుల ప్రశంసలు**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం రామట్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి ఆలయం వైభవంగా నిర్మాణమవుతోంది. 2018 నవంబర్ 18న శంకుస్థాపన జరిగిన ఈ ఆలయ నిర్మాణం ఎన్నో ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్పటికీ భక్తి శ్రద్ధలతో శరవేగంగా కొనసాగుతోంది. అంచనా వ్యయం రూ 1.80 కోట్లు కాగా, ప్రస్తుతం 80% నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మా ణానికి పూనుకున్న యువకుడు మేకల రామ్మోహన్ కృషి సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నాడు. సొంత ఆస్తులు సైతం అమ్మి, ప్రజల సహకారం, దాతల విరాళాలతో శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మిస్తు న్నారు. నిధుల కొరత, నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఎదురైనా పనులు ఆపలేదని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ తెలిపారు. "అంతా ఆ కృష్ణుడి దయ. భక్తుల సహకారంతోనే ఇది సాధ్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ దేవాలయం రామట్లపల్లి గ్రామానికే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఆలయం పూర్తయితే ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక వైభవం తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతిష్ఠా మహోత్సవాన్ని అంగరంగ వైభ వంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో జన్మాష్టమి , ఉట్ల పండుగ, ఏకాదశి వేడుకలను ఘనంగా జరు పుతామని వెల్లడించారు. మిగిలిన 20% నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు విరాళాలు అందించాల నుకుంటే "9704321311" ఈ నెంబర్ కి కాల్ చేసి సంప్రదించగలరని, రామ్మోహన్ తెలిపారు.



# ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



ప్రజాభూమి, ఒంటిమిట్ట: ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పి. వెంకటేశ్వర్లను శనివారం ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు చెందిన సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మికుల డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో నాయకులు సిఐను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. గతంలో రాజంపేట, కోడూరు, చిట్వేలి ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉందని, అదే స్ఫూర్తితో ఒంటిమిట్టలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు సిఐను గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, ఉన్నం కిరణ్ స్వామి, మౌలాలి, చలపాటి చంద్ర, రామ్మోహన్ నాయుడు, సుధా మురళి, ఆడిటర్ పుత్త శివానంద రాయల్, మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రెడ్డి సత్కరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

సిద్ధవటం మండలానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని మోహన్ రెడ్డి, పలువురు నాయకులు కలిశారు. దీంతో మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూపార్టీ కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, దానికి మోహన్ రెడ్డి ఎదుగుదలే నిదర్శనమని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవి వరకు ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, కాడే శ్రీనివాసులు నాయుడు, దారపునేని దశరథ రామానాయుడు, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రామిరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# నేడుజరగబోయే బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



ప్రజాభూమి,పులివెందుల

ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు 26వ తేదీన అనంతపురం లోని లలిత కళ పరిషత్తులో నిర్వహించనున్న బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలు నిలిచిపోయాయని, ఉపాధి అవకాశాలు తగ్గాయ ని, విద్య, సంక్షేమ రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆయన అన్నారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. ఎన్నికలకు ముందు బీసీలకు మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసింద న్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం గళమెత్తే వేదికగా ఈ బీసీ గళం సభ నిలవనుందని ఆయన తెలిపారు . జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో బీసీ వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి బిసి కార్యకర్త ఒక సైనికుడులా సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వజ్ర ప్రహర్‌లో భాగంగా మంగంపేటలో విస్తృత కార్డన్ - సెర్చ్ -- గంజాయి నిర్మూలనపై పోలీసుల కట్టుదిట్ట చర్యలు

ప్రజా భూమి ఓబులవారిపల్లి 25



వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ తిరుపతి జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగంపేట గ్రామంలోని 9వ మరియు 10వ వీధుల్లో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు, రేణిగుంట డిఎస్పీ వై. శ్రీనివాస్ రావు ఆదేశాల ప్రకారం, రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ సీఐ డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఒబులవారిపల్లి, పుల్లంపేట, రైల్వే కోడూరు పోలీస్ సిబ్బంది సమన్వయంతో పాల్గొన్నారు. ఒబులవారిపల్లి ఎస్సై పి. మహేష్, రైల్వే కోడూరు ఎస్సై ప్రసాద్ రెడ్డి, పుల్లంపేట ఎస్సై చిన్న రెడ్డప్ప , ఇతర సిబ్బంది కలిసి మంగంపేట పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గృహాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ మరియు వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీయడంతో పాటు సమాజంలో నేరాల పెరుగుదలకు కారణమవుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గంజాయి అమ్మకం, నిల్వ మరియు వినియోగం చట్టవిరుద్ధమని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని సూచించారు. ఇదే సమయంలో మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల నివారణపై కూడా ప్రజలకు అవగాహన కల్పించా రు. జిల్లాలో గంజాయి నిర్మూలనతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ఇలాంటి ఆపరేషన్లు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



# చెర్లపల్లి గ్రామంలో గ్రీన్ షాప్ ప్రారంభం - వ్యర్థాల మార్పిడి ద్వారా నిత్యావసర వస్తువులు అందించే వినూత్న పథకం

ప్రజా భూమి తిరుపతి రూరల్ 25



చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలోని చెర్లపల్లి గ్రామపంచాయతీలో పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రీన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గ్రీన్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, అక్కడ అందుబాటులో ఉన్న వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్‌లో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం అమలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ షాపుల ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. గ్రీన్ షాప్‌ల ద్వారా ప్రజలు తమ వద్ద ఉన్న పొడి వ్యర్థాలను (ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహం మొదలైనవి) తీసుకువచ్చి ఇవ్వవచ్చు. ఆ వ్యర్థాలను తూకం వేసి వాటి విలువను నిర్ధారించి, దానికి బదులుగా సరుకులు మరియు నిత్యావసర వస్తువులను అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు. ఈ విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు నిత్యావసర వస్తువులు అందేలా చేసే ద్వంద ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలంలోని ప్రధాన పంచాయతీలు అయిన అవిలాల, గాంధీ పురం, పద్మావతి పురం, శ్రీనివాసపురం, తిరుచానూరు ప్రాంతాల్లో కూడా గ్రీన్ షాపులు ఏర్పాటు చేయాలని డీపీఓ సుశీల దేవిని కోరినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి త్వరలోనే అమలు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాజులమండ్యంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్'తో నేరగాళ్ల గుండెల్లో వణుకు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. (రూరల్)



డ్రోన్లు, డాగ్ స్క్వాడ్‌లతో రంగంలోకి దిగిన పోలీసులు 27 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. నేర రహిత సమాజమే లక్ష్యం: ఎస్పీ సుబ్బరాయుడు ఐపీఎస్ . ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. జిల్లా ఎస్పీ లిసుబ్బరాయుడు ఐపీఎస్‌లి ఆదేశాల మేరకు, శనివారం తెల్లవారుజామున రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని గాజులమండ్యం, నీలసాని పేట ప్రాంతాల్లో పోలీసులు హఠాత్తుగా ' ఆపరేషన్ వజ్రప్రహార్ ' నిర్వహించారు. రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి నేతృత్వంలోని భారీ పోలీస్ బలగాలు ,మెరుపు తనిఖీల్లో పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతో డ్రోన్ల నిఘా: ఈ ఆపరేషన్‌లో పోలీసులు కేవలం క్షేత్రస్థాయిలోనే కాకుండా, అధునాతన డ్రోన్ కెమెరాల ద్వారా గగనతలం నుండి నీలి సానిపేటకాలనీలను జల్లెడ పట్టారు. అనుమానిత ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పోలీసుల వ్యూహాత్మక నిఘాతో అసాంఘిక శక్తులు తప్పించుకోలేని పరిస్థితి .

ప్రజల భద్రతేకె ప్రాధాన్యం: ఈ సందర్భంగా సీఐ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం తనిఖీ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజలతో మమేకమై వారిలో భద్రతా భావాన్ని పెంపొందించే ప్రయత్నమని తెలిపారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని లి27 ద్విచక్ర వాహనాలనులి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల వివరాలను సేకరించి, రికార్డులను పరిశీలించారు. కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 112 కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అనుమానస్పద 6 మంది వ్యక్తుల వేలిముద్రం సేకరించారు. ఈ సందర్భంగానేరగాళ్లకు కఠిన హెచ్చరికలు చేసిన పోలీసు యంత్రాంగం మాదకద్రవ్యాల విక్రయదారులు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని పోలీసులు హెచ్చరించారు. తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, అవసరమైతే పీడీ యాక్ట్, పి.ఐ.టి. ఎన్.డి.పి.ఎస్ వంటి కఠిన చట్టాల ద్వారా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతియుత జిల్లాగా తీర్చిదిద్దేందుకు 'ఆపరేషన్ వజ్రప్రహార్' నిరంతరం కొనసాగుతుందని ఎస్పీ కార్యాలయం వెల్లడించిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐ మంజునాథ రెడ్డి , ఎస్సై హరీష,భారీ సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి టీమ్ అవగాహనతో ముందుకు మహిళల భద్రత - విద్యార్థులు, గ్రామస్థుల్లో సైబర్ నేరాలపై చైతన్యం

ప్రజా భూమి తిరుపతి 25



మహిళల భద్రతతో పాటు సమాజంలో అవగాహన పెంపొందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి టీమ్ విస్తృత కార్యక్రమాలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి టీమ్ పోలీసులు, ఇతర అధికారులు కలిసి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, మహిళలు, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో తిరుచానూరులోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత, మంచి స్నేహితుల ఎంపిక, ఆరోగ్యం, పోషణ వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఉదాహరణలతో వివరించారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని పెంపొందించుకోవడం, తల్లిదండ్రులకు భారంగా మారకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో జరుగుతున్న మోసాలు, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్‌ల ద్వారా జరిగే నేరాలు, ఏఐ టెక్నాలజీ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై వివరించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక నేరాల నివారణపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 1930, 112, 1972 టోల్ ఫ్రీ నంబర్లు మరియు శక్తి యాప్ వినియోగంపై వివరించారు. ఇక నారాయణవనం ప్రాంతంలో మహిళలపై నేరాలు, డ్రగ్స్ మరియు సైబర్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు నేరాల నివారణలో జాగ్రత్తలు పాటించడం, అనుమానాస్పద సంఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే మండల స్థాయిలో అంగన్‌వాడీ టీచర్లతో కలిసి గ్రామ స్థాయిలో మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# ఏఐటీయుసి 18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## -ఏటియుసి రాష్ట్ర నాయకులు పిలుపు

ప్రజాభూమి సూళ్లూరుపేట 25



తిరుపతి పట్టణంలో జరుగుతున్న ఏఐటియుసి 18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గత 17వ రాష్ట్ర మహాసభ జరిగిన గుంటూరు నుండి బయలుదేరిన జీపు జాతకు సూళ్లూరుపేట పట్టణంలో ఘనస్వాగతం పలికారు. ఈ జీపు జాతను ఉద్దేశించి రాష్ట్ర నాయకులు అంజిబాబు, సిపిఐ సీనియర్ నాయకులు పార్థసారథి మాట్లాడుతూ ఈ దేశంలో స్వతంత్ర ఉద్యమంలో కార్మికులను ఏకతాటి మీదకు తెచ్చిన ఏఐటియుసి 106 సంవత్సరాలుగా కార్మిక సంక్షేమం కోసం పోరాటం చేస్తున్నదని కార్మికుల హక్కుల రక్షణ ధ్యేయంగా అనేక అనేక వీరోచిత పోరాటాలకు నాయకత్వం వహించి కార్మిక చట్టాల రూపకల్పనలో భాగస్వామ్యం కావడం ద్వారా అనేక కార్మిక సంక్షేమ చట్టాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నేడు దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు దేశ శ్రామిక రంగాన్ని ఉద్యమ బాటలో నడిపిస్తున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ఏకతాటిపై ఖండిస్తున్న నేపథ్యంలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు తిరుపతి పట్టణంలో జరుగునున్నయని ఈ మహాసభల జయప్రదం కోరుతూ కార్మికలోకం తరలిరావాలని కోరారు. గుంటూరు నుండి బయలుదేరిన జాత సూళ్లూరుపేటకు చేరిందని సూళ్లూరుపేటలో కార్మికులు ఆహ్వానం పలకడం సంతోషాదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు నాగేంద్రబాబు రమణయ్య బాలు లక్ష్మమ్మ బాలయ్య నాగరాజు బాబు పాళెయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతాదేవి జయంతి సందర్భంగా పుత్తూరులో ఉచిత మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి పుత్తూరు 25:

శ్రీరామచంద్రమూర్తి సతీమణి సీతాదేవి జయంతి సందర్భంగా తిరుపతి క్షత్రియ వివాహ పరిచయ వేదిక నూతన కమిటీ ఆధ్వర్యంలో పుత్తూరులో సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సుభాషిని ఆసుపత్రి సమీపంలో శనివారం మధ్యాహ్నం కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో స్థానికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ రాజు, క్షత్రియ వివాహ పరిచయ వేదిక చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్ రాజు పాల్గొన్నారు. అలాగే వశిష్ట, ధనంజయ గోత్ర పెద్దలు నడింపల్లి యువరాజు, కోనేటి రవిరాజు, క్షత్రియ పెద్దలు చంద్రశేఖర్ రాజు, బాలసుబ్రహ్మణ్యం రాజు, వైఎస్ రాజు, భాస్కర్ రాజు, నరసింహ రాజు, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# సిసి రోడ్లకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమిపూజ..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: (తిరుపతి)

నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని మూడు కాలనీల్లోని మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చేందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. శ్రీనివాస నగర్ లో 23 లక్షలా 20వేల రూపాయలతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు, డ్రెయిన్ కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మొదట భూమిపూజ చేశారు. అనంతరం పద్మావతి నగర్ లో 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. అలాగే పివి ప్రసాద్ నగర్ లో 27 లక్షలా 50వేలతో నిర్మంచనున్న రోడ్డుకు భూమి పూజ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నిర్వహించారు. పివి ప్రసాద్ నగర్ కు చెందిన స్థానికులు తమకు డ్రైనేజి కాలువ నిర్మించాక రోడ్డు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కోరారు. అధికారులతో చర్చించి డ్రైయినేజి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఖజానను ఖాళీ చేసి వెళ్ళారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. గత ప్రభుత్వం వదిలిపెట్టిన బిల్లులను చెల్లిస్తూ కొత్త పనులు ప్రతి డివిజన్ లో చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు 280 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ నరేష్, గంగమ్మగుడి పాలకమండలి సభ్యురాలు మధులత, టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ బిజి కృష్ణయాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి,వెంకటరత్నం, ఆదం సుధాకర్ రెడ్డి, సుధాకర్,వీరా, వూట్ల సురేంద్ర నాయుడు, భీమా, రమేష్ రెడ్డి, ఆళ్వార్ మురళీ, సుభాషిణి , శిరీషా, రామకృష్ణా,చరణ్ రాయల్, రమేష్ నాయుడు, వంశీ, తదితరలు పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం -- కోట మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరానికి సన్నాహాలు



ప్రజాభూమి కోట 25:

అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పదని ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. శనివారం కోట మండలం వెంకన్నపాలెం పంచాయతీ పరిధిలోని వీరారెడ్డి సత్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. చందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి పేరుతో ఈ ఫౌండేషన్ ఏర్పాటైంది. కార్యక్రమాన్ని వీరారెడ్డి సత్రం గ్రామానికి చెందిన మల్లి, వెంకట రమణయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. శిబిరంలో కోట రమేష్ ఐ కేర్ నేచర్ వైద్య నిపుణులు వి. రమేష్ ఆధ్వర్యంలో ఆధునిక కంప్యూటర్ సాంకేతికతతో కంటి పరీక్షలు నిర్వహించి, హాజరైన వారికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ, ఈనెల 26న ఆదివారం చెందోడు గ్రామంలోని ఫౌండేషన్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మే 10న వెంకటేశ్వరరావు--ఆదిలక్ష్మి వివాహ వార్షికోత్సవం సందర్భంగా 62వ వివాహ వార్షికోత్సవ వేడుకలతో పాటు "జాతీయ ఆదిదంపతుల పురస్కారాలు 2026"ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పురస్కారాలను నాలుగు విభాగాల్లో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, కంటి వైద్య నిపుణులు వి. రమేష్, మల్లి, వెంకటరమణయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపరాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు - తిరుచానూరులో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజా భూమి తిరుచానూరు 25



భారత ఉపరాష్ట్రపతి సీపీ.రాధాకృష్ణన్ ఈ నెల 27 మరియు 28 తేదీలలో తిరుపతి, తిరుమల పర్యటనకు రానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్నతాధికారులు విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. ఏర్పాట్ల పరిశీలన: జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, డీఆర్ఓ జి.నరసింహులు, ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులు కలిసి ఆలయ ప్రాంగణం, ప్రవేశ మార్గాలు మరియు వివిఐపి భద్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్, భద్రతా నియమాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. కాన్వాయ్ కదలికలు, భక్తులకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా పోలీస్, రెవెన్యూ, ఆలయ అధికారుల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులతో పాటు స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి ట్రస్టులకు రూ.30 లక్షల విరాళం..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :(తిరుపతి)

టిటిడికి చెందిన శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాల ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉంటున్న ఐటి సంస్థ యజమాని ససపు శ్రీనివాస్ ఈ విరాళాలను అందజేశారు.ఈ మేరకు డిడిలను టిటిడి ఈవో ఎం. రవిచంద్రకు శనివారం తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన చీఫ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ రావు, రైల్వే అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

ఆదివారం 26 ఏప్రిల్ 2026

# క్షత్రియ వివాహ పరిచయ వేదిక అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ శ్రీధర్ రాజు డాక్టర్ రవి రాజు

## - కోశాధికారిగా గోపిరాజు - వెల్లడించిన చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు

ప్రజాభూమి తిరుపతి 25



తిరుపతి జిల్లా క్షత్రియ వివాహ పరిచయ వేదిక అధ్యక్ష కార్యదర్శులుగా పుత్తూరు కు చెందిన ప్రముఖ డాక్టర్లు శ్రీధర్ రాజు, డాక్టర్ రవి రాజులను నూతనంగా నియమించినట్లు క్షత్రియ వివాహ పరిచయ వేదిక చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు వెల్లడించారు. శనివారం పుత్తూరులోని సుభాషిని ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్షత్రియ రాజులలో ఉన్న గోత్రాలకు సంబంధించి క్షత్రియ పెద్దలను నియమించి వారి ద్వారా వివాహ బంధాలను పెంపొందించి పెళ్లిళ్ల హిందూ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.క్షత్రియ వశిష్ట, ధనంజయ గోత్ర పెద్దలుగా యువరాజు, కోనేటిరవి రాజు లను నియమించారు.నూతనంగా పుత్తూరులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి నియమ నిబంధనలతో బైలాను రూపొందించి పెద్దల సమక్షంలో వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నేరుగా ముఖాముఖి ద్వారా చర్చించి వివాహాలు జరిగేలా సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కోశాధికారిగా జగదాభి గోపిరాజు ను నియమించినట్లు ప్రకటించారు. పూర్తి బాడీని నియమించి సొసైటీ యాక్ట్ మేరకు రిజిస్ట్రేషన్ జరిపి కార్యకలాపాలను త్వరలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో వీరితోపాటుడాక్టర్ శుభాషిణి, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సహాయ కార్యదర్శి, శ్రీ కామధేను గో సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, క్షత్రియ పెద్దలు యువరాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ అధ్యక్ష కార్యదర్శులు కోనేటి రవిరాజు, చంద్రశేఖర్ రాజు, అఖిల భారత క్షత్రియ మహాసభ యూత్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం రాజు,ఆర్గ నైసింగ్ కార్యదర్శి చంద్రబాబు,ఆనందరాజు, వై ఎస్ రాజు, భాస్కర్ రాజు,నరసింహ రాజు.ప్రభాకర్ రాజు తదితర క్షత్రియులు పాల్గొన్నారు

# క్రైస్తవులు పైన జరుగుతున్న దౌర్జన్యాలు ఆపండి- క్రైస్తవ సంఘాలు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్ సుందర్ రాజు మాట్లాడుతూ ప్రియులైన దేవుని ప్రజలు భారతదేశంలో ఉన్న దళిత క్రైస్తవ కుటుంబాలకు తెలియజేయునది ఏమనగా ఒక దారుణమైన అశుభవార్త గ్రహించగలరు అని మనవి చేస్తున్నాము. అందులో ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే మనకు స్వాతంత్రం వచ్చిన తేదీ మనందరికీ తెలుసు స్వాతంత్రం వచ్చిన మూడు సంవత్సరముల కాలంలోనే క్రైస్తవులైన ఎస్సీ వర్గానికి చెందిన వారి మీద ఒక దారుణమైన హింసకాండ మొదలైంది అదేమిటంటే 1950 సంవత్సరంలో మన ప్రధాన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రవేశపెట్టిన ఒక వివక్షతో నిండిన అంశము మీరందరూ గ్రహించండి అప్పటికి క్రైస్తవ భారత దేశంలో విరివిగా పరుగులు తీస్తున్న సమయం అది. అట్టి భక్తికి అడ్డుకట్ట వేయడానికి బీసీసీ అనే బ్యాక్ వర్డ్ క్రిస్టియన్ గా పరిగణలోకి తేవడం జరిగింది దాని భావము ఏమిటంటే దళితులైన మీరు ఇది మొదలుకొని ఆ మతావలంభనలో ప్రవేశించినందున దళిత కులానికి రావలసిన రాయితీలను రాజ్యాంగం ప్రవేశపెట్టిన వాటిని ఇది మొదలుకొని మీకు రాకుండా నిలిపివేబడుతున్నాయి. క్రైస్తవ. మతానికి ఏమైతే రావలసి ఉన్నదో ఆ మతపరమైన వాటినే మీకు ఇంకా ప్రవేశపెడతాం మీకు కేటాయించుచున్నాము. ఇలాంటి వివక్షతో నిండిన ప్రయోగాలు ఒక దళిత కులస్థుల మీద మాత్రమే ఆ నాడు ప్రయోగించడం జరిగింది. నేటికీ దళితులైన క్రైస్తవులు కుల పరమైనవి మరియు మత్తపారమైనవి కోల్పోవడం జరిగింది. అందుకని నేటికీ స్వాతంత్రం రాని వారు ఎవరైనా ఉన్నారు అంటే వారు దళితులేనని గ్రహించండి. మరలా అదే స్వాతంత్రం మనం కలిగి ఉండాలి అంటే ఏ రాష్ట్రపతి ద్వారా అయితే దళితులకు ఈ అన్యాయం జరిగిందో అదే స్ధానములో ఉన్న రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము చొరవ తీసుకొని న్యాయం చేస్తే దళితులమైన మనము ధన్యులమే అవుతాము దీని కొరకు మా విన్నపము ఏమిటి అంటే మూడు విషయాలను మనం తెలియపరచవలసియుంది అవి ఏవి అనగా తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాక భారతదేశంలో ఉన్న దళిత క్రైస్తవులు అందరూ అటు అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలు లకు పార్లిమెంట్ వెళ్లే ఎంపీ లకును ప్రతి రాష్ట్రములో ఉన్న ముఖ్యమంత్రులకును మన గోడు వినిపించుట కొరకు మీరు అందరూ ఏకము కావాలని కోరుచు 27-04-2026 సాయంత్రం మూడు గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియ చేస్తూ ఈ పోరాట పటిమను కొనసాగించడానికి దళితులు దళిత క్రైస్తవులు అందరూ సహకరించగలరు అని మీకు విన్న వించుచున్నాము. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పాస్టర్ తదితరులు పాల్గొన్నారు

# ఆదిశంకరలో ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ఆదిశంకర డీమ్ టూ బి యూనివర్సిటీ మరియు నాంది ఫౌండేషన్ సంయుక్తంగా ఎ× సెమెస్టర్ గర్ల్ స్టూడెంట్స్ కోసం ఉచిత 6-రోజుల ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం మహిళా సాధికారత మరియు ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రధానమైన చర్యగా నిలిచింది.

శిక్షణ కార్యక్రమం వివరాలు: ఈ శిక్షణ నిర్వహించబడింది. ఎంప్లాయబిలిటీ స్కిల్స్ ను అభివృద్ధి చేసే ఈ కార్యక్రమంలో 419ం గర్ల్ స్టూడెంట్స్ పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో వెర్బల్ నైపుణ్యాలు మరియు అప్టిట్యూడ్ నైపుణ్యాలు పై ప్రత్యేకంగా దృష్టి సారించడమే కాకుండా, ప్లేస్‌మెంట్ సిద్ధత మరియు ఉద్యోగ సంబంధిత నైపుణ్యాల అభివృద్ధి పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు పాఠ్యాంశాలలో వ్యక్తిత్వాభివృద్ధి, సంభాషణ నైపుణ్యాలు, సమర్థవంతమైన అప్టిట్యూడ్ ప్రాక్టీసెస్ వంటి ముఖ్యమైన అంశాలను నేర్చుకున్నారు. ఈ విషయాలపై శిక్షణ ద్వారా విద్యార్థులు ఇన్ఫోసిస్, ఐబీఎం, అమెజాన్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రముఖ కంపెనీల ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయబడారు.

శిక్షణలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు: ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించడానికి ఆడిసంకర డీమ్ టూ బి యూనివర్సిటీ మరియు నాంది ఫౌండేషన్ భాగస్వామ్యంగా పనిచేశారు. ముఖ్యంగా రాజయ్య గారు -- రిజిస్ట్రార్, డా. వెనుమాధవ్ -- డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ ఢ ఐస్యూబీ, డీన్ ఈఅండీ ధనంజయ, ట్రైనింగ్ ఢ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. ఆర్చన మరియు డీన్‌లు, హెచ్.ఓ. డీలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై, విద్యార్థులకు కావలసిన మద్దతు అందించారు.

ఈ కార్యక్రమంలో, గర్ల్ విద్యార్థుల వ్యావహారిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ను ఉద్యోగ నైపుణ్యాలు గా మార్చడం, నైపుణ్య ఆధారిత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.

శిక్షణ పట్ల విద్యార్థుల స్పందన: ఈ శిక్షణ ద్వారా, అన్ని విభాగాల నుండి మహిళా విద్యార్థులు మంచి స్పందన ఇచ్చారు. సంఘ సంభాషణ మరియు అప్టిట్యూడ్ ప్రాక్టీసులకు సంబంధించిన పనులపై వారికి విశేష అభిప్రాయాలు తెలియజేశారు. ఈ శిక్షణ వారికి వారి కెరీర్‌లో ముందుకు పోవడంలో కీలకమైన దారి చూపిస్తుంది.

కార్యక్రమం ఉద్దేశ్యం: ఈ శిక్షణ కార్యక్రమం మహిళా విద్యార్థులకు నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ప్రపంచవ్యాప్త ఉద్యోగ అవకాశాలను అందించడానికి, ఇతర యువత కోసం దారితీసే ఊతుగా రూపొందించబడింది.

ఈ శిక్షణపై సారాంశం: ఈ శిక్షణ కార్యక్రమం ఉద్యోగ నైపుణ్యాలను పెంచడానికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు నమ్మకాన్ని అందించడంలో కీలక అడుగులు వేయడంలో సహాయపడింది.

## నిరుపేద కుటుంబ భూమి ఆక్రమణపై ఫిర్యాదు - న్యాయం కోసం జనసేన నేత హామీ.

ప్రజా భూమి గంగాధర నెల్లూరు 25



గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామపంచాయతీ పరిధిలోని కొల్లాగుంట ఏఏ డబ్ల్యు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ జయమ్మ కుటుంబం భూమి ఆక్రమణకు గురై గత ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు వెలువడ్డాయి.జయమ్మ భర్త దేశయ్య, కుమారులు కృష్ణయ్య, పెరుమాళ్, కుమార్తె జ్యోతి కుటుంబంతో కలిసి జీవిస్తున్నారు. 1998లో సి.ఎస్.ఐ కాంపౌండ్ పరిధిలో జయమ్మకు చెందిన సుమారు 0.38 సెంట్ల భూమిని సికాయ పట్టెడ గ్రామానికి చెందిన సుంకర ముని కృష్ణయ్య సర్వే నంబర్లు మారుస్తానని చెప్పి సంతకాలు తీసుకుని ఆక్రమించుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ భూమిపై వివాదం కొనసాగుతుండగా, కుటుంబాన్ని నిరంతరం వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు వాపోతున్నారు.ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఇబ్బంది పెట్టే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. జయమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్తానని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయపోరాటంలో కూడా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.నిరుపేదల భూములను అక్రమంగా ఆక్రమించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## అర్ధమాలలో కత్తి దాడి ఘటన -- బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్, పార్టీ నేతలపై అసంతృప్తి

ప్రజా భూమి పెళ్లకూరు 25



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం అర్ధమాల గ్రామంలో శంకరయ్య అనే వ్యక్తిపై కత్తితో దాడి జరిగిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో గాయపడిన శంకరయ్యకు వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. సంఘటనపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఘటనపై యాగాని బెన్నీ స్పందిస్తూ, పెళ్లకూరు మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయం సులూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. తాము టిడిపి పార్టీలో సీనియర్ నాయకులమని, బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నెలల విజయశ్రీని కోరారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పూర్తి మద్దతు ప్రకటించిన నాయకులు, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాగాని బెన్నీ, చింతా అనిల్, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



సిఎంఆర్ ఎఫ్ లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం మధ్యాహ్నం చెక్కులు పంపిణీ చేశారు. ఏడు మంది లబ్దిదారులకు 7,72,601 రూపాయలు ఆయన అందించారు. చెక్కులు అందుకున్న వారిలో మధురానగర్ కు చెందిన వెంకటేష్ కు 50 వేల 541 రూపాయలు, ఎఎంవి లత కు 37వేల 205 రూపాయలు, కుసుమ కు 2 లక్షల రూపాయలు, సుష్మిత కు 1లక్షా ఏడు వేల రూపాయలు, శంకర్ కాలనీకి చెందిన సుధాకర్ నాయుడుకు 35 వేల రూపాయలు, జీవకోన రాజీవ్ నగర్ కు చెందిన జె. బాజీకి నలభై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వారికి అందించారు. పేదల వైద్యంకు అయ్యే ఖర్చులో కొంత ప్రభుత్వం చెల్లించి ఆదుకుంటున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేదల సంక్షేమానికి దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వని ప్రాధాన్యత రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు పొనగంటి భాస్కర్, జనసేన నాయకులు రాజా రెడ్డి, అంకాలమ్మ గుడి పాలకమండలి ఛైర్మన్ కొండా రాజ్ మోహన్,సుధాకర్, కెఎంకే లోకేష్, జీవన్, రాజేష్ ఆచ్చారి, కొండా సానె శ్రీనివాస్, రమేష్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, వీర, శ్రావణ్, సాయిదేవ్ యాదవ్, మణి పాల్గొన్నారు.

## నైనారు కండ్రిగలో అర్ధరాత్రి దాడి కలకలం -- ఇంటిపై దుండగుల దాడి, నగదు--బంగారం దోపిడి ఆరోపణలు.

ప్రజాభూమి నైనారు కండ్రిగ 25



తిరుపతి జిల్లా నారాయణవనం మండలం నైనారు కండ్రిగ గ్రామంలో కలకలం రేపిన ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన ప్రమీల (భర్త నటరాజ రెడ్డి) నివాస గృహంపై కొంతమంది వ్యక్తులు దాడి చేసి, ఇంటి సామాన్లను బయటకు విసిరేసి, నగదు, బంగారం మరియు ముఖ్యమైన పత్రాలు దోచుకెళ్లినట్లు బాధితురాలు ఆరోపించారు. గత 30 సంవత్సరాలుగా అదే ఇంట్లో నివాసం ఉంటున్న తమ కుటుంబంపై శనివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో సత్యవేలు



రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిశాంత్ అనే వ్యక్తులు సుమారు 15 మంది గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి అకస్మాత్తుగా దాడి చేశారని ప్రమీల తెలిపారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంటిలోకి చొరబడి సామాన్లను బయటకు పడేసి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారని వాపోయారు. ఇంటిలో ఉన్న నగదు, బంగారం, ఇంటి పత్రాలు, భూమి సంబంధిత డాక్యుమెంట్లను కూడా తీసుకెళ్లినట్లు ఆరోపించారు. ఇదే సమయంలో అరుణ్ కుమార్ అనే వ్యక్తి విద్యుత్ సరఫరాను నిలిపివేసి, వైర్లు కట్ చేసి, మీటర్‌ను తీసుకెళ్లాడని పేర్కొన్నారు. ఈ చర్యలతో కుటుంబం తీవ్ర భయాందోళనకు గురైందని తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## తిరుపతిలో డ్రైనేజీ ఆధునీకరణ పనులతో పలు రాష్ట్రాలకు వెళ్లే రైళ్లకు పాక్షిక రద్దు, మార్గమార్పులు -స్టేషన్ డైరెక్టర్ కుప్పాలా సత్యనారాయణ

ప్రజా భూమి తిరుపతి 25

తిరుపతి యార్డ్ పరిధిలో డ్రైనేజీ ఆధునీకరణ పనులలో భాగంగా పాత పైపుల స్థానంలో బాక్స్ రకం డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనుల నిమిత్తం ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు 6 రోజుల పాటు, ప్రతి రోజు 6 గంటల బ్లాక్ అమలు చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ కారణంగా తిరుపతి -- కాట్పాడి, తిరుపతి -- విల్లుపురం, తిరుపతి -- కోయంబత్తూరు, తిరుపతి -- రామేశ్వరం, తిరుపతి -- చెన్నై, తిరుపతి -- భువనేశ్వర్ మార్గాల్లో నడిచే పలు రైళ్లు పాక్షికంగా రద్దు చేయబడనున్నాయి. అదేవిధంగా మన్నార్గుడి -- తిరుపతి, కొల్లం -తిరుపతి, తిరుపతి- మన్నార్గుడి, తిరుపతి -- కొల్లం వంటి రైళ్లకు కూడా తాత్కాలిక మార్పులు ఉంటాయి. తిరుపతి -- మైసూరు ఎక్స్‌ప్రెస్, తిరుపతి -- కాచిగూడ రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కొంత సమయం ఆలస్యంగా నడపబడతాయి. మరోవైపు హజ్రత్ నిజాముద్దీన్- ఎర్నాకులం మంగల ఎక్స్‌ప్రెస్, హజ్రత్ నిజాముద్దీన్- తిరువనంతపురం రాజధాని ఎక్స్‌ప్రెస్, నాగర్‌కోయిల్- షాలిమార్ ఎక్స్‌ప్రెస్, తిరునెల్వేలి- కత్రా హిమగిరి ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హతియా ఎక్స్‌ప్రెస్ వంటి దూర ప్రయాణ రైళ్లు దారి మళ్లింపుతో నడపబడనున్నాయి. ఈ మార్పుల కారణంగా కొన్ని రైళ్లు చిత్తూరు, చంద్రగిరి, తిరుపతి, తిరుచానూరు స్టేషన్లలో ఆగకుండా నడుస్తాయి. ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకుండా తమ ప్రయాణ సమయాలు, రైలు మార్గమార్పులు, రద్దు వివరాలను ముందుగానే పరిశీలించుకోవాలని రైల్వే శాఖ విజ్ఞప్తి చేస్తుందని స్టేషన్ డైరెక్టర్ శ్రీ కుప్పాల సత్యనారాయణ తెలిపారు.

## ఉపరాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్ట భద్రత -- రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌లో సమీక్ష

ప్రజాభూమి రేణిగుంట 25



గౌరవ భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తిరుపతి--తిరుమల పర్యటన (ఏప్రిల్ 27, 28) నేపథ్యంలో జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌లో అడ్వాన్స్ సెక్యూరిటీ లియాజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులు మరియు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, అత్యవసర సేవలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి తిరుచానూరు, తిరుమల వరకు నిర్వహించి భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎటువంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీ సూచించారు.

## వేసవి సెలవుల్లోనూ తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

ప్రజా భూమి తిరుపతి 25



తిరుపతి జిల్లాలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, వేసవి సెలవుల్లోనూ తరగతులు నిర్వహించడాన్ని NSUI తిరుపతి జిల్లా అధ్యక్షులు శివబాలాజీ తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం అధికారికంగా ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు సెలవులు ప్రకటించినప్పటికీ, కొన్ని యాజమాన్యాలు కేవలం ఫీజుల దోపిడీ కోసమే విద్యార్థులను హాస్టళ్లలో ఉంచి విద్యాసంస్థలను నడుపుతున్నాయని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సెలవులు ప్రకటించినా, కార్పొరేట్ శక్తులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. ఫీజుల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి సంస్థలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించాలి. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలు, స్కూళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాటి గుర్తింపును రద్దు చేయాలని" డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖాధికారి రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ ఎడ్యుకేషన్ లు తక్షణమే తనిఖీలు చేపట్టి, సెలవుల్లో నడుస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## చేప చర్మంతో కాలిన గాయాలకు చికిత్స - తిరుపతిలో వినూత్న పరిశోధన.

ప్రజాభూమి తిరుపతి 25

కాలిన గాయాలతో బాధపడే రోగులకు తక్కువ ఖర్చుతో, నొప్పి లేకుండా చికిత్స అందించే దిశగా తిరుపతిలోని ప్రముఖ విద్యాసంస్థలు వినూత్న పరిశోధనలు చేపట్టాయి. ఎస్వీ మెడికల్ కాలేజీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపట్టిన ఈ పరిశోధనల్లో చేప చర్మాన్ని ఉపయోగించి కాలిన గాయాలను నయం చేసే విధానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. సాధారణంగా కాలిన గాయాలకు ఉపయోగించే స్కిన్ గ్రాఫ్టింగ్ ప్రక్రియ ఖరీదైనదిగా, నొప్పితో కూడుకున్నదిగా ఉండగా, దీనికి ప్రత్యామ్నాయంగా దేశవాళీ చేపల చర్మాన్ని వినియోగించే పద్ధతిపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలకు రుయా ఆసుపత్రికి చెందిన సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రోజా రమణి నేతృత్వం వహిస్తున్నారు. పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగానికి చెందిన డాక్టర్ ఎ. విద్యావతి చేప చర్మాన్ని శుద్ధి చేసి చూర్ణ రూపంలో తయారు చేసి గాయాలపై ఉపయోగించే విధంగా రూపొందించారు. వెటర్నరీ వర్సిటీకి చెందిన డాక్టర్ ఆర్.యు. సురేష్ సహకారంతో ప్రస్తుతం ఈ ప్రయోగాలు ఎలుకలపై కొనసాగుతున్నాయి. ఇవి విజయవంతమైతే రుయా ఆసుపత్రిలో మనుషులపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహించనున్నారు. ఈ పరిశోధనలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఐసీఎంఆర్ న్యూఢిల్లీ ఈ పరిశోధనలను పరిశీలించి ఉత్తమంగా ఆమోదించగా, నోడల్ అధికారి డాక్టర్ ఏ.ఎస్. కిరీటి ఆధ్వర్యంలోని మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ పూర్తి అనుమతులు మంజూరు చేసింది. 'వన్ హెల్త్' కార్యక్రమంలో భాగంగా ఈ వినూత్న చికిత్సా విధానంపై పురోగతి సాధిస్తున్నట్లు డాక్టర్ రోజా రమణి తెలిపారు. ఈ పరిశోధనలకు సహకరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవిప్రభు, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్, మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమ, ఆరోగ్య వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులకు పరిశోధక బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ పరిశోధనలు విజయవంతమైతే తక్కువ ఖర్చుతో, నొప్పి లేకుండా చర్మ పునరుద్ధరణ సాధ్యమై, భవిష్యత్తులో కాలిన గాయాల చికిత్సలో తిరుపతి



# జలధార - జల హారతితో.. గిరిజనం గుండెల్లో సంబరం

- పుత్తూరు మండలంలో పరుగులు పెడుతున్న జల సంరక్షణ పనులు
- 300 ఎకరాల గిరిజన భూములకు సాగు భరోసా
- ఉపాధి హామీతో రోజుకు రూ.300 /- గిరిజనుల కళ్ళల్లో ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసి, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి భద్రతను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలధార -- జలహారతి పథకం తిరుపతి జిల్లాలో ఫలితాలను చూపుతోంది. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్వామా, ఇరిగేషన్ శాఖల సమన్వయశీతో చేపట్టిన పూడికతీత పనులు, కాలువల పునరుద్ధరణ, చెరువుల శుభ్రత వంటి కార్యక్రమాలు నీటి వనరులకు మళ్లీ జీవం పోస్తున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాల్లో సాగునీటి లభ్యత పెరిగి, రైతుల జీవనోపాధికి కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.





### విస్తృత స్థాయిలో నీటి సంరక్షణ పనులు

పుత్తూరు మండల పరిధిలో రూ.55 లక్షల వ్యయంతో 24 ఫీడర్ చానెల్ పనులను చేపట్టడం ద్వారా 2919.54 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. పుత్తూరు మండలం గోపాలకృష్ణాపురం పంచాయితీలో రూ. 3.50 లక్షల వ్యయంతో బొరుకుల కాలువ ఫీడర్ కాలువ పూడికతీత పనులు గత వారం రోజులుగా జరుగుతోంది. 1500 మీటర్ల పొడవు, 3.5 మీటర్ల వెడల్పుతో పైడిపల్లి చెరువు నుంచి మామిడి గుంట వరకు కాలువ పూడికతీత పనులు జరుగుతున్నాయి. అటవీ ప్రాంతం లో కురిసే వర్షాన్ని వృధా పోనీకుండా ఈ కాలువ ద్వారా పైడిపల్లి చెరువుకు మళ్లిస్తున్నారు. ఈ చెరువు క్రింద 20 బోర్లు, 5 బావులు రీచార్జి కాబడుతుంది. తద్వారా ఈ ప్రాంత పరిధిలోని గిరిజన కుటుంబాలకు చెందిన 300 ఎకరాలు సాగులోకి వస్తుంది. ఈ చెరువుతో పాటు తొరూరు, నెడనూరు చెరువులకు కూడా నీరు చేరుతుంది.

### ఉపాధి -- ఆదాయం కల్పిస్తున్న పథకం

ఈ పనులను గోపాలకృష్ణాపురం పంచాయితీలోని 80 మంది గిరిజన ఉపాధి హామీ వేతనదారులు గత సోమవారం నుండి కాలువ పనులు చేపడుతూ రోజుకు రూ. మూడు వందల రూపాయలు పొందుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న గోపాలకృష్ణాపురం ఎస్.టి కాలనీకి చెందిన వెంకటమ్మ మాట్లాడుతూ.... ఉపాధి హామీ క్రింద చేపడుతున్న జల ధార -- జల హారతి పనులు మాకెంతో ఉపయోగ పడుతోంది. ఈ పనుల ద్వారా ఆదాయం కలుగుతోంది. అడవిలో పడిన వర్షపు నీరు వృథా కాకుండా చేసేందుకు ఈ కాలువ పని చేయడం ద్వారా నీటిని చెరువులోకి వెళ్ళేలా చేస్తే మా పైర్లు పండడానికి మరియు మాకు ఆదాయం కూడా కలుగుతోంది. ఈ చెరువు నీటిని ఉపయోగించడం ద్వారా మామిడి, వరి, రాగి, సజ్జ, జొన్న లాంటి పంటలు పండించుకోనున్నాం. గోపాలకృష్ణాపురం ఎస్.టి కాలనీకి చెందిన మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ....కాలువ పూడికతీత పనులు చేయడానికి వచ్చానని అడవిలో కురిసే వర్షపు నీరు ఈ కాలువ ద్వారా పైడిపల్లి చెరువుకు చేరుతుందన్నారు. ఈ కాలువ పూడికతీత పనులు చేయడం వల్ల మా బోర్లు, బావుల్లో నీటి మట్టం పెరిగి పంటలు కూడా బాగా పండి ఆదాయం కలుగుతుందన్నారు. జల ధార -- జల హారతి ద్వారా చేపట్టే పనులు మాకెంతో ఉపయోగపడటమే కాకుండా మాకు జీవన భృతిని కూడా అందిస్తోంది. జిల్లాలో చేపట్టిన జలధార -- జల హారతి పథకం గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలను తగ్గించి, రైతులకు ఆశాకిరణంగా మారనుంది. నీటి సంరక్షణతో పాటు ఉపాధి, వ్యవసాయాభివృద్ధి సాధిస్తూ ఇది ఒక విజయవంతమైన కార్యక్రమంగా నిలుస్తోంది.

## మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం - చెన్నూరు వైద్య ఆరోగ్య శాఖ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండలం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. జ్యోతి గారి ఆదేశాల మేరకు సిబ్బంది భారీ అవగాహన ర్యాలీ మరియు సదస్సును చేపట్టారు.



కార్యక్రమ ముఖ్యాంశాలు: చైతన్య నినాదాలు: “మలేరియా అంతం – మన అందరి పంతం” అనే నినాదంతో సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్య పరిచారు.

ముందస్తు జాగ్రత్తలు: దోమల వల్ల కలిగే అనర్థాలను, నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. దేశం నుండి మలేరియాను పూర్తిగా పారద్రోలడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

వైద్య సేవలు: జ్వరం, చలి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచించారు.

పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది: ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. లీలకృష్ణ మరియు డాక్టర్ ఎస్.కె. సల్మా పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు కింది వారు పాల్గొన్నారు:

సూపర్‌వైజర్లు: వరప్రసాద్ ఎం పి హెచ్ ఈ ఓ, ఎన్. అరుణ.

హెల్త్ అసిస్టెంట్లు: గడ్డం నాగేశ్వరరెడ్డి, ఎం.ఎస్.కె. నూర్ మొహమ్మదీన్.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ ప్రియాంక

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్.

శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎల్లంపల్లి గిరిజన కాలనీలో శనివారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ శాంతి దుర్గ సూచన మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలు నష్టాలు పై కిషోర్ బాలికలకు తల్లిదండ్రులకు ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రియాంక మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలు 21 సంవత్సరంలోపు అబ్బాయిలు మైనర్లు తెలిసి తెలియక ఎవరైనా ప్రోత్సహించిన వివాహం చేసుకుంటే చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు ప్రోత్సహించిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని తెలిపారు బాల్యవాహాలను నిర్మూలన బాలికల విద్య ఆరోగ్యం మరియు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వేసవిలో సెలవుల్లో బాలికలు, కిషోర్ బాలికలు పోటీ పరీక్షలకు తయారు కావడం కంప్యూటర్ టైలరింగ్ బ్యూటిషన్ కోర్సుల్లో వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశం పొంది ప్రావీణ్యత సాధించాలని కోరారు భవిష్యత్తు చక్కటి ప్రణాళికతో రూపొందించుకోవాలని వారికి సూచించారు ప్రగతి సంస్థ కో కన్వీనర్ రామచంద్ర అంగన్వాడీ టీచర్ పోలమ్మ గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పంచాయతీ పరిపాలన ప్రత్యేక అధికారులదే - ఇన్‌చార్జ్‌ల జోక్యంపై వాకాడు ప్రజల ఆందోళన

ప్రజాభూమి వాకాడు 25

వాకాడు మండలంలో గ్రామపంచాయతీల పరిపాలన చట్టబద్ధంగా ప్రత్యేక అధికారుల ఆధీనంలోనే కొనసాగాలని స్థానిక ప్రజలు స్పష్టం చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు బాధ్యతలు చేపట్టే వరకు గ్రామ పరిపాలనపై పూర్తి అధికారం ప్రత్యేక అధికారులకే ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన పంచాయతీ ఇన్‌చార్జ్‌లకు గ్రామ పరిపాలనలో ఎలాంటి చట్టబద్ధ అధికారం లేదని ప్రజలు పేర్కొన్నారు. అధికార పార్టీ మద్దతుతో లేదా ఇతర మార్గాల్లో పరిపాలనలో జోక్యం చేసుకోవడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. గ్రామాల్లో ‘ఇన్‌చార్జ్’ పేరుతో కొందరు వ్యక్తులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇది చట్టరీత్యా నేరంగా పరిగణించాల్సిన అంశమని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల ద్వారా ప్రజలే ఎన్నుకున్న సర్పంచులు, వార్డు సభ్యులకే రాజ్యాంగబద్ధమైన హక్కులు ఉంటాయని గుర్తుచేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీల నిధులను వినియోగించే అధికారం ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకే పరిమితమైందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పనితీరును సమీక్షించి, గ్రామాల్లో చట్టబద్ధ పరిపాలన కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని వాకాడు మండల అభివృద్ధి అధికారిని ప్రజలు కోరుతున్నారు.




## సప్తె ఛానల్ పనులు పరిశీలించిన అడిషనల్ కమిషనర్ శివ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం లోని సి. రామాపురం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ కమిషనర్ శివ ప్రసాద్ శనివారం పరిశీలించారు. జలదార జల హారతి పథకంలో జరుగుతున్న సప్తె ఛానల్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులపై కూలీలకు పలు సూచనలు ఇచ్చారు. మస్టర్ల పేర్లను అడిగి తెలుసుకున్నారు. బినామీ పేర్ల పెట్టుకోకుండా ప్రభుత్వం కూలీల ముఖచిత్రాన్ని రూపొందించిందని తెలిపారు. ప్రతిరోజు రెండుసార్లు ముఖచిత్రాలను వేయాలన్నారు. వేసవికాలం కావడంతో ఉదయం 6 గంటలకు పనులకు వచ్చి త్వరగా పనులు చేసి ఇంటికి తిరిగి వెళ్లాలని కూలీలకు సూచించారు. బకాయిలపై అడగగా మే మొదటి వారం లోపల పూర్తి బకాయిలు వారి వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట ప్రాజెక్ట్ డైరెక్టర్ మద్దిలేటి, ఏపీడి చిన్న రెడ్డప్ప, ఏపీవో సుజాత, ఎంపీడీవో పులిరాం సింగ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది - ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై నుండి అర్జీదారులకు న్యాయం చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యను విన్నారు. చిన్న చిన్న సమస్యలు త్వరితగతన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతా.... స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపుతాను అని తెలియజేశారు. మరికొన్ని సమస్యలను న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులు ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## రూ.108 కోట్ల ఆర్డీఎస్ఎస్ పనులు వేగం -- సెప్టెంబర్‌లోపు పూర్తి, నాణ్యమైన విద్యుత్ లక్ష్యం

ప్రజాభూమి మనుబోలు 25

సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.108 కోట్లతో చేపట్టిన ఆర్డీఎస్ఎస్ విద్యుత్ పనులను సెప్టెంబర్‌లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండలం లక్ష్మీనరసాపురంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా రూ.1 కోటితో పూర్తి చేసిన త్రీఫేస్ విద్యుత్ లైన్లు, రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. గ్రామంలో 3.5 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ లైన్, 183 స్తంభాలు, 6 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో ఇకపై విద్యుత్ కోతలు, వోల్టేజ్ సమస్యలు తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని, కేంద్ర--రాష్ట్ర భాగస్వామ్యంతో చేపట్టిన ఆర్డీఎస్ఎస్ పనులు గత ప్రభుత్వంలో నిధుల విడుదల లేక నిలిచిపోయాయని విమర్శించారు. గత పాలనలో పనులు తక్కువ, ప్రచారం ఎక్కువగా సాగిందని ఆరోపించారు. డ్రైనేజీ కాలువలు నిర్మాణంలో ప్రజాధనం వృథా అయ్యిందని, భారీ ఖర్చులు చేసినా పారుదల సక్రమంగా జరగలేదని పేర్కొన్నారు. అలాగే ఇరిగేషన్ పనుల పేరుతో భారీగా బిల్లులు దోచుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుమతులతోనే మైనింగ్ జరుగుతోందని, ప్రజాపయోగ పనులకు అవసరమైన గ్రావెల్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రాధాన్యతగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## ఉంజల్ సేవలో కళ్యాణ వెంకన్న

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలిసిన ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం నిత్య పూజ కార్యక్ర మాలు అనంతరం 10 గంటలకు స్వామి అమ్మ వార్లకు అర్చకులు పాలు, పెరుగు, నెయ్యి, కొబ్బరి నీళ్ళు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో సూమనహారంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించిన తర్వాత ఉంజల్ సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు శ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది,వాహన మోతగాళ్లు, భక్తులు పాల్గొన్నారు.



## షేక్ యాసిన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జూమ్లేష కుమారుడు షేక్ యాసిన్ ఆకస్మిక మృతి చెందారు వారి పార్థివ దేహానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలియజేసారు. నివాళులర్పించిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్,ఎత్తి రాజులు,మా భాష,కంట ఉదయ్ కుమార్,శ్రీవారి సురేష్,శివ కుమార్ యాదవ్, ఫజల్,అస్లాం, బావాజీ, ఫిరోజ్, సతీష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు





## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ బలోపేతం

### - హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

సైబర్ క్రైమ్స్, మహిళలపై నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలపై అవగాహన. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు మార్గదర్శనం. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘాను పెంచుతూ, ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్గ్ అపార్ట్‌మెంట్స్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు. నేటి కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనే విషయాలను స్పష్టం చేశారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలియజేస్తూ, భద్రతకు సంబంధించిన విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు కోరారు.





## మౌనికను అభినందించిన గాలి మురళినాయుడు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలోని గుండేలగుంట గ్రామానికి చెందిన వన్నెకాపు చెంచురెడ్డి, నాగమ్మ దంపతుల కుమార్తె వి.మౌనిక శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ జూనియర్ ఇంటర్ సీఈసీ గ్రూప్ నందు 500 మార్కులకు గాను 483 మార్కులు సంపాదించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళినాయుడు మౌనిక ను దుశ్యాలవతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నతనం నుంచి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించడం చాలా ఆనందకరమని ఆయన కొనియాడారు. ఉన్నతమైన కోర్సులు ఎన్నుకొని మంచి మార్కులు సాధించి మంచి ఉద్యోగం చేయాలని ఆయన ప్రోత్సహించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు,గ్రామానికి,మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన తెలిపారు.



## శివయ్య సేవలో ఎమ్మెల్యే కళా వెంకట్రావు కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి ఆలయం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి కిమిడి కళా వెంకట్రావు ఎమ్మెల్యే, చీపురుపల్లి – మాజీ టీటీడీ చైర్మన్ వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసినారు. ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి.ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రియల్ ఎస్టేట్ లావాదేవీలతోనే పెద్ద దస్తగిరి హత్య

- ఇది ముమ్మాటికి వైసిపి నాయకుల చేసిన కుట్ర
- కమలాపురం మాజీ ఎమ్మెల్యే, కడప డిప్యూటీ మేయర్ లు హత్యలు సూత్రధారులు
- వందల కోట్ల ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వైకాపా ముఖ్య నాయకుడు పెద్ద దస్తగిరి హత్య కేసులో కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు సూత్రధారులు అని, వందల కోట్ల ఆర్థిక లావాదేవీ లే హత్యకు కారణం అని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆరోపించారు.శనివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం కడప లోని రిమ్స్ సమీపంలో వైకాపా ముఖ్య నేత పెద్ద దస్తగిరి హత్య కావించడం జరిగిందన్నారు హత్య చేసిన వారు తమపై రాకుండా ఉండేందుకు రెండు గ్యాంగుల మధ్య ఘర్షణగా, గంజాయి బ్యాచ్ చేసిన హత్యగా సృష్టించడం జరిగింది అన్నారు. కమలాపురం మాజీ శాసన సభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి దస్తగిరిని హత్య చేయించారని ఆయన ఆరోపించారు. కార్యకర్తలు చనిపోతే పరామర్శించే జగన్మోహన్ రెడ్డి పులివెం దుల పర్యటనలో మూడు రోజులు ఉన్నప్పటికీ ఎందుకు పరామర్శించలేదు అని ఆయన ప్రశ్నించారు. పెద్ద దస్తగిరి, మాజీ ప్రజాపణిధులకు వందల కోట్ల భూ లావాదేవీలు ఉన్నట్లు విచారణ లో తేలింది అన్నారు. ఆర్థిక విభేదాలతోనే పెద్ద దస్తగిరిని హత్య వైకాపా నాయకులు హత్య చేయించారన్నారు. గతంలో ప్రభుత్వ భూములు ఆక్రమించి, పేదల భూములను ఆక్రమించుకొని అధికారుల అండదండలతో ఆన్లైన్లో ఎక్కించుకు న్నారన్నారు. 492 సర్వే నంబర్లు వెంచర్ వేసి, కాలువ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడంతో పాటు దళితుడైన పుల్లయ్య పేరు మీద ఉన్న భూమిని పెద్ద దస్తగిరి పుల్లయ్య పేరుతో మార్పించి వెంచర్ వేసి సెంటు 12 లక్షలతో విక్రయించడం జరిగిందన్నారు.పెద్ద దస్తగిరి వైఎస్ఆర్సిపి హయాం లో వచ్చిన లావాదేవీలు వల్ల మాజీ కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి కడప నగరంలో పెద్ద ఇల్లు నిర్మించి ఇచ్చాడని ఆయన తెలిపారు.పెద్ద దస్తగిరి ఇంటికి కూత వేట దూరంలోనే రవీంద్రనాథ్ రెడ్డి ఇల్లున్న వారి కుటుంబాన్ని పరామర్శించలేద న్నారు. పోలీసులు విచారణ చేపట్టి గంజాయి హత్య కాదు, మాజీ ప్రజాప్రతినిధుల చేసిన హత్య అని నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ హత్య ఎవరు చేశారో నీకు తేల్చాలని దస్తగిరి కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. ఈ హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. వైకాపా నాయకులే హత్యలు చేస్తారని మరల వేరే పై పరామర్శిస్తారు అన్నారు. కార్యకర్తలు చనిపోతే పరామర్శించాలని బాధ్యత రవీంద్రనాథ్ రెడ్డికి లేదా అని ఆయన ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్య సంబంధించిన పరంపరను పరిశీలిస్తే వైకాపా నాయకులు ఇంత దుర్మార్గపు చర్యలకు పాల్పడతారో అర్థం అవుతుందన్నారు. వైకాపా నాయకుల హత్యాపరంపర ఖండించాల్సిన బాధ్యత కడప జిల్లా ప్రజలకు ఉందన్నారు. కోట్లు విలువ చేసే వేల ఎకరాలు భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.పెద్ద దస్తగిరి ఇంట్లో సోదాలు నిర్వహించగా 200 కోట్లు రూపాయలు విలువ చేస్తే ఆస్తి పత్రాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలిందన్నా రు.పెద్ద దస్తగిరి హత్య ముమ్మాటికి వైసిపి నాయకుల చేసిన కుట్ర అని ఒప్పుకొని తీరాలని ఆయన డిమాండ్ చేశారు.

# చంద్రబాబుతోనే పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు

### -బీటెక్ రవిని విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదు -టిడిపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

సతీష్ రెడ్డి నీది నోరా లేక తాటి మట్ట అని, పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తెప్పించిన ఘనత సతీష్ రెడ్డి దే అని, సాష్టాంగ నమస్కారం తో పులివెందుల ప్రాంతం సస్యశ్యామలమైందని టిడిపి నాయకులు అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, లింగాల మండల టిడిపి ఇన్చార్జ్ విశ్వనాథ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,సారెడ్డి గంగాధర్ రెడ్డి, లు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ లింగాల మండలం లో కరువు వచ్చి బోర్లలో నీళ్లు ఎండ కాలిపోతున్న సమయం లో లింగాల మండలానికి కృష్ణా జిల్లాలో తీసుకు రావాలన్న తపనతో మూడు సంవత్సరాల ఆరు నెలలు గడ్డం పెంచి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళ్ల మీద పడి సాష్టాంగ నమస్కారం చేయడంతో నీ కోరిక నెరవేరిందని వారన్నారు. ఏదైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. అనంతరం నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా నాయకులు భూ తగాదా విషయంలో ఆర్టిసి బస్టాండ్ వద్ద వైకాపా పార్టీకి చెందిన నాయకుడే సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కొడితే టిడిపి నాయకులను ఆశ్రయించి వారితో పనులు చేయించుకున్నది మర్చిపోయారా అని వారన్నారు. 49 ఎకరాలు ప్రభుత్వ అభివృద్ధి సాగు చేసి బీటెక్ రవి వద్దకు టిడిపి నాయకులతో కలిసి ఆయన వచ్చి చెప్పుకున్నది వాస్తవం కాదా అని ఆయన అన్నారు. 10సంవత్సరాల తరబడి ఒకే ఇంట్లోనే జూదమాడించిన ఘనత మీ నాయకుడిదే అని అలా ఆడించలేదని వాళ్ళ గ్రామదేవుడు అంబక పల్లె ఆవుల స్వామి వద్ద ప్రమాణం చేయాలన్నారు. మేము ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నా రు. ఇలా పోతే ఇంకా ఎన్నో ఉన్నాయని ఏదైనా మాట్లాడేటప్పుడు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. అనంతరం అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా నాయకులకు బీటెక్ రవిని విమ ర్శించే నైతిక విలువలు లేవన్నారు. ఆ రామునికి లక్ష్మణుడు ఎలా తోడుగా ఉన్నారో ఈ రాముడు బీటెక్ రవికి ఇద్దరు లక్ష్మణులు తోడుగా ఉన్నారన్నారు. ఆయన మాట జవదాటే వారే కాదన్నారు. బీటెక్ రవి 15 లక్షలు కట్టేందుకు తల ప్రాణం తోకకు వచ్చింది అన్న మాటకు వాళ్ళ ఇంట్లో అన్నదమ్ముల విషయంలో ఘర్షణ జరిగిందన్నడం ఎంత మటుకు వాస్తవమన్నారు. వాళ్ల కుటుంబ సభ్యులు అంతా వచ్చి ప్రెస్ మీట్ ఇచ్చేందుకు సిద్ధమే అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి షర్మిల తో గాని సునీతతో గాని విజయమ్మతో గాని ఒక గ్రూప్ ఫోటో తీసి పెడితే చాలు అన్నారు. సొంత చెల్లెల్ని అవమానిస్తే చూస్తూ ఊరుకునే నాయకత్వం జగన్మోహన్ రెడ్డికి ఎందుకు అని ఆయన మండిపడ్డారు. అదే ప్లేస్ లో నేను ఉంటే మాట్లాడిన వారి నాలుక చీరేసి, తలలు తీసేవాడినని ఆయన అన్నారు. కుటుంబాన్ని కాపాడలేని నాయకుడు ప్రజలను ఎలా కాపాడగ లుగుతారని ఆయన ప్రశ్నించారు. వైయస్ కుటుంబం ఒక వేదికపై కనిపించలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వైకాపా నాయకులు ఏదైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. నోరు ఉంది కదా అని ఏదంటే అది మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అనంతరం విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రాంతానికి కృష్ణాజిల్లాలు తెచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వాన్ని దే అన్నారు.బీటెక్ రవిని విమర్శించే స్థాయి మీకు లేదని ఆయన వారన్నారు. గండికోట నుండి పార్న పల్లెకు నీళ్లు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఒక ఎకరాకైనా అదనంగా మీరు ఇచ్చారా అని ప్రశ్నించారు. 6000 కోట్ల రూపాయలు పులివెందుల ప్రాంతానికి అగ్రిమెంట్ చేసి 60 కోట్ల రూపాయల పనులు కూడా చేయలేదన్నారు. పనిచేసేందుకు ప్రజాధనాన్ని వృథాగా అప్పుడు 30 కోట్లు అప్పుడు 30 కోట్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఎర్రబల్లె చెరువుకు నీరు తెప్పించలేకపోయారన్నారు. మా ఇన్చార్జి బీటెక్ రవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడే ఎర్రబల్లెచెరువుకు మీరు తెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈరోజు పులివెందుల ప్రాంత రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.

# అధికారం శాశ్వతం కాదు.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది

## -దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం-వైసీపీ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

తెలుగుదేశం నాయకులు దుశ్యాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం అని, ఎంపీ హుందాగా నీటి సమస్య గురించి ,రైతుల గురించి మాట్లాడితే దానికి ప్రతి స్పందనగా బీటెక్ రవి వ్యక్తిగతంగా ఎంపీ ని విమర్శించి , వివాదాస్ప ద వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదు అని వైకాపా నాయకులు రమేష్, సుదర్శన్,ఈశ్వరయ్య,కార్తీక్, విజయ్, ఖలంధర్ లు హెచ్చరించారు. స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఎంపీ అవినాష్ రెడ్డి ప్రభుత్వాన్ని,అధికారులను ప్రశ్నిస్తే బీటెక్ రవి వ్యక్తిగతంగా దూషించడం తగునా అని వారు ప్రశ్నించారు.అంతకుమించి మా పార్టీ నాయకులు కూడా మాట్లాడగలరు కానీ మా వైయస్ జగన్మో హన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు మాకు నేర్పిన సంస్కారం మాకు అడ్డువస్తోందన్నారు.మీ నాయకుడు శ్రీ రామచంద్రుడో లేక సొంత అన్న దమ్ములైన పాండవులను మోసం చేసిన దుర్యోధ నుడో మరికొంత కాలానికి మీకే తెలుస్తుందన్నారు . మాట తప్పని, మడమ తిప్పని, నీతివంతమైన పరిపాలన అలనాటి శ్రీ రామ చంద్రుడి లక్షణాలైతే, అధికారం కోసం అబద్ధాలు చెప్తూ ప్రజలని మభ్య పెడుతూ, అక్రమ సంపాదన కోసం జూదం,బెట్టింగ్, ఇసుక మాఫియా లాంటి అడ్డదారులు తొక్కుతూ, వాటిని కాపలా కాసే వారికి గన్ మెన్ లను ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం గా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీరామారావు సొంత రక్తం పంచుకు పుట్టిన జూనియర్ ఎన్టీఆర్ ను మీ పార్టీ ఎమ్మెల్యే అమ్మ నా బూతులు తిట్టినప్పుడు నీ రోమాలు నిక్కబొడుచుకోలేదా అని తెలుగుదేశం నాయకులను ప్రశ్నించారు.ప్రెస్ మీట్ లో హుందాగా మాట్లాడాల నే ఇంగిత జ్ఞానం కూడా లేని సంస్కార హీనులతో, వైయస్ కుటుంబం కాలి గోటి మట్టికి కూడా సరితూగని వారి కి ఇంతకంటే ఏమి సమాధానం చెప్పగలమన్నారు.అధికారం అనేది శాశ్వతం కాదు అని కర్మ సిద్ధాంతం అనేది ఒక్కటి ఉంటుంది అని ఈ రోజు మాట్లాడిన ప్రతి పదానికి సమాధానం చెప్పే రోజు వస్తుంది అని , ఈ విషయాలన్నీ గుర్తు పెట్టుకొని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సర్వేయర్ నిర్వాకంతోనే భూ సమస్యలు - జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఏ.మస్తాన్ - భూ కబ్జాదారు చంద్రకళ నుంచి కాపాడాలని వినతి



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :-

మదనపల్లె మండలంలో జరుగుతున్న వివాదాస్పద భూ విక్రయాలలో మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం రికార్డులు తారుమారు, సరైన పద్ధతిలో సర్వే చేయకుండా సర్వే నంబర్ల గందరగోళం లాంటి సమస్యలతో నిజమైన భూ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఏ.మస్తాన్ ఆరోపించారు. సర్వేయర్ సుబ్రహ్మణ్యం తీరుపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు శనివారం టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఏ.మస్తాన్, సికిందర్, నిమ్మనపల్లి షఫీ, సదఫా శిరీష, షేక్ ఇబ్బ్, ఉమర్ ఫారూక్, జోహార్ బాషా తదితర భూ యజమానులు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూ యజమానులు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం, కొత్తపల్లి పంచాయితీ, కొత్తఇండ్లు గ్రామంలో సర్వే నంబర్. 306, 307 లో ఎ0-70 సెంట్లు భూమి కలదు. 1955 సంవత్సరంలో పంచాయితీ అప్రూవల్ ఇచ్చిన లే-అవుట్ అయింది. సదరు భూమి కొక్కల వెంకటరమణ, కొక్కల సుబ్బన్న, రాటకొండ శ్రీరాములు తదితరులు నుండి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. మదనపల్లె నివాసి సొంతల చంద్రకళ అనే మహిళ తెలుగుదేశం పార్టీ పేరుతో ఏలాంటి సంబంధం లేకపోయినా, బంధుత్వం లేకపోయినా సెటిల్మెంట్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భూమి కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. మేమంతా కలిసి ఇటీవల లక్షల్లో ఖర్చు చేసి పంచాయితీ అప్రూవల్, కాంపౌండు గోడలు నిర్మించుకొని ఉండగా, కరెంటు సర్వీసు నెం. 5211200080144, 5211200076055 ను తీసుకొని వుండగా, మదనపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఓ.యస్. నెం. 771/23, ఓ.యస్. నెం. 34/2022, ఐ.ఎ. నెం. 12/2022 రుగా కోర్టులో ఇంజెక్షన్ ఆర్డరు కూడా కలిగి వున్నదని వివరించారు 24-11-2025న కొంత మంది రౌడీలతో వచ్చి సదరు భూమిలో ఉన్న కాంపౌండ్ గోడలు, రూములు ధ్వంసం చేసిందని, దాదాపు రూ.10 లక్షల వరకు నష్టం జరిగిందని కలెక్టర్ కు తెలియజేసినట్లు వివరించారు.. రెవెన్యూలో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, రిజిస్ట్రేషన్ అయిన మా భూములను స్వాధీనం చేసుకోవాలని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోందని వాపోయారు. తాలుకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తాలూకా పోలీసు వారు ఆమెపై కేసులు నమోదు చేసినారు. ఆమె సర్వే నంబర్. 307-దీ గా వుండగా మా సర్వే నంబర్. 307, 306 లో ప్రభుత్వ సర్వేయరు సుబ్రమణ్యం చేత తప్పుడు సర్వే చేయించి బెదిరిస్తున్నారు సర్వేయరు, సొంతల చంద్రకళ, కొక్కల వెంకట్రమణ, కొక్కల వేణు అనుచరులు మిమ్ములను చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వారి నుండి రక్షణ కల్పించాలని కోరారు.

## పేద పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం -మంత్రి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

పేద పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. తిరుపతిలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ ను మంత్రి డిఎస్ బీవీ స్వామి శనివారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులను సౌకర్యాల గురించి అడగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పేద పిల్లలకు నాణ్యమైన ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, నైపుణ్యం అందించి వారిని ఉన్నత స్థాయిలో ఉంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. తిరుపతి, విజయవాడ,విశాఖ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు సివిల్స్ ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నామని,మరో 100 మందికి ట్యాబ్ లు ఇచ్చి ఆన్లైన్లో శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ లాంగ్వేజ్లో శిక్షణ ఇచ్చి జర్మనీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు, యువత అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## చంద్రగిరిలో మళ్లీ అన్న క్యాంటీన్ - రూ.5 భోజనంతో పేదల ఆకలి తీర్చే ప్రభుత్వ సేవ




ప్రజాభూమి చంద్రగిరి

చంద్రగిరి పట్టణంలో పేద ప్రజలకు ఉపశమనం కలిగించేలా అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. కేవలం రూ.5కే పౌష్టికాహారం అందించే ఈ క్యాంటీన్ ప్రారంభంతో స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమంపై తన నిబద్ధతను చాటుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో ఈ కార్యక్రమం అమలులోకి వచ్చిందన్నారు.ఈ క్యాంటీన్ ద్వారా రోజువారీ కూలీలు, నిరుపేదలు, వృద్ధులు తక్కువ ఖర్చుతో శుభ్రమైన, నాణ్యమైన భోజనం పొందే అవకాశం లభించనుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఆహారం కోసం ఇబ్బందులు పడే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రారంభోత్సవ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆనందం వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ పునఃప్రారంభం పేదల జీవనోపాధికి ఒక పెద్ద తోడ్పాటు అవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.చంద్రగిరిలో అన్న క్యాంటీన్ ప్రారంభం పేదల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మలేరియా రహిత సమాజమే తమ లక్ష్యం

### - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



ప్రజాభూమి, వేంపల్లె

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. శనివారం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి స్థానిక పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, మలేరియా రహిత సమాజం సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది ఇచ్చిన ఇప్పుడు మనం సాధించగలం -- ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. మలేరియా పూర్తిగా నివారించదగిన వ్యాధి అని, అందుకు సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ నీరు దోమల పెరుగుదలకు కారణమవుతుందని తెలిపారు. నీటి ట్యాంకులు, డబ్బాలపై గట్టి మూతలు ఉంచడం, డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ కాకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. మలేరియా నిర్ధారణ రక్త పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ రెడ్డి కుమారి, సి.హెచ్.ఓలు బసవయ్య, ప్రియదర్శిని, శంకరమ్మ, ఫియాజ్, షకీర్‌తో పాటు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణిగుంట( పి ,హెచ్ ,సి) లో,ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రేణిగుంట పట్టణంలో ఆరోగ్య శాఖ వారు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు.ర్యాలీ అనంతరం మలేరియా నివారణకు సంబంధించిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదలను అరికట్టడం,ప్రతి ఇంటా వారానికి ఓ రోజు క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరు డ్రైడే (ఫ్రైడే డ్రైడే) పాటించడం, మలేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి విషయాలను తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది, ప్రజలతో కలిసి మలేరియా నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, స్థానికులు,డాక్టర్ చక్రపాణి, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య,హెల్త్ సూపర్వైజర్ లు బాబు, నాగరాజు,కామరాజు ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముందుకు వెళుతున్నట్లు వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. బాలకృష్ణ సూచనల మేరకే శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. శనివారం పురపాలక సంఘంలో బాలకృష్ణ సూచనల మేరకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ గ్రీవెన్స్ లో వివిధ శాఖల అధికారులతో పాటు బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు పాల్గొని పట్టణ వ్యాప్తంగా వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను కాస్త కాల వ్యవధితో పరిష్కరిస్తామని వచ్చిన బాధితులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాలకృష్ణ ముందుకెళుతున్నారని పేర్కొన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా ప్రతిరోజూ స్థానికంగా ఏమీ జరుగుతుందన్న విషయాలను తెలుసుకుంటున్నారని తెలిపారు. ఆయన సూచనల మేరకే పట్టణ సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మండల కేంద్రాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ అధికారులతో పాటు రెవిన్యూ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ శాఖ తోపాటు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, ఏప్రిల్ 26, 2026

12

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు



అవనిగడ్డ / కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, శనివారం విశ్వనాథపల్లి శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంటసాల పార్థసారథి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికా యలు కొట్టి అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తోట సోము శేఖర్, తోట వెంకట రాంబాబు, తోట లక్ష్మణరావు, చందూరు నాగేశ్వరరావు, తోట వెంకట సత్యనారాయణ, కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, పూతబోయిన కరుణకుమార్, కోట సుబ్బా రావు, కోట రాంబాబు, పూతబోయిన సాయిబాబు, కాగిత రామారావు, బచ్చు వెంకటేష్, జరుగు పోతు రాజు,అప్పికట్ల వినోద్, లాజర్, బత్తుల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి



**-ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్**
**-బీబీ గూడెం ఒడ్డు చెరువులో జలధార**
**- జల హరితి పనుల పరిశీలన**
**-భూగర్భ జల మట్టం పెంచడమే లక్ష్యం.. అధికారులకు కీలక ఆదేశాలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



జిల్లాలో జల సంరక్షణే ధ్యేయంగా చేపట్టిన జలధార – జల హరితి పనులను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, చెరువుల నీటి నిలువ సామర్థ్యాన్ని గణనీయంగా పెంపొందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గన్నవరం మండలం బాహుబలి గూడెం (బీబీ గూడెం)లోని ఒడ్డు చెరువులో సాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.క్షేత్రస్థాయిలో పూడికతీత పనుల తనిఖీఒడ్డు చెరువుకు నీరు వచ్చే సప్లై ఛానల్లో జరుగుతున్న పూడికతీత పనులను ఇన్చార్జి కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. రీఛార్జ్ షాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూగర్భ జల మట్టం 11 మీటర్ల లోతులో ఉందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీనిని 6 మీటర్లకు తీసుకురావాల్సిన అవసరం ఉందని జలవనరుల శాఖ ఇంజనీర్లు కలెక్టరుకు వివరించారు.యుద్ధ ప్రాతి ప దికన మరమ్మతులుచెరువుకు ఉన్న నాలుగు తూముల షట్టర్లు దెబ్బతిన్న విషయం కలెక్టర్ దృష్టికి రాగా, వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని ఆదేశించారు. మరో రెండు రోజుల్లో సప్లై ఛానల్లో రీఛార్జ్ షాఫ్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.ఉపాధి హామీ పథకంతో చెరువుల పునరుద్ధరణఅనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని చెరువుల్లో ఉపాధి హామీ పథకం కింద పూడిక తీత పనులను వేగవంతం చేయాలన్నారు. వర్షా కాలం ప్రారంభమయ్యే లోపే పనులు పూర్తి చేసి, వర్షపు నీరు వృథా కాకుండా చెరువుల్లో నిల్వ చేసే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల సమీప గ్రామాల్లో భూగర్భ జల మట్టం మెరుగు పడి, తాగు మరియు సాగునీటి ఎద్దడి తప్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పాల్గొన్న అధికారులుఈ పర్యటనలో జలవనరుల శాఖ ఎస్.ఈ. గుణకర్, డ్వామా పీడీ శివప్రసాద్, డి.ఈ. సత్యనారాయణ, ఏ.ఈ.లు వెంకటేశం, మణికంఠ, ఏపీఓ మాధవీలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం ఏర్పాటు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నంలో ప్రధాన పశు వైద్యశాల నందు పశు వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డా.ఎస్. నాగభూషణబాబు (ఉప సంచాలకులు) విచ్చేసి పశు వైద్యులకు పశు పోషకులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజారోగ్యం పరిరక్షణలో జంతువుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. జంతు వుల నుండి లభించే పుష్టికర ఆహార పదార్థాలు గుడ్డు పాలు మాంసం.వంటి ప్రాముఖ్యతను రైతులకు ప్రజలకు వివరించారు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల చివరి శనివారం జరుపుకునే ప్రపంచ పశువైద్య దినోత్సవం ( వరల్డ్ వెటర్నరీ డేను) పశువైద్యుల సేవలను గౌరవించేందుకు మరియు వారి పాత్రను గుర్తించేందుకు నిర్వహించబడు తుందని ఆయన పేర్కొన్నారు .విశిష్ట అతిథి డా. ఎన్. చిన్న నరసింహులు మాట్లాడుతు. ఈ దినోత్సవం ఏప్రిల్ 25న జరుపుకుంటున్నఈ దినోత్సవాన్ని. (వరల్డ్ వెటర్నరీ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. పశువైద్యులు కేవలం జంతువుల ఆరోగ్య సంరక్షణకే కాకుండా, మనుషుల ఆరోగ్య పరిరక్షణలో కూడా కీలక పాత్ర పోషిస్తారనివెల్లడించారు. ముఖ్యంగాపశువుల ఆరోగ్య పరిరక్షణ మరియు సంక్షేమంపాలు, మాంసం గుడ్లు వంటి ఆహార పదార్థాల నాణ్యత భద్రత. మరియుజెనోటిక్ వ్యాధుల నియంత్రణ (జంతువుల నుండి మనుషులకు వచ్చే వ్యాధులు) నియంత్రణ రైతుల ఆర్థికాభివృద్ధికి మద్దతుగా ననిలుస్తామని.పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగం. పశువైద్యుల సేవల వల్ల పశువుల ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయం మెరుగవుతుంది. అదేవిధంగా పబ్లిక్ హెల్త్ రక్షణలో కూడా వారి పాత్ర ఎంతో విలువైనది అని.(వన్ హెల్త్-వన్ వెల్ఫేర్). ఈ విధమైన భావనను ముందుకు తీసుకెళ్లడంలో పశువైద్యులు ప్రధాన పాత్రధారులు. జంతువులు, మనుషులు మరియు పర్యావరణం ఆరోగ్యం పరస్పర సంబంధం కలిగి ఉన్నాయని ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. మొత్తం మీద, ప్రపంచ పశువైద్య దినోత్సవం పశువైద్యుల సేవలను గౌరవిస్తూ, సమా జంలో వారి ప్రాముఖ్యతను తెలియజేసే ఒక ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డా.స్వామి. డా. విరంకి మధుబాబు. పూజ. ఏమ్. గోపి. జి. అమూల్య పశు పోషకులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెస్ట్ ఫ్యూచర్ రెడీ సీఎం అవార్డు.. కృష్ణజిల్లా టీడీపీ హర్షం

**దూరదృష్టి గల పాలనకు దక్కిన అరుదైన గుర్తింపు వీరంకి వెంకట గురుమూర్తి**



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ ఫ్యూచర్ రెడీ సీఎం – ఇండియా 2025 అవార్డు లభించడంపై కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురు మూర్తి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దడంలో చంద్రబాబు కృషికి దేశవ్యాప్త గుర్తింపు లభించిందని ఆయన కొనియాడారు.దేశానికే ఆదర్శం చంద్రబాబు పాలనముంబైలో ప్రముఖ ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకట గురుమూర్తి మాట్లా డుతూ.. భవిష్యత్ తరాల అవసరాలను ముందుగానే అంచనా వేసి, రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధా మంగా మార్చడంలో చంద్రబాబు నిర్ణయాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ వేదికపై నిలబెట్టిన నాయకుడిగా చంద్రబాబుకు ఈ అవార్డు దక్కడం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణమని అన్నారు.యువతకు ఉపాధి.. పారిశ్రామిక పురోగతిసాంకేతిక రంగం, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల విస్తరణలో ముఖ్యమంత్రి నాయకత్వం అద్భుతమని గురుమూర్తి కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చే క్రమంలో ఇలాంటి మరెన్నో అంతర్జాతీయ గుర్తింపులు ఆయనకు లభిస్తాయని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత పురోగతి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలుగు భాషకి పునర్ వైభవం తెస్తాం

**-పలమనేరు నియోజకవర్గ శాసనస భ్యులు అమర్నాథరెడ్డి**
**పలమనేరులో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు**

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి

తెలుగు భాషకి పునర్ వైభవం తెస్తామని పలమ నేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్. అమర్నా థరెడ్డి అన్నారు. శనివారం చిత్తూరు జిల్లా పలమ నేరు నియోజకవర్గం గంగవరంలోని సాయి గార్డెన్ సిటీలోని తెలుగు సాహిత్య సాం స్కృతిక సమితి, పలమనేరు రచయితల సంఘం, జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు మహాసభల రథసారథి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జ యంతి వేడుకలు పురస్కరించుకొని జాతీయ సాహిత్య సదస్సు నిర్వహించారు. మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఈ సదస్సు ప్రారంభించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార భాష సంఘం పూర్వాధ్యక్షులు, మాజీ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ సాహిత్య సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషకు పునర్ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రజలు, విద్యా ర్థులు, తెలుగు భాషా ప్రేమికులు సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి అన్ని ప్రాంతాలలోని తెలుగువారు కృషి చేస్తున్నారన్నారు. దేశ భాషల లో అద్వితీయమైన భాష తెలుగు అని, సాహిత్య రంగంలో యువతను అందరూ ప్రోత్సహించా లని అన్నారు.తెలుగు భాషను రక్షించుకోవడానికి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి, ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తున్నదని ఆయన అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు మాతృభాష మనుగడకు ప్రభుత్వ సహకారం, ప్రజల భాగస్వామ్యం అధికారులు, ప్రజా ప్రతి నిధుల సమన్వయం అవసరమన్నారు. తెలుగు భాషను కాపాడుకోవడం అంటే తెలుగు సంస్కృ తిని కాపాడుకోవడం అన్నారు. ప్రపంచం గర్వించే రచనలు ప్రపంచ భాషలోకి అనువాదం చెందాల్సిన విలువైన రచనలు ఎన్నో లెక్కకు మించి తెలుగులో వచ్చాయని, వస్తున్నాయని తెలుగు భాషా సాహిత్యాలతో పాటు అనువాద సాహిత్యాన్ని కూడా ప్రోత్సహించాల్సిన అవ సరం ఉందన్నారు. అన్ని ప్రాంతాలలో గ్రంథాల యాలను బలోపేతం చేసుకోవాలని, తెలుగు భాషా పరిరక్షణకు గ్రంథాలయాల పునర్వికాసా నికి మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తిని ఈతరం కొనసాగించాలని ఆయన అన్నారు.ప్ర పంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత డాక్టర్ జీవీ పూర్ణచంద్ తెలుగు సాహిత్య వికాసానికి తీసుకో వాల్సిన చర్యలను వివ రించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మంచి పుస్తకాలు ఉపయోగ పడతాయని అందుకే నీతి పద్యాలను లక్షలాది సంఖ్యలో ఉచితంగా పంపి ణీ చేసి అన్ని ప్రాం తాలలో విద్యార్థులకు అంది స్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తుల సీనాధం నాయుడు అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీనాధం నాయుడు, శ్రీమతి పుష్ప, పలమ నేరు రచయితల సంఘం, జాయి నింగ్ ది డాట్స్ ధనుంజయ సంయుక్త నిర్వహ ణలో జాతీయ సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్తూరు జిల్లాలో అద్భుతమైన రచయితలు కవులు అనువాదకులు ఎందరో ఉన్నారని ప్రముఖ సాహితీవేత్త కట్టమంచి బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలుగు సాహిత్యం యువత పాత్ర గురించి చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్త, పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులకు మంచి వ్యక్తిత్వం అలవాటవుతోం దని అన్నారు. సమాజ వికాసానికి గ్రంథాల యాల పునర్వికాసం ఉపయోగపడుతుందని గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పుస్త కాల ముద్రణ ఎంత ముఖ్యమో గ్రంథాలయాల అభివృద్ధి కూడా అంతే ముఖ్యం అని మరో గ్రంథాలయ ఉద్యమకర్త మంచికంటి వెంకటే శ్వర రెడ్డి అన్నారు.తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రచయితలు కవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజ వికాసం గ్రంథాలయాలు అనే అంశం గురించి గంటా మోహన్, ధనంజయ రామకృ ష్ణప్ప, మంచికంటి వెంకటేశ్వర రెడ్డి ప్రసం గించారు. సృజనాత్మక అనువాద సాహిత్యంతో ప్రపంచ భాషలలోని సాహిత్యం అందరికీ అందుబాటులోకి వస్తుం దని సృజన వికాసానికి అనువాద సాహిత్యం ఉపయోగపడుతుందని తమిళ మలయాళ కన్నడ భాషల్లో మంచి అనువాద సాహిత్యం వస్తుం దని తెలుగులో మంచి పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువాదం చేయడా నికి అనువాద కమిటీలను ఏర్పాటు చేసుకోవడం, అనువాదాలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని అనువాద రచయిత అవినేని భాస్కర్ అన్నారు. అనువాద సాహిత్య సదస్సులో జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి ఎం.ఆర్. అరుణకుమారి పాల్గొన్నారు.చర్చలు తీర్మానాలు కార్యక్రమాన్ని పుష్ప, జీవీ రమణ, దోర్నాదుల సిద్ధార్థ నిర్వహించారు.జాతీయ స్థాయి తెలుగు సదస్సులో పాల్గొన్న వివిధ రాష్ట్రాల రచయితలు కవులు సాహితీవేత్తలు, తెలుగు భాషా వికాసానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళటానికి తీర్మానాలను ప్రతిపాదించగా రచయితలు కవులు ఆమోదించారు. 1. అన్ని పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు మాధ్య మాన్ని కొనసాగించాలి. 2. గ్రామ సచివాలయం నుండి రాష్ట్ర సచివాలయం వరకు పాలన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని సామాన్య ప్రజలకు అర్థం అయ్యేవిధంగా తెలుగు భాషలోనే కొనసాగిం చాలి.3. తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలి. 4. మాతృభాషా దినోత్స వాలు, ఉగాది సంబరాలు మొదలైన కార్యక్రమా లను రాష్ట్రస్థాయి జిల్లా స్థాయితో పాటు మండల స్థాయి గ్రామ స్థాయిలలో కూడా ప్రభుత్వం తోడ్పాటుతో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి. 5. అన్ని సంస్థలు కార్యాలయాలు దుకాణాలు బ్యాంకులు పోస్ట్ ఆఫీసులు అన్నిచోట్లా తెలుగు మాధ్యమంలోనే నామఫల కాలు ఉండాలి. తెలుగు కనపడాలి.అనంతరం జరిగిన కవి సమ్మేళనానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు అధ్యక్షత వహించారు.ప్రముఖ కవులు డాక్టర్ మౌని, మల్లెల నాగరాజు, పత్తిపాటి రమేష్ నాయుడు,భాస్కరయ్య, షేక్ హసీనా బేగం, డి.కుమారస్వామి రెడ్డి , చంద్రశేఖరయ్య, పైనేని మురళి, తులసి యాదవ్ , చాణక్య తదితరులు పాల్గొన్నారు.*రాష్ట్ర ప్రభుత్వంచే శిల్పకళా రంగంలో కళారత్న పురస్కారాన్ని పొందిన పెద్దపంజాణి మండలం నేలపల్లి గ్రామ వాస్తవ్యులు తొండవాని పురుషోత్తమాచార్య /జక్కన్న గారిని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ గారు ఇతర రచయితలు కవులు సత్కరించారు.జాతీయ సాహిత్య సదస్సులో పాల్గొన్న కవులు రచయితలు అనువాదకులకు జ్ఞాపకలను అందించి వారిని సత్కరించడం జరిగింది.






# జనగణనతోనే దేశాభివృద్ధి.. 5కే రన్తో అవగాహన

**జెండా ఊపి పరుగును ప్రారంభించిన ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్**
**మచిలీపట్నం పురవీధుల్లో ఉత్సాహంగా సాగిన అవగాహన ర్యాలీ**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాబోయే భారతదేశ జనగణన-2027'పై ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగిం చింది. శనివారం మచిలీపట్నం లోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నిర్వహించిన 5కే రన్ కార్యక్ర మాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఉత్సాహంగా అధికారుల అడుగులు..లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ పరుగు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ మీదుగా తిరిగి ప్రారంభ స్థానానికి చేరుకుంది. ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్ స్వయంగా అడుగులు వేస్తూ సిబ్బందిని ఉత్సాహప రిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రగతికి, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని, 2027లో జరిగే ఈ ప్రక్రియలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.కదలివచ్చిన యంత్రాంగం ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, ఆర్డీవో సాంబశివరావు, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నిఖిల, కలెక్టరేట్ ఏవో రాధిక తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జనగణన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఖచ్చితమైన గణన-ఉజ్వల భవిష్యత్తు అనే నినాదాలతో మచిలీపట్నం పురవీధులు మారుమోగాయి.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఆర్డీవో సాంబశివరావు, కలెక్టరేట్ ఏవో రాధిక, పిడిసి కలెక్టర్ నిఖిల సింగ్, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు ఎమ్మార్వోలు ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిరివెళ్లపాలెంలో షార్ట్ సర్క్యూట్ బీభత్సం.. అగ్నికి ఆహుతైన ఇల్లు

**కట్టుబట్టలతో రోడ్డున పడ్డ పేరుబోయిన రవి కుటుంబం..**
**కన్నీరుమున్నీరవుతున్న బాధితులు**

మచిలీపట్నం రూరల్ (ప్రజాభూమి)



మచిలీపట్నం రూరల్ మండల పరిధిలోని సిరివెళ్లపాలెంలో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధ మైంది. గ్రామానికి చెందిన పేరుబోయిన రవి, పేరు బోయిన దుర్గలకు చెందిన నివాసం క్షణాల్లో అగ్ని దేవుడికి ఆహుతై పోయింది.సర్వస్వం కోల్పోయి.. దిక్కుతోచని స్థితిలో..ప్రమాద సమయంలో మంట లు వేగంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న వస్తు వులు, బట్టలు, నిత్యావసర సరుకులు, విలువైన పత్రాలు అన్నీ కళ్ళ ముందే బూడిదయ్యాయి. కష్టపడి కూడబెట్టుకున్న సర్వస్వం అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు లోబోదిబోమంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. తలదాచుకోవడానికి నీడ లేక, కట్టుకోవడానికి బట్ట కూడా మిగలని అత్యంత దయనీయ స్థితిలో ఆ కుటుంబం రోడ్డున పడింది.అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బందిసమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమ యంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణా పాయం తప్పిందని, లేదంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని విన్న పం అన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని బాధితులు వేడు కుంటున్నారు. స్థానిక అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సమ్మర్ ఓరియంటేషన్ క్లాసులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వేసవి సెలవులు పురస్కరించుకుని కృష్ణాజిల్లా కేంద్ర గ్రంథాలయం ప్రాంగణంలో ఎల్. కే. జి.నుండి 10తరగతి వరకు విద్యార్థి/ విద్యా ర్థులకు ఉచితంగా వివిధ రకాల శిక్షణా తరగ తులు ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. రవికుమార్ తెలియజేశారు. శనివారం మచిలీపట్నంలోని గ్రంథాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులు పుర ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాలు విడు దల చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ వివిధ రంగాల్లో నిష్ణాతులైన మేధా వులతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగు తీసేందుకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఎంత గానో ఉపయోగపడతాయని అన్నారు. హిందూ కాలేజీ పూర్వ కెమిస్ట్రీ హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ దిట్టకవి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ వేసవి సెలవులలో పిల్లలు మొబైల్ ఫోన్ తో ఇతర ఆట కాయ పనులతో సమయం వృధా చేయ కుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగ తులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రతిరో జు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పోర్ట్ రోడ్ లోని జిల్లాకేంద్ర గ్రంథాల యంలో ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలియజే శారు. సాహితీ సంస్థల అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ పిల్లలకు చదివే ముఖ్యం కాదని ఇతర రంగాల్లో వారికి గల టాలెంటును బయటికి తీయడానికి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో దాగి ఉన్న విజ్ఞానాన్ని పిల్లలకి అందించవలసిన అవసరం ఎంతగానో ఉంద న్నారు. విశ్రాంత మండల డెవలప్మెంట్ అధికారి కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వేసవి లో పిల్లలు సద్వినియోపరిచే విధంగా తల్లిదం డ్రు లు చూడాలని పిల్లల అభివృద్ధి కోసం శిక్షణ తరగ తులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నా రు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషి స్తామని తెలియజేశారు. జిల్లా కేంద్ర గ్రంథాల యం డిప్యూటీ లైబ్రరీయన్ బీరం వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటికే అన్ని కళాశాలలకు ముం దస్తుగా సమాచారం ఇచ్చామని నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఏప్రిల్ 28వ తారీకు నుండి తరగతులు ప్రారంభమవుతాయని జూన్ 6 తేదీ వరకు జరుగుతాయని తెలియజేశారు. ముగింపు సభలో పిల్లలకు ప్రోత్సాహక బహు మతులు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మేడిశెట్టి యోగేశ్వర రావు ఎం. వి.వి.రామాంజనేయులు బాబు, ప్రముఖ కవయిత్రి రాధిక రాణి గుడిపూడి, సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జ్ ఐ వి వి రామారావు జిల్లా లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 26, ఏప్రిల్ 2026

# జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు



- శరవేగంగా సాగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులు
- పోలవరం ఎడమ కాలువ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

తుని ప్రజాభూమి , ప్రతినిధి

కూటమి ప్రభుత్వం చెప్పింది చేస్తుంది, చేసేదే చెబుతుంది. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను ఆయన శనివారం నాడు అన్నవరం సమీపంలోని పంపా ఆక్విడెక్టు, తుని మండలం లోని కుమ్మరిలోవ గ్రామం మరియు తదితర ప్రాంతాలలో క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించారు. తునిలో ఈ కాల్వ పనులకు సంబంధించిన ఇంజనీరింగ్ నిపుణులు, అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీల ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన పర్యటన తాలూకు విశేషాలను, సమీక్షలో చర్చించిన అంశాలను మీడియా దృష్టికి తీసుకొచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు గోదావరి జలాలను మొదటిదశలో, జూన్ లోగా అనకాపల్లి వరకు తీసుకెళ్తామని రామానాయుడు చెప్పారు. నాడు జగన్ ఐదేళ్ల వికృత పాలన, విధ్వంసపాలన, తిరోగమన పాలనలో పోలవరం ఎడమ కాలువ పనులను గాలికి వదిలేసారని ఆయన విమర్శించారు. అర బస్తా సిమెంట్ గాని, తట్టమట్టి గాని వేసిన దాఖలాలు లేవన్నారు. ఐదేళ్ల ఆ పాలనకు అలవాటు పడ్డ అధికార యంత్రాంగం తమ తీరు మార్చుకోవాలని, గడువు లోపల పనులు పూర్తి చేయాలని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తొలి ప్రాధాన్యంగా పోలవరం ప్రాజెక్టుని సందర్శించారన్నారు. ఆ వెనువెంటనే అనకాపల్లి కొచ్చి ఎడమ కాలువ పనులు సందర్శించి జూన్ లోగా పనులు పూర్తి చేయాలని గడువు నిర్దేశించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ఇప్పటివరకు 76 శాతం పూర్తయినట్లు రామానాయుడు చెప్పారు. జగన్ హయాంలో ఎక్కడి పనులు అక్కడే ఆపేయడం వల్ల ప్రగతిని 20 ఏళ్లు వెనక్కి నెట్టేసాడని మంత్రి ధ్వజమెత్తరు. పోలవరం ప్రాజెక్టుకి, కుడి, ఎడమ కాలువలకు భూములు, ఆస్తులు ఇచ్చిన నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని నిమ్మల వివరించారు. నిర్వాసితులకు జగన్ హయాంలో తీవ్ర అన్యాయం చేయగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో 2016, 2025లలో మొత్తం మూడు దఫాలుగా 2200 కోట్లు ఇచ్చి నిర్వాసితులను నిండు మనసుతో ఆదుకున్నారన్నారు. కుమ్మరిలోవ గ్రామంలోని 472 కుటుంబాలకు 30.3 కోట్లు నష్టపరిహారం అందించామన్నారు. అత్యంత ప్రతిష్టాకరమైన, అలాగే ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తుకు మూలమైన పోలవరం ఎడమ కాలువ పనులు చేపట్టు నిమిత్తం రూ.1460 కోట్లు కేటాయించిన ఘనత తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అన్నవరం సమీపంలోని అరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పనులు ఆలస్యం చేస్తే, ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీ లను మరో మారు హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమైనవిగా స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి, పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారం కనుక ఫస్ట్ పేజ్ పూర్తి చేయడం ఎంతో కీలకమని అధికార యంత్రాంగానికి తెలియ చెప్పారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు సైతం నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ కక్ష కట్టిన వైనాన్ని ఎండగట్టారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుండి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు జగన్ నాడు గండికొట్టాడన్నారు. పోలవరం ఎడమ కాలువ పూర్తి చేయడం ద్వారా కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి, 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిజ్ నిర్మాణం పూర్తయి 67674 ఎకరాల, ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని మంత్రి చెప్పారు. అలాగే ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగు నీరు సౌకర్యం కలుగుతుంద న్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని రామానాయుడు వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు యం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ, ఛీఫ్ ఇంజనీరు కె.నర్సింహమూర్తి, ఎల్ఎంసి, ఎస్ఈ ఏసుబాబు, తుని ఈఈ గోవింద్, జగ్గపేట ఈఈ శ్రీనివాసు పాల్గొన్నారు.

## కాపీ టు సీఎం తో క్లస్టర్ కో క్లస్టర్ ఇంచార్జిలు



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండల పరిధిలోని క్లస్టర్ ఇంచార్జ్ అయిన షేక్ రసూల్ మూడు రోజు ల నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్లస్టర్ ,కో క్లస్టర్ ఇంచార్జ్ లకు ప్రత్యేక తరగతులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని వారితో కాఫీ తాగుతూ కాఫీ టు సీఎం మాటలు మాట్లాడి మండల పరిస్థితిలో డివిజన్ పరిస్థితిల గురించి అలాగే ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వారి స్థితిగతుల గురించి వారి వ్యవహార శైలి గురించి ప్రతి ఒక్కరి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే మన ఇంచార్జ్ మండలంలోని ఆర్టీసీ బస్ సర్వీసులు అలాగే పోలవరం నిర్వాసితుల గురించి అభివృద్ధి పథకాల గురించి రానున్న వర్షాకాలంలోవచ్చే గోదావరి వరదలు గురించి ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగింది అలాగే వారు మాట్లాడుతూ మండలాలలో ఉన్న ప్రతి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని వారు తెలియజేశారు మీరు ఎలా ఉండాలి పార్టీని ఎలా అభివృద్ధి పథంలో నడిపించాలి అనేదానిపై వారికి ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు రాష్ట్రంలోనే కొన్ని మండలాల నుండి సుమారు 160 మంది క్లస్టర్,కో క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొనడం జరిగింది.

## జనసైనికుడు నాగేంద్ర అకాల మరణం.. మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి

### కన్నీరు మున్నీరైన నాగేంద్ర కుటుంబం.. స్వయంగా ఓదార్చిన మంత్రి కందుల దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి – నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కొత్తపల్లి నాగేంద్ర ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం అత్యంత బాధాకరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉసులుమర్రు గ్రామంలోని నాగేంద్ర నివాసానికి వెళ్లిన మంత్రి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పుట్టెడు శోకంలో ఉన్న నాగేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా మంత్రి దుర్గేష్ స్వయంగా వారి దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాగేంద్ర వంటి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.నాగేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.నాగేంద్ర కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## తల్లి బిడ్డ ఆచూకీ లభ్యం



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

కుటుంబ కలహాల నేపథ్యంలో ఇల్లు విడిచి వెళ్ళిన తల్లి బిడ్డ ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. మండలంలోని మలకపల్లి గ్రామానికి చెందిన కడిమి కీర్తన 19వ తారీఖున ఇల్లు విడిచి వెళ్లిపోవడంతో భర్త కడిమి సాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొద్దిరోజులుగా విజయవాడ బస్టాండ్ లో ఉంటున్నట్లు పోలీసులకు సమాచారం మేరకు స్టేషన్ తీసుకువచ్చారు. బంధువులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు ఎస్సై టి రామకృష్ణ తెలిపారు.

## మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోనసీమ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.ఎస్. కుమారేశ్వరన్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో అయన రామచంద్రపురం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌తో కలిసి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరు, అమలవుతున్న విధానాలు, ముఖ్యంగా గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో పది శాతం వాటా అమలు వంటి అంశాలపై మంత్రి సుభాష్‌కు వివరించారు. గీత కార్మికుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, గీత కార్మికుల హక్కులు, అవకాశాల పరిరక్షణలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్సైజ్‌శాఖ పనితీరును మరింత మెరుగుపర్చాలని కోరారు.

## బంగారు దుకాణాల భద్రతపై పోలీసుల అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో, నూజివీడు డిఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో, నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ రామ కృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ బంగారు నగల దుకాణ యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. దుకాణాల్లో లోపల, బయట స్పష్టంగా కనిపించేలా హైడెఫినిషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, 24 గంటలు పనిచేసే విధంగా కనీసం 30 రోజుల రికార్డింగ్ ఉండేలా చూడాలని సూచించారు. రాత్రి సమయంలో నైట్ విజన్ కెమెరాలు, సెంట్రల్ లాకింగ్, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సిబ్బంది వివరాలు సేకరించి భద్రపరచాలని సూచించారు. వ్యాపారులు ఈ భద్రతా సూచనలు పాటిస్తామని తెలిపారు.

## దోమల నివారణతోనే మలేరియాను అడ్డుకుందాం



ప్రజా భూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

దోమల నివారణతోనే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్.ప్రసాద్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి డి ఎం ఓ ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించి ప్రతి ఒక్కరు దోమల నివారణకు కృషి చేయాలని చెప్పారు. సాధ్యమైనంతవరకు దోమతెరలను వాడి దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి, పరిసరాల పరిశుభ్రత కు సహకరించాలని కోరారు. 2007 వరకు ఆఫ్రికా మలేరియా దినోత్సవం గా జరుపుకునే వారని, అనంతరం ప్రపంచవ్యాప్తంగా మలేరియా వ్యాప్తిని గుర్తించి 2008లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏప్రిల్ 24వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. దోమల నివారణతోనే మలేరియా వ్యాప్తిని అరికట్టగలమనే విషయాన్ని గుర్తించి, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. అనంతరం స్థానిక సామాజిక ఆసుపత్రి సూపరిండెంటెడ్ డాక్టర్ వసుంధర తో కలిసి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి యెగ్గిన నరేష్ బాబు, ఎం పి హెచ్ ఈ ఓ పి. శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఆశా సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## రావులపాలెంకు ఉత్తమ పంచాయతీ పురస్కారం

### పారిశుధ్యం, మౌలిక వసతులలో ప్రతిభకు గుర్తింపు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రాష్ట్రంలోనే తొలి “ఐఎస్ఓ” సర్టిఫికేట్ అందుకున్న రావులపాలెం గ్రామపంచాయతీకి మరో గౌరవం దక్కింది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అమలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పంచాయతీగా రావులపాలెం ఎంపికైంది. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఎల్. దుర్గా ప్రసాద్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, రహదారుల అభివృద్ధి, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనలో గ్రామపంచాయతీ చేసిన కృషి ప్రత్యేకంగా నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్లే ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా రావులపాలెంను ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ చక్కని వేదిక

### అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్



ప్రజాభూమిప్రతినిధి – రామచంద్రపురం

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు నియోజకవర్గంలోని ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. మొత్తం 65 అర్జీలు ప్రజల నుంచి వినతులను మంత్రి సుభాష్ స్వయంగా విని, సంబంధిత శాఖ అధికారులకు తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు.ప్రధానంగా ఇళ్ల స్థలాలు, పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ ప్రజలు తమ అర్జీల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను ఆయా విభాగాల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమస్యలు వెంటనే పరిష్కరించలేని పరిస్థితులు ఉంటే, వాటిపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల దేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఫార్మసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఆగిరిపల్లి సమీపంలోని డాక్టర్ ఆర్‌వీఆర్ ఠ ఎన్‌ఆర్‌ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) కో–స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న ఈ సదస్సు, “గ్లోబల్ పర్స్పెక్టివ్‌లు: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,క్వాంటం టెక్నాలజీ ఇన్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోలాజికల్ ఠ అగ్రికల్చర్ ఇన్నోవేషన్” అంశంపై ఈ నెల 21, 22, 23 తేదీల్లో గుంటూరులో జరగనుంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించాలని ఆహ్వానించారు. సైంటిస్టులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు.

## కలెక్టర్ చేతులమీదుగా ఉత్రమ సేవా పురస్కారం అందుకున్న ఉప్పలగుప్తం ఎం డి ఓ డి కృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం పురష్కరించుకుని అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉప్పలగుప్తం ఎం డి ఒ డి .కృష్ణ ప్రసాద్ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఈ గ్రామపంచాయతీ చేసిన కృషికి గాను ఈ పురస్కారం ఆయనకు దక్కింది.ఈసందర్భంగా పలువురు అధికారులు నాయకులు. ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచులు హర్షం వ్యక్త పరిచారు. ఆయనను కలసి అభినందనలు తెలిపారు.

## నాటు సారా నియంత్రణకు కఠిన చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్ మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఠ ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు నవోదయం–2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు మంది పాత నేరస్తులను అగిరిపల్లి తహసీల్దార్ పి ఎన్ వి ప్రసాద్ ఎదుట హాజరు పరచి ఒక సంవత్సరం పాటు బైండ్ ఓవర్ చేశారు. ఈ కాలంలో మళ్లీ నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానా విధించడంతో పాటు ప్రభుత్వ పథకాలు రద్దుచేస్తామని హెచ్చరించారు. అలాగే బెల్ట్ షాపులు నిర్వహించడం, నాటు సారా తయారీ, సరఫరా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## ఏలూరులో నేరాల నియంత్రణకు అందరూ సహకరించాలి



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ సభ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు వన్ టౌన్ పరిధిలో బంగారు వ్యాపారులు, ప్రధాన దుకాణదారులతో డి.ఎస్.పి డి. శ్రావణ్ కుమార్, వన్ టౌన్ , ఎస్ఐ సత్యనారాయణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిఎస్పి శ్రావణ్ కుమార్ పలు కీలక సూచనలు దుకాణదారులకు, వ్యాపారస్తులకు చేశారు. దుకాణాల్లో హైటెక్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని సూచించారు. మోషన్ సెన్సార్ కెమెరాలు, ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ఉపయోగించాలని తెలిపారు. రాత్రి సమయంలో కూడా స్పష్టంగా రికార్డింగ్ అయ్యేలా సి సి కెమెరాలు ఉండాలని సూచించారు. **దుకాణదారులకు సూచనలు :** చట్టపరమైన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. పోలీసులకు పూర్తిగా సహకరించాలి. అనుభవజ్ఞులైన సెక్యూరిటీ/ వాచ్‌మెన్‌ను నియమించుకోవాలిని. ట్రాఫిక్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ తెలిపారు. పోలీసుల సూచనలు పాటిస్తూ నేరాల నియంత్రణలో పూర్తి సహకారం అందిస్తామని వ్యాపారులు హామీ ఇచ్చారు. పోలీసులు––వ్యాపారులు కలిసి పనిచేస్తేనే నేరరహిత ఏలూరు సాధ్యమని పోలీస్ అధికారులు ఆకాంక్షించారు.

## పర్యాటక హబ్‌గా రాజమహేంద్రవరం

**మంత్రి కందుల దుర్గేష్ మంత్రి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పర్యాటక ప్రగతి**

**మోరంపూడి లోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన మంత్రి**



**ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా రాజమహేంద్రవరం ప్రాంతంలో పర్యాటక, సాంస్కృతిక రంగాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.శనివారం రాజమహేంద్రవరం బొమ్మూరులోని శ్రీ రతన్ టాటా హబ్ వెనకాల మోరంపూడి తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నిరుపయోగంగా ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని మంత్రి దుర్గేష్ పర్యాటక శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ స్థలాన్ని పర్యాటక ప్రాజెక్టుల కోసం వినియోగించుకునే అవకాశాలను అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వదేశీ దర్శన్, సీబీడీడీ, ప్రసాద్ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో 8 పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 430 కోట్ల నిధులు సాధించినట్లు మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు.ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి సమర్పించిన డి.పి.ఆర్ లపై కేంద్రం సానుకూలంగా స్పందించడం.. ఈ క్రమంలో ప్రాజెక్టులకు అవసరమైన భూములను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.ప్రభుత్వ భూములను గుర్తించి, పర్యాటక ప్రాజెక్టుల కోసం కేటాయించడం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు మరింత ఉత్సాహంగా ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యాటక ప్రాజెక్టుల వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, రాజమహేంద్రవరం ఒక ప్రముఖ పర్యాటక హబ్‌గా మారుతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్..



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణను,తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పి ఏ సి మెంబర్,అమలాపురం పార్లిమెంట్ కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ,అమలాపురం నియోజకవర్గ కో–ఆర్డినే టర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ .రామచంద్రా పురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఆధ్వర్యం లో జిల్లా పోలీస్ అడిషనల్ సూపరింటెం డెంట్ (ఏ ఎస్పీ) ని కలిసి మెమొరాండం సమర్పించారు.గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, రాధాకృష్ణపై ఇప్పటి వరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపో వడం పట్ల వైకాపా శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాధాకృష్ణను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.“రాజకీయాల్లో విమర్శలు సహజం, కానీ మహిళా నేతలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం.చట్టం తన పని తాను చేసి,బాధ్యులకు కఠిన చర్యలు తీసుకో వాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడు పూడి సూర్యనారాయ ణరావు రాష్ట్ర కార్యద ర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు ,వంటెద్దు వెంకన్నాయుడు.నాగిరెడ్డి ,జెడ్పీటీసీ పందిరి శ్రీహరి ,గొల్లపల్లి డేవిడ్. సంసాని నాని. గోవ్వాల రాజేష్ చొల్లంగి సుబ్బి రామ్.అమలాపురం పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య ,ఇళ్ల శేషారావు దాసరి డేవిడ్. కల్వకొ లను ఉమా.మరియు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ ఆప్షన్ల ఎంపిక దరఖాస్తులను ఈనెల 28 లోపు అందించాలి

**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.**



పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో నిర్వాసితులైన గిరిజనేతర కుటుంబాలకు పునరావాసం (ఆర్ అండ్ ఆర్ ) కింద గృహ నిర్మాణం కల్పించే ప్రక్రియలో భాగంగా మండలం లోని పలు గ్రామాల్లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభల్లో గృహ నిర్మాణానికి సంబంధించిన 1, 2, 3 ఆప్షన్లపై అధికారులు చేసిన వివరణలకు లబ్ధిదారులు స్పందించి ఈనెల 28 లోపు ఆప్షన్ల ఎంపిక దరఖాస్తులను అందించాలని, తహసిల్దార్ వై సరస్వతి కోరారు. తమ కుటుంబ అవసరాలు, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అందుబాటులో ఉన్న ఎంపికలను స్పష్టంగా వివరించి, లబ్ధిదా రుల నుంచి సంబంధిత దరఖాస్తు ఫారంలను సేకరించడం కూడా జరిగిందనీ, అట్టి విషయమై గిరిజనేతరల కుటుంబాలు ఈనెల 28వ తారీకు లోపు ఆప్షన్ల ఎంపిక దరఖాస్తులను అధికారు లకు సహకాలంలో అందించాలని వి ఆర్ పురం మండల తహసీల్దార్ నిర్వాసితులను కోరారు.

## నడిరోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని తగల పెట్టుకున్న వాహనదారుడు

**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం**



మండలంలోని టేకుల బోర్ గ్రామం ఉదయ భాస్కర్ కాలనీ చెందిన పత్తిపాటి వెంకట కృష్ణ అనే అతను కుటుంబములోని భార్య కుమారుడుతో అతిగా మత్యం తాగి గొడవపడి అతని ద్విచ క్ర వాహనం పల్సర్ తీసుకొని వచ్చి తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్డుపై బండిని పడేసి దానిపై పెట్రోల్ పోసి నిప్పంటించడం జరిగింది. స్థానికులు గమనించి ఆ వాహనాన్ని ఆర్పటం జరిగింది అని అలాగే వాహనదారుడైన వెంకటకృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ బొడ్డు రామకృష్ణ తెలియజేశారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ వైఖోమనిధియా దేవి..

**ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం**

ధాన్యం సేకరణలో జాప్యం జరిగినా లేదా రైతుల నుండి ఫిర్యా దులు అందినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వైఖోమ నిధియాదేవి కొనుగోలు సిబ్బందిని హెచ్చరించారు.ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ నిధియా దేవి, ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ నిధియా దేవి శనివారం ఉప్పలగుప్తం మండలం, భీమనపల్లి–1 లోని రైతు సేవా కేంద్రం నందు నిర్వ హిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను తేమ శాతాన్ని పరికరాల ద్వారా పరిశీలించి అనంతరం రికార్డులు ఆధారంగా తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా ఆమె ధాన్యం సేకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో అమల వుతున్న ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలో భాగంగా జాయింట్ కలెక్టర్ సేకరణ ద్వారా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన తమ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించా లని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం కోత కోసిన వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు ప్రక్రియను ఏమాత్రం జాప్యం చేయ కుండా తక్షణమే వేగవంతం చేయాలని మండల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మరియు ధాన్యం కొనుగోలు సిబ్బందిని ఆదేశించారు.మార్గదర్శకాల పారదర్శకం నిష్పక్షపా తంగా అమలు చేస్తూ శిక్షణ తరగ తులలో మరియు అధికారిక వాట్సాప్ గ్రూపులలో జారీ చేసిన ప్రతి సూచనలను ఖచ్చితంగా పాటించా లన్నారు నిబంధనల అతిక్రమణను సహించ బోమని ఆమె స్పష్టం చేశారు.రైతులకు ధాన్యం కొనుగోలు, సేకరణలో అండగా నిలుస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల మేరకు ధాన్యం సేకరణ సజావుగా సాగేలా చూడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ




మేనేజర్ పి శ్రీనివాసరావు జిల్లా వ్యవసాయ శాఖాధి కారి ఎం.వి.రామారావు జిల్లా సహకార శాఖాధి కారి రాధాకృష్ణ మరియు ఇతర మండల స్థాయి అధికారులు ఎంపీడీవో డి కృష్ణ ,డిప్యూటీ తాసిల్దార్ వ్యవసాయ శాఖ అధికారి. నాయకులు మాజీ జెడ్పిటిసి .దేశంశెట్టి వెంకట లక్ష్మీనారా యణ. ఆకేటి బాబు పాల్గొన్నారు.

## మహిళలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.**



మహిళల పై నేటి సమాజంలో జరుగుతున్న దాడులు, అక్రమాలపై మహిళలు నిత్యం అప్రమత్తంగా ఉండాలనీ, ఎటువంటి అన్యాయం జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ, పోలీసులు ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటారని ఏఎస్పీ హేమంత్ అన్నారు. శనివారం విఆర్ పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న అన్యాయాలు గాని అక్రమాలు గాని, తదితర అంశాలపై స్థానిక మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ హేమంత్ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై శారీరక, లైంగిక దాడులకు పాల్పడితే కుల, మత, రాజకీయాలకు అతీతంగా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఆపదలో ఉన్న మహిళలు, చిన్నారులు 112, 100 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, మామిడి రాజు, ఎస్ఐ సాదిక్, రేఖపల్లి పీహెచ్సీ వైద్యురాలు నీలుఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరంగు సత్తిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ శ్రీకాంత్..



**ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం**

ఉప్పలగుప్తం మండలం, సుధాపాలెం సిరంగు సత్తిరాజు (బాబు) అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అమలాపురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ .మరియు రాష్ట్ర గ్రీవెన్సెసెల్ సంయుక్త కార్యదర్శి మానే శ్రీను ,రాయపురెడ్డి నాగు ,మాజీ సర్పంచ్ కడిమి చిన్నవరాజు ,బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి 35 కుటుంబాలు భారీ చేరిక

**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం**



మండలంలోని కరకగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్సార్సీపీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు వారు 35 కుటుంబాలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలు, ప్రజా సంక్షేమ పథకాలు మండల స్థాయిలో పార్టీ నాయకత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వీరు టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు.

పార్టీలో చేరిన వారికి మండల నాయకులు సాదరంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనపై తమకు పూర్తి నమ్మకం ఉందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.పోడియం అప్పారావు మండల ప్రధాన కార్యదర్శిగడేసుల ప్రేమ్ చందు మాజీ మండల అధ్యక్షులు కరక సర్వేశ్వరావు మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు కరక సాంబ గ్రామ ప్రధాన కార్యదర్శి వీరి సమక్షంలో పార్టీ చేరికలు అయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం అడివిపేట మరియు దొంతుకుర్రు గ్రామంలో అలాగే తాళ్లరేవు మండలం .పెదబాపన పల్లిలో జరిగిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకోవడం జరిగిందని తెలిపారు.

## జలధార-జలహారతితో జిల్లాలో నీటి భద్రత

- **100 రోజుల కార్యాచరణ పటిష్ట అమలుకు చర్యలు**
- **విస్తృత ప్రజాభాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతానికి కృషి**
- **ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ**

జిల్లాలో నీటి భద్రత సాధనకు జలధార–జలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా గౌరవ సీఎం దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల ప్రత్యేక కార్యాచరణగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో శనివారం ఆయన తెలిపారు.జిల్లాలో 439 చెరువులున్నాయని.. ఇవన్నీ నిండితే 10 టీఎంసీల నీటిని పట్టి ఉంచవచ్చని.. అయితే ప్రస్తుతం వీటి సామర్థ్యం 6.4 టీఎంసీలుగా ఉందని, ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జలధార కింద వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఫీడర్ ఛానళ్లు, చెరువుల్లో పూడిక తీతతో పాటు వివిధ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. స్లూయిస్ మరమ్మతులు, ఫీడర్ ఛానళ్ల అభివృద్ధి వంటివాటిపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసేందుకు రీచార్జ్ పిట్స్, పర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణం, పాత జలవనరుల పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, వ్యవసాయ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇప్పటికే మార్గదర్శకాలు ఇచ్చినట్లు వివరించారు. నీటి



సంరక్షణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని వృథా కాకుండా వినూత్న విధానాలను ఆచరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. జలధార కార్యక్రమం ద్వారా జిల్లాలో నీటి భద్రతకు, నీటి సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్ తరాలకు స్థిరమైన నీటి వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు: జిల్లాలో వేసవి నేపథ్యంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని, నీటి సమస్యలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు వస్తే పరిష్కారానికి ప్రత్యేక మొబైల్ బృందాలు క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మనుషులు, పశుపక్ష్యాదుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, పీ4 కింద మంచి మనసున్న వారు కూడా చలివేంద్రాల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు కూడా వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బంది ఉంటే 91549 70454 కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

## స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు సేవలు ప్రజలకు చేరాలి

**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు డైరెక్టర్ జి వెంకట నాయుడు ఆగిరిపల్లి మండలాన్ని సందర్శించి, స్వర్ణ గ్రామ సచివాలయాలు 1, 2ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల సెక్రటరీలు, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా స్వర్ణ గ్రామ–స్వర్ణ వార్డు అధికారి జి. వెంకట నాయుడు మాట్లా డుతూ, స్వర్ణ గ్రామం అనేది ఒక గొడుగు వంటిదని, ఆ గొడుగు కింద అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేస్తూ ప్రజలకు సమగ్ర సేవలు అందించాలని సూచించారు. గ్రామ సెక్రటరీలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు సక్రమంగా చేరవేయడంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.అలాగే, సెల్ఫ్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని నిబద్ధతతో, నిస్వార్థంగా నిర్వహించాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. గ్రామస్థాయిలో సేవల నాణ్యత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యువెలరీ షాపుల భద్రతపై పోలీసుల సమావేశం

**ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు**



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసా ద్ మార్గదర్శకత్వంలో రూరల్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ, ముసునూరు ఎస్ఐ ఎం. చిరంజీవి ముసునూరు మండలం రమణక్కపేటలో జ్యువెలరీ షాపుల యజమానులతో సమావేశం నిర్వ హించారు. దుకాణాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్, మోషన్ సెన్సార్ వ్యవస్థలు ఏర్పా టు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు నివారించేందుకు వాహనాల పార్కింగ్‌పై దృష్టి పెట్టాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యాపారులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు పాటిస్తే నేరాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు.

## విధి వంచన... ప్రజల మనసుల్లో నిలిచిన పోలీస్ ఇక లేరు

**రోడ్డు ప్రమాదంలో పరవాడ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ మృతి**

**ప్రజాభూమి ప్రతినిధి–అనకాపల్లి**

పోలీస్ వృత్తిని దైవంగా భావిస్తూ, కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వర్తించిన పరవాడ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ దురదృష్టవశాత్తు మృతిచెందారు.సబ్బవరం హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం ప్రకారం, ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని ఒక కారు ఢీకొనడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు తెలిసింది.ప్రసాద్ తన నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, వినయంతో సహచరుల గౌరవాన్ని, ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. విధి పట్ల ఆయన అంకితభావం ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది.